ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-5-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 108 పేజీలు: 10+4 వెల: 6.50

కిచిడీ కూటమికి ఓటేస్తారా?: ప్రధాని 5లో

సూపర్‌రిచ్ జాబితాలోకి అదానీ, అంబానీ 10లో

# 'పోల్' హింసపై విచారణకు 'సిట్' ఏర్పాటు



## సీనియర్ ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నాయకత్వం

## టీమ్‌లో 13మంది సభ్యులు

**విజయవాడ,మే 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల పోలింగ్,ఆ తరువాతి రోజుల్లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర విచారణ జరిపేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశాలను అనుసరించి సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్‌ను డీజీపీ హరిష్‌కుమార్ గుప్తా నియమించారు. సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్‌లాల్ వ్యవహరిస్తారు.ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీకే చెందిన అదనపు ఎస్పీ సౌమ్యలత,డిఎస్‌పీ శ్రీకాకుళం,వల్లూరు శ్రీనివాసరావు,ఒంగోలు, రవి మనోహరాచారి డిఎస్పీ తిరుపతి,వి.భూషణం,శ్రీరామకృష్ణఐఒపి, జీఐ శ్రీనివాస్ ఐఎంఒపీ,ఎన్ ప్రభాకరరావు ఐఒపి,శ్రీనివాసప్రసాద్ ఐఓపీ, పీ.శ్రీనివాసరావు డీఎస్పీ,సీఐడీ,కె,వెంకటరావు ఐఒపి ఇంటిలిజెన్,వీఎస్‌పీలను మోయిన్ పీటీసీ ఒంగోలు, డిఎస్పీ సిట్ కమిటీ సభ్యులుగా నియమించారు. చీఫ్‌కాక,మొత్తం 13 మంది సభ్యులు సిట్‌లో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్ అసహనం వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ,పోలీసు పనితీరుపై తీవ్రంగా మండిపడింది.పలువురు ఐఎఎస్.ఐపీఎస్ >>2

# పాలనపై 'ఇసి' స్వారీ!

## హడలెత్తిపోతున్న యంత్రాంగం
## కొనసాగుతున్న సస్పెన్షన్ల పర్వం
## అజ్ఞాతంలోకి జారుకుంటున్న నేతలు
## 'కోడ్' ముగిసేదాకా అందరిలో భయం..భయం

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

నిన్న, మొన్నటి వరకు రాజకీయ నేతల కనుసన్నలలో మెలిగిన కొందరు పోలీసు, ఐఎఎస్ అధికారులు ఇసి దూకుడుతో ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. విధులను సక్రమంగా నిర్వహించలేదన్న కారణంగా ఇప్పటికే చాలామందిపై వేటు పడగా మరికొందరు క్రమశిక్షణా చర్యలకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ జోక్యంతో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికార యంత్రాంగం రాజకీయాలతో ప్రమేయం లేకుండా నిబంధనల ప్రకారం స్వేచ్ఛగా విధులు నిర్వహించే అవకాశం కలిగింది. నిన్నటి వరకు తమ ముందు జీహుజూర్ అంటూ తలొంచి నిలబడ్డ అధికారులు ప్రస్తుతం చట్టపరిధిలో పనిచేస్తూ తమపై చర్యలకు సిద్ధం కావడంతో పలువురు రాజకీయ నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. దీనితో ఆంధ్రప్రదేశ్‌లో విచిత్ర పరిస్థితి నెలకొంది. అధికారులు, పోలీసులు తమను ఏమీ చేయలేరని విర్రవీగిన కొందరు నేతలు ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించడంతో బయటకు రావడానికి భయపడుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి సుమారు మూడునెలల ముందునుంచే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ యుద్ధవాతావరణం నెలకొంది. కొందరు పోలీసులు అధికారులు నిబంధనలను అతిక్రమించి రాజకీయ నేతల మెప్పుకోసం విచ్చలవిడిగా వ్యవహరించారు. ఐపిఎస్‌ల నుంచి కానిస్టేబుళ్లవరకు ఎవరిదారి వారిదే అన్నట్లు ఇష్టారాజ్యాన్ని కొనసాగించారు. ఇదేబాటలో కొందరు ఐఎఎస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించి హోదాకు మచ్చకలిగే విధంగా నడుచుకున్నారు. ఎన్నికల కమిషన్ చేతిలోకి పగ్గాలు రావడంతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కొమ్ముకాసే అధికారులు ఏ స్థాయిలో ఉన్నా వారిని క్షణాల్లో బదలీలుచేయడం,సస్పెన్షలకు గురిచేయడం జరిగింది. పోలీసుశాఖలో అత్యున్నతస్థాయి అధికారి అయిన రాష్ట్ర డిజిపిని సైతం పక్కన పెట్టారు. దీనితో అటు పోలీసుల్లోను, ఇటు అధికారుల్లోను మార్పు స్పష్టంగా కనిపించింది. అయినప్పటికీ కొందరు అధికారులు తమ స్వామిభక్తిని >>2

## కొత్తవారి నియామకానికి ప్యానల్స్ పంపిన ప్రభుత్వం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్, తదుపరి రోజుల్లో హింసాత్మక ఘటనలకు బాధ్యులను చేస్తూ ఐఎఎస్, ఐపీఎస్ అధికారులతో సహా కిందిస్దాయి ఉద్యోగులపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను తీసుకుంది.వారిలో కొందరిని బదిలీ,మరికొందరిని సస్పెండ్ చేసింది.పల్నాడు కలెక్టర్ శివశంకర్‌ను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఈసీ ప్రభుత్వం ద్వారా ఆదేశించింది.పల్నాడు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించింది. తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.వీరితో పాటు పలువురు అధికారులపైన ఈసీ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఈ నేపథ్యంలో వారి స్దానంలో అధికారులను నియమించేందుకు కేంద్రఎన్నికల సంఘానికి ఏపీ ప్రభుత్వం రెండు ప్యానళ్ళను పంపింది. పల్నాడుజిల్లా కలెక్టర్ నియామకానికి ఏపీ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ వీసీ అండ్ ఎండీ జీ.వీరపాండ్యాన్ పేరుతో ప్యానల్ పంపించింది.ఆయా జిల్లాల ఎస్పీల పరిశీలనకు ఏపీ ప్రభుత్వం పలుపేర్లను సూచించింది. విశాఖపట్టణం ఏపీఎస్పీ 16వబెటాలియన్ కమాండెంట్ సాలి గౌతమి, >>2

# అంతా అప్రమత్తం




## ఓట్ల లెక్కింపు రోజున అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఉందంటూ ఇంటెలిజెన్స్ వర్గాల హెచ్చరిక
## యంత్రాంగాన్ని అలర్ట్ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హింసాత్మక, అతిసున్నిత పరిస్దితులు ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో సాధారణ పరిస్దితులున్నా, పోలింగ్ అనంతరం అనుహ్యంగా అవాంఛనీయ పరిస్దితులు చోటు చేసుకున్నాయి.వాస్తవానికి పోలింగ్‌కు ముందు ఎన్నికల విధి నిర్వాహణలో అలసత్వం,నిర్లక్ష్యంతో వ్యవహరించారనే అభియోగాలతో డీజీపీతో సహా పలువురు ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను ఎలక్షన్ డ్యూటీలకు దూరంగా ఉంచారు.ఈ క్రమంలో కేంద్ర నిఘా వర్గాలు (ఇంటిలిజెన్స్ బ్యూరో) ముందస్తుగానే ఎన్నికల లెక్కింపురోజున, అనంతరం ఏపీలో చోటు చేసుకునే పరిస్దితులపై రాష్ట్ర ప్రభుత్వాన్ని,పోలీసు శాఖను హెచ్చరించింది. జూన్4,తరువాత రాజకీయ వర్గాల నడుమ దాడులు జరిగే అవకాశం ఉందని సెంట్రల్ ఇంటిలిజెన్స్ విభాగం హెచ్చరించింది.జూన్ 19 వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.ఎక్కడిక్కడ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించాలని.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు శ్రద్ధ పెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ హెచ్చరించింది. ముఖ్యంగా తిరుపతి,పల్నాడు, చిత్తూరు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలతో పాటు ఎన్టీఆర్ జిల్లా (కీలకంగా విజయవాడనగరం), మచిలీపట్టణం (కీలకంగా బందరు,పెనమలూరు,గన్నవరం అసెంబ్లీ సిగ్మెంట్లు),గుంటూరు, నెల్లూరు. ఉమ్మడి గోదావరి జిల్లాలు,ఇతర జిల్లా నియోజకవర్గాలపై నిఘా పెట్టాలని కేంద్ర ఇంటిలిజెన్స్ సూచించింది. పోలీసులు నిష్పక్షపాతంగా అన్ని రాజకీయ పక్షాలకు చెందిన అభ్యర్దులు,కీలక నాయకుల ఇళ్ళ వద్ద భద్రతా చర్యలను పెంచాలని హెచ్చరించింది.నాయకులకు భద్రత కల్పించే విషయంలో వివక్ష మంచిది కాదనే హెచ్చరికను చేసినట్లు సమాచారం.అంతేకాకుండా సామాజిక పరిస్దితులకు భంగం కలిగించే అంశాలపై వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది.ఫిర్యాదులపై పోలీసు అధికారులు పిటిషన్‌దారులను హేళన చేయడం, పట్టించుకోక పోవడం వంటి చర్యలకు పాల్పడితే ఆ అధికారులపై చాలా కఠిన చర్యలుంటాయని తెలిపింది. ప్రతి ఫిర్యాదు స్వీకరించాలి, రికార్డు చేయాలని,ఆరా తీయాలి,ఘటన స్దలాలకు వెళ్ళి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.ఏపీలో మే13న ఎన్నికల జరగ్గా,జూన్4న ఓట్లు లెక్కింపు చేపట్టనున్నారు.ఎన్నికల పోలింగ్ తరువాత రాష్ట్రంలో చెలరేగిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. దీనికి కారణంగా సున్నిత పరిస్దితులుంటాయని ముందుగా గుర్తించినా అక్కడ నిఘా సరిగ్గా లేకపోవడమే కారణమన్న ఆరోపణలున్నాయి.ఈ పరిణామాల నడుమ కేంద్ర ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా,ఇంటిలిజెన్ చీఫ్‌ను ఢిల్లీకి పిలిపించుకుని కోరింది.అనంతరపురం, పల్నాడు జిల్లాల ఎస్పీలతో సహా పలువురు పోలీసులను బదిలీ చేసింది.ఇంకా కొందరికి నోటీసులు జారీ చేసింది.రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.ఈ దశలో కేంద్ర ఇంటిలిజెన్స్ వర్గాలు ఏపీ ప్రభుత్వానికి అల్లర్లపై ముందస్తు హెచ్చరికలు చేయడం గమనించదగిన విషయం.



# విదేశ పర్యటనకు సిఎం జగన్

## కుటుంబసభ్యులతో కలసి లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ పర్యటన
## జూన్ 1న తిరిగి వచ్చే అవకాశం

**విజయవాడ,మే17 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇవాళ విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్ళేందుకు సర్వసన్నద్ధమయ్యారు. రాత్రి 11 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి తొలుత లండన్ వెళ్లారు.జూన్ 1 వరకు ఆయన లండన్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్లో పర్యటిస్తారు. జగన్ విదేశీ పర్యటనకు ఇటీవల హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు అనుమతిని ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ తీరిక లేకుండా గడిపిన జగన్‌కు పోలింగ్ ఫలితాల వరకు విరామం లభిస్తుంది. దీంతో ఆయన విదేశాలకు వెళ్ళేందుకు నిర్ణయించుకున్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలు వచ్చేలోపే ఆయన తిరిగి రాష్ట్రానికి రానున్నారు. జూన్ 1న ఆయన తిరిగి >>2

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో

# కుట్రదారు కేజ్రీవాల్



## ఆమ్ ఆద్మీపార్టీని కూడా నిందితునిగా చేర్చిన ఇడి
## రౌస్ అవెన్యూ కోర్టులో ఎనిమిదవ ఛార్జిషీట్ దాఖలు

**న్యూఢిల్లీ, మే 17:** ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీని నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీటును దాఖలుచేసారు. ఇప్పటివరకూ ఈ కేసులో 18 మందిని అరెస్టు చేసిన ఇడి ఎనిమిదవ ఛార్జిషీటను దాఖలు చేసింది. అంతేకాకుండా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్‌కేసులో మొదటి నిందితునిగా చేరుస్తూ ఛార్జిషీట్‌లో పేర్కొంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద నిందితుడిపై అభియోగాలు నమోదుకు తమకు ఆధారాలున్నాయన్నారు. 55 ఏళ్ల కేజ్రీవాల్‌ను గత మార్చి 21వ తేదీన ఆయన అధికారిక నివాసంనుంచే అరెస్టుచేసింది. జైలులో ఉన్న కేజ్రీవాల్‌కు తాత్కాలికబెయిల్ మంజూరయింది. గతవారంలోనే ఇదే తరహా ఫిర్యాదును ఏజెన్సీ అధికారులు బిఆర్ఎస్ నేత, తెలంగాణ మాజీ సిఎం కెచంద్రశేఖరరావుకుమార్తె కె కెవిత మరో నలుగురిపై దాఖలుచేసింది. ఈకేసులో ఢిల్లీ సిఎం కింగ్‌పిన్‌గా ఉన్నారని, కీలక కుట్రదారుడని ఇడి వాదిస్తోంది. ఢిల్లీ మంత్రులు, ఆప్‌నేతలు, ఇతర వ్యక్తులతో కుమ్మక్కయిన భారీ కుంభకోణంగా ఇడి అభివర్ణించింది. కేజ్రీవాల్ సెవెన్‌స్టార్ హోటల్‌లో బసచేసారని, ఆయన బిల్లులను ఈ కేసులో ఉన్న కొందరు నిందితులే పాక్షికంగా చెల్లించారని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు సుప్రీంకోర్టులో ముందురోజు వాదించారు. ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ రూపకల్పనలో కేజ్రీవాల్ కీలక పాత్రపోషించారని, ఆరోపణలు రావడంతో ఆపాలసీని రద్దుచేసారని ఇడి ఆరోపించింది. ఈ మొత్తం కుంభకోణానికి ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ సిఎం కేజ్రీవాల్ బాధ్యుడని ఏజెన్సీ ఆరోపించింది. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌మాత్రమే కాకుండా ఇప్పటివరకూ మాజీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియా, రాజ్యసభ ఎంపి >>2

# చంద్రబాబువన్నీ పగటి కలలే..



# తిరుమలలో భారీ వర్షం

## కొనసాగుతున్న వేసవిరద్దీ

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శుక్రవారం మధ్యాహ్నం భారీవర్షం కురిసింది. ఉదయం నుండి ఆకాశం మేఘావృతమై మధ్యాహ్నం ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. సుమారు గంటన్నరపైగా కురిసిన వర్షంతో తిరుమల ఆలయం పరిసరాలు జలమయమయ్యాయి. మాఢవీధుల్లో, తిరుమలలోని అనేక ప్రాంతాల్లో వరదనీరు నిలిచింది. గత కొద్దిరోజులుగా తీవ్ర ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న భక్తులకు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడింది. చల్లటిగాలులు వీస్తున్నాయి. ఆలయంలోపలకు వెళ్ళిన భక్తులు, వెలుపలకు వచ్చిన భక్తులు తడుచుకుంటూ లడ్డూప్రసాదాలు కొనుగోలుచేశారు. వేసవిసెలవులతో తిరుమలలో శుక్రవారం ఉదయానికి భారీగా భక్తులు చేరారు. సాధారణ సర్వదర్శనంకోసం వైకుంఠమ్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు క్యూలు వెలుపలకువచ్చాయి. టైమ్‌స్లాట్ >>2



## కుప్పం నుంచి ఇచ్ఛాపురం దాకా వైఎస్సార్సీ విజయకేతనం తథ్యం: సజ్జల

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఓటర్లు చారిత్రాత్మక తీర్పును ఇచ్చారని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.సీఎం జగన్ ప్రజల మనోభావాలను గుర్తించి,వారి ఆకాంక్షలను నేరవేర్చారన్నారు.ఆయన చెప్పినట్లుగానే రాష్ట్రంలో 22 ఎంపీ స్దానాలకుపైగా తమ పార్టీ సాధిస్తోందన్నారు.ఎన్నికల్లో అత్యధికంగా జరిగిన పోలింగ్ శాతం తమ పార్టీ విజయానికి సాంకేతమన్నారు.కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు వైకాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ,బిజెపి,జనసేన కూటమికి తీవ్ర పరాభవం తప్పదన్నారు. అధికారంపై చంద్రబాబు పగటి కలలు కంటున్నారన్నారు.సంక్షేమ పథకాల నిధులు ఆపడానికి విపక్షాలు ఎన్నో ప్రయత్నాలు చేసారన్నారు.ఈ ఎన్నికలపోలింగ్‌లో మహిళలు,వృద్ధులు అధికంగా పాల్గొని తమపార్టీ విజయం అందించారన్నారు. ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్ధపెట్టిందన్నారు. అనేక చోట్లు టీడీపీ కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు. ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. ఎన్నికల తరువాత ఓటమి భయంతో చంద్రబాబు హింసాత్మక చర్యలను ప్రోత్సహిస్తున్నారన్నారు.ఆయనకు ఫలితాలు వెల్లడి తరువాత ప్రజలు గట్టిషాక్ ఇస్తారన్నారు.ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు.అందుకే కసితో ఓట్లు వేసారన్నారు.గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు.సీఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు వచ్చారన్నారు.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు. తనపై విశ్వసనీయత ఉంటే,మీకు మంచి >>2

# వివేకా హత్యకేసు కడప కోర్టు ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ వ్యవసాయ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై భారత అత్యున్నత న్యాయస్దానం(సుప్రీంకోర్టు) శుక్రవారం విచారణ అనంతరం స్టే విధించింది.కడప కోర్టులో వివేకానంద హత్య కేసులో ఎన్నికల ప్రచార సందర్భంలో ఎవ్వరు మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆ జిల్లా వైకాంగ్రెస్ అధ్యక్షుడు పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై విచారణ చేపట్టిన ఆ కోర్టు హత్యకేసుపై మాట్లాడవద్దని గత నెల 16న ఆదేశాలు ఇచ్చింది.దీనిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, వివేకానంద కుమార్తె నర్రెడ్డి సునీత,పులివెందుల టీడీపీ అభ్యర్ధి బిటెక్ రవి హైకోర్టును ఆశ్రయించారు.అక్కడ పిటిషన్‌ను కొట్టివేసారు.ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సుప్రీం కోర్టును ఆశ్రయించారు.పిటిషన్‌పై నేడు విచారణ జరిపిన సుప్రీం కోర్టు కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది.వాక్ స్వాతంత్ర్యం ,స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని జస్టిస్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ కేసులో ప్రతివాదుల వాదనను వినకుండా ఏకపక్షంగా కింది కోర్టు తీర్పునిచ్చిందని పేర్కొంది.ఈ కేసు తదుపరి విచారణను వేసవి సెలవుల అనంతరం చేపడతామని స్పష్టం చేసింది.ఈ లోగా ప్రతివాదులందరికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

# ఇ-ఆఫీస్ అప్‌గ్రేడ్ వాయిదా వేసిన ఇసి

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అప్‌గ్రేడేషన్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది.ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. గ్రామ,వార్డు సచివాలయాలకు 'ఈ- ఆఫీస్' ను విస్తరించడం.ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనాకు లేఖను రాసారు.

ఈ- ఆఫీస్ అప్‌గ్రేడషన్‌పై ఎన్ఐసీ ప్రతినిధులను పిలిపించి సీఈవో ఆరా తీసారు. అనంతరం అప్‌గ్రేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఎన్ఐసీని ముఖేష్‌కుమార్ మీనా ఆదేశించారు.నిజానికి ఈ నెల 17 నుంచి 25 వరకు ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ చెపట్టనున్నట్లు ఎన్ఐసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ ఆదేశాల నేపథ్యంలో తదుపరి షెడ్యూల్‌ను తరువాత విడుదల చేస్తామని ప్రభుత్వ శాఖలకు సమాచారం అందించింది. ప్రస్తుతం ఉన్న ఆ-ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వహించాలని ప్రభుత్వ విభాగాలను ఆదేశించింది.

### హింసాత్మక ఘటనలపై రాష్ట్ర సిఇఒ కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక

రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై సమగ్ర నివేదికను రాష్ట్ర సీఈవో ముఖేష్‌కుమార్ మీనాకు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు.ఈ నివేదికను అనుసరించి రాష్ట్రంలో అధికార,విపక్షాలకు చెందిన పలువురు నాయకుల అరెస్ట్‌లకు ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే ఆయన ఘటనలపై పోలీసులు ప్రాథమిక దర్యాప్తు నివేదిక(ఎఫ్ఐఆర్)లను నమోదు చేసారు.ఈ పరిణామాల నడుమ ఉభయ పక్షాల రాజకీయ నాయకులు జారుకుంటున్నారు.



శుక్రవారం తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

## తిరుమలలో భారీ వర్షం

>> టోకెన్ కలిగిన భక్తులకు ఎనిమిది గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు ఐదుగంటలు సమయంపడుతోంది. ఈరద్దీ జూన్‌వరకు ఇలాగే కొనసాగే సూచనలు ఉన్నాయి.ఎన్ని కల హడావిడిముగియడం,వేసవిసెలవులతో భక్తులరద్దీ విపరీతంగాఉంది. భక్తులకు సకల సౌకర్యాలు కల్పిం చారు.సాయంత్రంవరకు 47వేలమంది భక్తులకు మహాలఘులో స్వామివారి దర్శనం కల్పించారు.

## విదేశ పర్యటనకు సిఎం జగన్

>> ఏపీకి రానున్నట్లు తెలుస్తోంది. జగన్ గతంలోనే పలుసార్లు కుటుంబ సభ్యులతో కలిసి విదేశాల్లోని పర్యాటన ప్రాంతాలకు వెళ్లివచ్చారు. కాగా ఎన్నికలు ముగియడంతో కొన్ని రోజులుగా ఇతర ప్రధాన పార్టీల నేతలు కూడా కుటుంబసభ్యులతో గడుపుతూ కనపడుతున్నారు.

## కొత్తవారి నియామకానికి ప్యానల్స్ పంపిన ప్రభుత్వం

>> సీఐడీ ఎస్పీలు మల్లికా గార్గ్ , వి.హర్షవర్ధన్‌రాజు, తిరుపతి టీటీడీ సీవీ అండ్ ఎస్వో డి.నరసింహ కిశోర్, విజయవాడ.నందిగామ డీసీపీలతో పాటు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ లత్కర్ శ్రీకేష్ బాలాజీ,అగ్రికల్చర్ స్పెషల్ కమీషనరు చేవూరి హరి కిరణ్ పేరుతో మరో ప్యానల్‌ను ఏపీ ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించింది.

## 'పోల్' హింసపై విచారణకు 'సిట్' ఏర్పాటు

>> అధికారులను బదిలీ చేసింది.ఈ క్రమంలోనే హింసాత్మక నియంత్రణ చర్యలను చేపట్టింది. ఎన్నికల అనంతర అల్లర్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను నేరుగా ఎన్నికల సంఘం విచారించింది.వారందించిన నివేదిక ఆధారంగా పలువురు అధికారులపై వేటు వేసింది. మరోవైపు ఈ హింసాత్మక ఘటనలపై రంగంలోకి స్పెషల్ ఇన్వెస్టిగేట్ టీమ్ (సిట్)ను దింపాలని భావించింది. ఇందుకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.దాంతో రాష్ట్రంలో పోటు చేసుకున్న ఘటనలపై సిట్ వేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారంగానే ఈ సిట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నికల అనంతరం జరిగిన ప్రతి హింసాత్మక ఘటన పైనా నివేదిక ఇవ్వనుంది సిట్ పల్నాడు, మాచర్ల, నరసరావు పేట, తిరుపతి, చంద్రగిరి, తాడిపత్రి ఘటనలపై దర్యాప్తు చేయనున్న సిట్ అల్లర్లు చెలరేగింది ఎక్కడ..వాటికి బీజం వేసింది ఎవరు..హింసాత్మకంగా మారడానికి కారణాలు ఏంటి..తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది..ఇక, తాజాగా విశాఖపట్నంలో జరిగిన ఘటనను సిట్ పరిధిలోకి తేవాలా..వద్దా..అనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారట అధికారులు మరోవైపు తాడిపత్రి ఘటనలో డీఎస్పీ వేటున్న తన పరిధి దాటి వ్యవహరించారని భావిస్తున్న పోలీస్ ఉన్నతాధికారులు. ఈ కోణంలో సిట్ దర్యాప్తు చేయాలని ఆదేశించే అవకాశం ఉందంటున్నాదు. ప్రతి ఘటన పైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఇప్పటికే ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. వివిధ ఘటనల్లో పోలీస్ అధికారుల వైఫల్యం కన్పించడంతో ఇప్పటికే బాధ్యులపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ)వేటు వేసింది.సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఆధ్వర్యంలో సిట్ యుద్ధప్రతిపాదిక రంగంలోకి దిగుతుంది.ఘర్షణలకు బాధ్యులతో పాటు,అల్లర్లు చెలరేగడానికి కారణాలపై రెండు రోజుల లోపే నివేదికను అందించే దిశలో విచారణ నిర్వహిస్తుంది.

# పాలనపై 'ఇసి' స్వారీ!

>> వదులుకోలేక నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరించారు. దీని ప్రభావం వల్ల ఎన్నికల తరువాత అల్లర్లు చెలరేగాయి. అదుపు చేయని పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న డిజిపి, సిఎస్‌లను న్యూఢిల్లీకి పిలిపించుకుని రాష్ట్రంలో పోలీసులు, అధికారుల పనితీరు పట్ల అసంతృప్తిని, అసహనాన్ని ఎన్నికల కమిషన్ వ్యక్తం చేసింది. అల్లర్లకు జరిగిన బాధ్యులను అదుపులో తీసుకోవడంతో పాటు వారికి సహకరించిన పోలీసులపై చర్యలకు ఉపక్రమించాలని సీరియస్ వార్నింగ్ ఇచ్చి పంపింది. ఎన్నికల కమిషన్ చేసిన కర్తవ్య బోధతో సిఎస్, డిజిపిలు రాజకీయాలకు అంటకాగుతున్న పోలీసులు, అధికారులపై కొరడా ఝులిపించారు. దీనితో పల్నాడు ఎస్పీ బిందు మాధవ్‌ను సస్పెండ్ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం ఎస్పీ అమిత్ బర్ధర్‌ను కూడా గురువారం పొద్దుపోయిన తరువాత సస్పెండ్ చేశారు. సస్పెన్షలకు గురైన పల్నాడు, అనంతపురం ఎస్పీలను హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లవద్దని హెచ్చరిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక పల్నాడు కలెక్టర్ శివశంకర్‌ను శుక్రవారం బదిలీ చేశారు. తక్షణం ఆయన సాధారణ పరిపాలనా విభాగానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. పల్నాడు జాయింట్ కలెక్టర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పాటిల్‌ను కూడా బదిలీ చేశారు. పల్నాడు జిల్లా గురజాల డిఎస్పీ పల్లపురాజు, నరసారావుపేట డిఎస్పీ బిఎస్ఎన్ వర్మ, ఎస్‌బీ సిఐ ప్రభాకర్‌రావులపై సస్పెన్షన్ వేటు వేశారు. ఇదే జిల్లాలో పనిచేస్తున్న కారంపూడి ఎస్ఐ రామాంజనేయులు, నాగార్జునసాగర్ ఎస్ఐ కొండారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ బాలనాగిరెడ్డి, తిరుపతి జిల్లా డిఎస్పీ సురేందర్‌రెడ్డి, తిరుపతి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎం.భాస్కర్‌రెడ్డి, సీఐ రాజశేఖర్. అలిపిరి సీఐ రామచంద్రారెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పల్నాడులో పోలీసులను సస్పెండ్ చేయడంతో పరిస్థితి తమ చేయి దాటిపోయిందని గ్రహించిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు అజ్ఞాతంలోకి వెళ్లి పోయారు. ఎమ్మెల్యేల భద్రత కోసం కేటాయించిన గన్‌మెన్‌లకు కూడా విషయం తెలియకుండా వారు వెళ్లిపోయారు. దీనితో గన్‌మెన్‌లు పిన్నెల్లి సోదరులు కనిపించడం లేదని పై అధికారులకు సమాచారం అందించారు. అల్లర్లు చెలరేగిన ప్రాంతాల్లో 144 నిషేధాజ్ఞలను అమలుచేస్తున్నారు. ప్రధానంగా కారంపూడి, తిరుపతి, తాడిపత్రిలలో జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. స్థానిక పోలీసులతో పాటు కేంద్రబలగాలను సైతం ఆయా ప్రాంతాల్లో మోహరింపచేశారు, ఈ మూడు ప్రాంతాల్లో జరిగిన దాడులు స్థానిక పోలీసుల కనుసన్నలలో జరిగాయని ఈసీ అభిప్రాయపడింది. ముందు సమాచారం తెలిసినా పోలీసులను అప్రమత్తం చేయలేదని స్పెషల్ బ్రాంచ్ అధికారులపై వేటు వేశారు. అల్లర్లు జరుగుతున్న స్థానిక పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఈసీ సీరియస్‌గా ఉంది. రాష్ట్రంలో జరిగిన అలరకు స్థానిక పోలీసులు, జిల్లా స్థాయి అధికారులను బాధ్యులుగా పేర్కొంది. సకాలంలో స్పందించి ఉంటే అల్లర్లు తీవ్రరూపం దాల్చేవి కావని ఎన్నికల కమిషన్ న్యూఢిల్లీకి వచ్చిన సిఎస్, డిజిపిల ముందు అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు గృహనిర్బంధంలో ఉంటారు. మరోపక్క తిరుపతిలో ఘటనకు బాధ్యులుగా పేర్కొంటూ 11 మంది అరెస్ట్ చేశారు. ఈ అల్లర్లకు కారణమైన కీలక నేతలను అరెస్ట్ చేయడానికి రంగం సిద్ధం చేశారు. కడప, బద్వేలు, చిత్తూరు ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరింపచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై నేరుగా ఎన్నికల కమిషన్ దృష్టి సారించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఎన్నికల కోడ్ వచ్చే నెల మొదటి వారం వరకు కొన సాగడంతో ఎన్నికల కమిషన్ పరిధిలోనే రాష్ట్రంలోని అధికార యంత్రాంగం విధులు నిర్వహించవలసి ఉంది. దీనితో ఏ క్షణంలో ఎలాంటి ఉత్తర్వులు వెలువడతాయో అన్న భయంతో పోలీసులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా చట్టానికి లోబడి విధులు నిర్వహిస్తున్నారు,



శుక్రవారం యుపిలోని హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# చంద్రబాబువన్నీ పగటి కలలే..

>> చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు.తనకు ప్రజలే ప్రచారకర్తలను,లబ్దిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లను స్పష్టం చేసారన్నారు.అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు.టీడీపీ ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు.తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు.నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు.చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలను చేరలేదన్నారు.ఏపీలో మరో పర్యాయం సీఎంగా జగన్ జూన్ 4 తరువాత ప్రమాణస్వీకారం చేయనున్నారని దీమా వ్యక్తం చేసారు. మేము ప్రజలను నమ్ముకున్నాం,గెలుస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికి దింపుడు కల్లెం ఆశలతో వ్యవహరిస్తోందన్నారు.ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు.

# కుట్రదారు కేజ్రీవాల్

>> సంజయ్ సింగ్‌లను కూడా అరెస్టుచేసింది. ఆప్ పార్టీని నిందితులుగా చేర్చడంవల్ల పార్టీ అనేక సమస్యలు ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఇపుడు ఇడి ఛార్జిషీటులో ఆప్‌ను పేర్కొనడం ద్వారా ఎన్నికల సంఘానికి కూడా లేఖరాసి ఆమ్ ఆద్మీపార్టీ గుర్తింపును రద్దుచేయాలని కోరే ప్రమాదం ఉంది. అలాగే పార్టీ ఆస్తులను కూడా జప్తుచేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఎంపి స్వాతి మలివాల్ వివాదాన్ని ఎదుర్కొంటున్న పార్టీకి ఈ పరిణామాలు మరింత చేటుతెస్తున్నాయి. కేజ్రివాల్ సహాయకుడు బిభవ్ కుమార్ సిఎం నివాసంలోనే ఎంపి మలివాల్‌పై చేయిచేసుకుని ఛాతిపైనా, పొట్టలోనా పిడిగుద్దులు గుద్దినట్లు స్వాతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. నిజానికి గత ఏడాది అక్టోబరులోనే ఆప్ పార్టీని నిందితునిగా చేర్చే అంశంపై సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కిక్‌బ్యాక్స్ అందాయని ఇడి నిర్దిష్టంగా ఆరోపిస్తున్న తరుణంలో ఆ పార్టీని కూడా ఎందుకు ఛార్జిషీటులో చేర్చలేదని ప్రశ్నించింది. ఇడి అధికారులు దాఖలుచేసిన అభియోగపత్రం ప్రకారంచూస్తే ఈకుంభకోణంలో మొత్తం కిక్‌బ్యాక్స్ అన్నీ కూడా రాజకీయ పార్టీకి చేరాయని, అయితే ఆపార్టీని ఇప్పటివరకూ నిందితునిగా ఈ కేసులో చేర్చలేదని, మీరు చెపుతున్నదాన్నిబట్టిచూస్తే రాజకీయ పార్టీకి ఈ కుంభకోణం ద్వారా లబ్ది చేకూరిందని చెపుతున్నారని జస్టిస్ సంజీవ్‌ఖన్నా, ఎస్‌వి భట్టిలు పేర్కొన్నారు. మా అభిప్రాయం ఏ రాజకీయ పార్టీని అయినా ఈకేసులో ఇరికించాలనేది మా ఉద్దేశ్యం కాదని తర్వాత సుప్రీం స్పష్టంచేసింది. కేజ్రివాల్ అరెస్టును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను డిస్మిస్‌చేసిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ జస్టిస్ స్వరణకాంత శర్మ మాట్లాడుతూ రాజకీయ పార్టీని కూడా మనీలాండ రింగ్ నిరోధక చట్టంపరిధిలోనికి తీసుకురావచ్చని చట్టంలో ఉందన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్2(ఎఫ్) ప్రకారం రాజకీయ పార్టీ అంటే కొందరు వ్యక్తుల సమూహం లేదా కొందరు వ్యక్తులు చట్టపరంగా ఏర్పాటుచేసుకున్న సంఘంగా పేర్కొన్నదని గుర్తుచేసారు. పిఎంఎల్ఎ చట్టం సెక్షన్ 70 ప్రకారం కంపెనీ కూడా కొందరు వ్యక్తుల సమూహమేనని ఆమె స్పష్టంచేసారు. ఈ కోణం నుంచి చూస్తే ఆప్ పార్టీని కూడా నిందితునిగా చేర్చే వెసులుబాటు ఉండటంతనే ఇడి సమగ్ర చర్చల అనంతరం ఆప్‌ను నిందితునిగా ఛార్జిషీటులో చేర్చింది.

# ఆగస్టు 15 కల్లా రుణమాఫీపై స్పెషల్ ఫోకస్

### రాష్ట్ర ఆదాయం,వనరుల పెంపుపై కసరత్తు

### మేడిగడ్డ, అన్నారం మరమ్మతులపై చర్చ

### నేడు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** రాష్ట్ర కేబినెట్ సమావేశం శనివారం సచివాలయంలో జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. ప్రభుత్వ శాఖలు వివిధ అంశాలపై వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నాయి. సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి పదేళ్లు పూర్తి కానున్నందున పునర్విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లోని వందకు పైగా ఆస్తుల విభజన అంశాలతో పాటు హైదరాబాద్‌లో ఏపికి కేటాయించిన భవనాల స్వాధీనం,బకాయిల వివాదాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. వీటికి సంబంధించిన వివరాలతో నివేదిక తయారు చేస్తున్న ఆర్థిక శాఖ శనివారంనాడు కేబినెట్ ముందు పెట్టనుంది. ఏపీతో చర్చించేందుకు కమిటీ ఏర్పాటు చేసి కొన్ని అంశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.... హైదరాబాద్‌లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించిన భిన్నమైన అభిప్రాయాలు ఉండటంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.

**రైతు రుణమాఫీపై స్పెషల్ ఫోకస్..** రైతు రుణమాఫీపై కూడా మంత్రి మండలి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చినందున,ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనని సిఎం చెబుతున్న నేపథ్యంలో దాని కోసం నిధుల సమీకరణ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. సుమారు 42 లక్షల మంది రైతులకు రుణమాఫీకి సుమారు రూ.32,000 కోట్ల నిధులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంతో పాటు విధివిధానాలపై అధికారులకు మంత్రివర్గం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. రానున్న ఖరీఫ్ పంటల ప్రణాళికపై కూడా కేబినెట్‌లో చర్చ జరగనుంది. విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,రైతులకు అవగాహన కార్యక్రమాలపై చర్చించే అవకాశం ఉంది.

**రాష్ట్ర ఆదాయం పెంపుపై కసరత్తు** రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు వనరుల సమీకరణ,ప్రత్యామ్నాయ నూతన మార్గాల అన్వేషణపై కేబినెట్ చర్చించనుంది. గురువారం సిఎం రేవంత్‌రెడ్డి వాణిజ్య పన్నులు,ఎక్సైజ్,గనులు,తదితర శాఖలతో సమావేశం నిర్వహించి. బడ్జెట్ అంచనాల మేరకు ఆదాయాన్ని సాధించాలని స్పష్టం చేశారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి సన్నాహాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. విద్యార్థుల నమోదు, పాఠ్య పుస్తకాలు,యునిఫాంల పంపిణీ, విద్యా సంస్థల్లో వసతులపై చర్చించనున్నారు.పాఠశాల,కళాశాల,ఉన్నత విద్యా శాఖలు, ఇంటర్ బోర్డు వివిధ అంశాలపై నివేదికలు సిద్ధం చేశాయి.

**మేడిగడ్డ నివేదికపై చర్చ :** కుంగిపోయిన మేడిగడ్డ,అన్నారం బ్యారేజీలపై జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ సమర్పించిన మధ్యంతర నివేదికలపై చర్చించి మరమ్మతులపై ఏం చేయాలో నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. నివేదికలోని సిఫార్సులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించనున్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:17/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 622140
2nd Prize Rs.7000/- 99086
3rd Prize Rs.3500/-
05518 06974 30207 34280 34966
37072 64608 68458 68821 78370
4th Prize Rs.200/-
0216 0461 0790 1015 1313 1376 5381
8199 8581 9626
5th Prize Rs.100/-
1319 2507 2842 4272 7353 8056 8748
8850 8901 9812
6th Prize Rs.50/-
0138 1655 2629 3604 5073 7818 9144
0145 1728 2656 3685 5167 7821 9156
0147 1731 2664 3692 5284 7822 9187
0312 1743 2809 3831 5555 7948 9277
0345 1792 2831 3916 5581 8224 9290
0422 1849 2894 4117 5600 8227 9478
0579 1956 2937 4220 5866 8234 9493
0742 2033 2968 4339 6114 8523 9708
1020 2099 2989 4349 6296 8547 9936
1135 2163 3005 4394 6304 8570 9969
1285 2275 3035 4421 6359 8571
1350 2306 3046 4518 6384 8630
1410 2318 3157 4526 6470 8763
1466 2532 3260 4833 6798 8861
1472 2621 3408 4845 7723 9103

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 335677
2nd Prize Rs.7000/- 86477
3rd Prize Rs.3500/-
09769 10714 19504 35644 36053
47127 50956 75677 82070 83202
4th Prize Rs.200/-
0336 2515 3256 4377 5646 5830 6233
6815 7383 9878
5th Prize Rs.100/-
1288 2572 5341 5479 5947 6113 7224
7895 8051 9331
6th Prize Rs.50/-
0003 1829 2808 4085 5204 7173 9032
0108 1833 2929 4170 5344 7432 9261
0266 1868 2938 4184 5384 7441 9335
0488 1939 2977 4215 5558 7550 9344
0500 1998 2991 4233 5652 7624 9346
0603 2027 3408 4411 5724 7710 9435
0660 2123 3463 4635 5817 7929 9496
0846 2242 3493 4689 5866 7942 9715
1322 2283 3579 4872 6120 7975 9790
1343 2316 3766 4878 6285 8081 9928
1455 2424 3848 4937 6382 8443
1669 2562 3868 4944 6631 8549
1710 2658 3898 4958 6850 8621
1776 2730 4005 5014 6857 8858
1828 2746 4047 5038 7088 8963

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:17/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 582443
2nd Prize Rs.7000/- 03446
3rd Prize Rs.3500/-
11610 15606 31676 37847 53010
57546 70911 72938 78574 85079
4th Prize Rs.200/-
0726 0795 0975 1078 1520 5362 6056
6749 6798 8621
5th Prize Rs.100/-
0877 0926 1797 2760 2996 4115 5040
6449 9811 9899
6th Prize Rs.50/-
0018 1432 3244 4797 6350 7609 9116
0042 1466 3246 5003 6368 7820 9317
0258 1484 3666 5022 6477 7873 9448
0262 1509 3685 5033 6481 8001 9492
0308 1528 3789 5340 6602 8107 9509
0361 1686 3947 5369 6655 8154 9669
0367 2016 3964 5610 6769 8184 9823
0386 2189 4028 5628 6774 8208 9873
0402 2381 4289 5643 6947 8232 9904
0579 2402 4381 5667 7066 8295 9989
0596 2416 4389 5813 7139 8379
0722 2533 4507 6000 7325 8576
0793 2826 4622 6103 7364 8689
0855 2895 4669 6157 7409 8877
1254 2985 4775 6205 7527 8879

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 254845
2nd Prize Rs.7000/- 33073
3rd Prize Rs.3500/-
06607 09976 16003 34711 36560
47528 61950 65307 71294 96705
4th Prize Rs.200/-
1088 1923 2857 2908 5463 8598 8994
9347 9717 9804
5th Prize Rs.100/-
0114 0555 3807 4043 4205 5467 5974
6172 7564 7757
6th Prize Rs.50/-
0036 2643 4253 5713 6910 7767 9334
0136 2727 4362 5834 7025 7989 9402
0428 2766 4447 5963 7179 8222 9460
0602 2943 4458 6049 7236 8257 9670
0617 3001 4617 6157 7271 8344 9748
0623 3036 4775 6186 7297 8592 9753
1064 3388 5160 6252 7336 8631 9824
1158 3429 5214 6273 7343 8658 9836
1448 3666 5215 6316 7401 8691 9842
1501 3669 5269 6339 7411 8728 9882
1781 3747 5314 6427 7439 8793
1980 3765 5458 6613 7554 8839
2054 3947 5517 6712 7580 8853
2147 4022 5522 6753 7650 9219
2254 4171 5640 6808 7735 9330

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - THANGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 342161
2nd Prize Rs.7000/- 32465
3rd Prize Rs.3500/-
00193 00214 07136 18729 21555
36402 45959 59903 85492 95595
4th Prize Rs.200/-
0456 0561 4032 4080 4371 6938 7645
8348 8634 9286
5th Prize Rs.100/-
0999 1353 1416 2512 3350 4500 6782
6986 8936 9243
6th Prize Rs.50/-
0040 2069 3613 4656 6042 7666 9133
0362 2218 3645 4756 6176 7744 9341
0443 2274 3679 4781 6200 7821 9510
0732 2329 3774 4882 6272 8152 9591
0834 2543 3797 4967 6338 8185 9643
0909 2587 4214 5094 6417 8228 9654
1195 2639 4237 5509 6537 8357 9927
1216 3010 4262 5606 6891 8375 9943
1250 3024 4272 5615 6911 8386 9970
1263 3049 4497 5744 6920 8475 9986
1277 3208 4513 5817 6936 8498
1317 3249 4515 5820 7414 8523
1531 3320 4534 5895 7441 8604
1677 3390 4641 5923 7590 8669
1929 3392 4647 5992 7600 8899

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 469958
2nd Prize Rs.7000/- 45451
3rd Prize Rs.3500/-
15342 16508 21313 23521 25646
29780 39136 59118 80739 92690
4th Prize Rs.200/-
0597 1039 1813 2880 2991 3694 3924
5763 6244 9159
5th Prize Rs.100/-
1625 3648 6881 7399 7717 8793 8968
8989 9315 9359
6th Prize Rs.50/-
0022 2059 3727 5071 6388 7627 9019
0026 2111 3752 5076 6410 7700 9060
0043 2191 4000 5294 6501 7757 9189
0130 2380 4029 5491 6531 8130 9408
0265 2421 4053 5514 6644 8181 9609
0475 2478 4060 5553 6700 8200 9730
0715 2611 4083 5574 7026 8303 9741
0753 2706 4113 5601 7143 8366 9772
0931 2762 4183 5675 7248 8384 9778
0970 3195 4315 5767 7252 8480 9791
1190 3218 4347 5834 7351 8550
1274 3272 4420 5841 7433 8571
1447 3452 4696 5914 7490 8809
1623 3459 4809 6114 7496 8868
1774 3492 4988 6162 7532 9011

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 659282
2nd Prize Rs.7000/- 06108
3rd Prize Rs.3500/-
07256 24085 38346 47593 58156
73211 85872 94555 95442 95923
4th Prize Rs.200/-
0148 1212 1653 3256 3783 4398 7574
7831 8528 8856
5th Prize Rs.100/-
1138 1920 2530 2804 3574 5165 6711
6880 7772 9651
6th Prize Rs.50/-
0183 1416 2953 4098 5566 6821 8225
0229 1549 2992 4257 5571 6837 8290
0341 1638 3083 4527 5710 6841 8382
0368 1789 3089 4909 5741 7172 8646
0454 1827 3197 4978 5845 7193 9108
0576 1942 3206 5071 5883 7242 9125
0809 1946 3440 5172 5969 7275 9406
0835 1995 3525 5257 6058 7366 9926
0998 2135 3540 5361 6282 7513 9945
1036 2199 3608 5367 6289 7598 9955
1178 2249 3665 5408 6323 7621
1242 2368 3716 5434 6439 7700
1269 2523 3829 5437 6660 7743
1309 2693 3869 5445 6687 7837
1392 2854 4055 5563 6785 8054

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 893717
2nd Prize Rs.7000/- 02954
3rd Prize Rs.3500/-
10209 12364 29471 32513 38402
47672 75869 84040 89405 95436
4th Prize Rs.200/-
1278 3468 5386 5672 6163 6699 7102
7361 7515 8389
5th Prize Rs.100/-
0203 0489 1105 1118 4087 4429 4533
4988 6031 9284
6th Prize Rs.50/-
0001 1491 3576 5059 6384 7567 8616
0315 1549 3729 5070 6421 7659 8621
0444 1928 3806 5248 6439 7731 8726
0554 2314 3902 5417 6533 7741 8948
0567 2425 3975 5582 6585 7788 9039
0807 2530 3991 5645 6729 7864 9099
1028 2576 4039 5681 6733 7914 9194
1069 2783 4135 5843 6796 7973 9540
1120 2855 4310 5849 6809 8093 9606
1133 2950 4335 5852 6939 8285 9754
1284 2978 4380 5875 7103 8349
1443 2980 4386 6130 7129 8467
1463 3045 4412 6179 7196 8509
1470 3082 4633 6247 7500 8515
1477 3346 4911 6339 7552 8604

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:17/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 644418
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
06349 13227 53341 53473 58501
59022 66801 75496 77311 81763
4th Prize Rs.200/-
1583 3047 3056 3563 3632 4076 4578
7534 7770 9553
5th Prize Rs.100/-
0092 1911 2056 4237 5206 6481 7958
8049 9117 9143
6th Prize Rs.50/-
0061 1585 3370 4724 5917 7315 8887
0248 1673 3402 4796 6016 7338 9009
0288 1845 3646 5000 6172 7553 9057
0407 1902 3773 5092 6323 7645 9094
0421 2234 3801 5108 6328 7861 9342
0619 2297 3807 5199 6402 7885 9373
0630 2302 4065 5334 6407 8053 9641
0661 2360 4136 5357 6434 8127 9682
0672 2624 4187 5363 6476 8138 9742
0726 2718 4305 5434 6543 8296 9919
0804 2733 4474 5439 6562 8419
0856 2761 4487 5554 6810 8539
0886 2778 4536 5609 7058 8639
1497 2787 4560 5617 7166 8698
1557 2873 4651 5909 7245 8848

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 482353
2nd Prize Rs.7000/- 72168
3rd Prize Rs.3500/-
01166 06422 39896 50463 54222
59461 77922 85594 95165 97043
4th Prize Rs.200/-
0836 0848 0849 2263 3664 4175 4920
5871 6112 8790
5th Prize Rs.100/-
0788 1248 1571 2257 3563 5539 6316
6796 9423 9745
6th Prize Rs.50/-
0290 2327 3399 4938 7245 8291 9378
0424 2335 3619 5000 7278 8310 9405
0484 2408 3883 5014 7370 8523 9436
0489 2468 3909 5123 7427 8526 9465
0521 2515 4025 5374 7479 8554 9658
0779 2594 4295 5603 7523 8636 9677
0888 2692 4369 5684 7524 8718 9682
0896 2699 4460 5811 7594 8926 9793
1011 2733 4478 6117 7755 8966 9927
1038 2762 4518 6234 7844 8974 9979
1355 2835 4534 6244 7861 8983
1600 2898 4539 6814 7970 8993
1739 2935 4552 6857 8074 8994
1897 3209 4631 7082 8136 9026
2017 3352 4752 7216 8181 9370

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:17/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 859463
2nd Prize Rs.7000/- 83243
3rd Prize Rs.3500/-
15634 26948 37278 48712 59929
61263 72209 83475 94219 94419
4th Prize Rs.200/-
1013 1651 1661 3155 3440 4859 6704
6995 7020 7926
5th Prize Rs.100/-
0100 1568 2073 5367 5559 5727 5850
8177 8627 8678
6th Prize Rs.50/-
0238 1975 3036 4621 5722 7282 8496
0370 2092 3074 4689 5778 7302 8608
0384 2106 3271 4708 6060 7491 8642
0532 2140 3298 4854 6091 7506 8656
0535 2191 3418 4864 6280 7538 8745
0640 2252 3429 5018 6349 7629 8789
0731 2253 3467 5020 6504 7677 8983
0820 2262 3504 5088 6629 7994 9079
1036 2350 3748 5171 6635 8040 9412
1042 2419 3759 5212 6669 8045 9478
1187 2443 4003 5314 7046 8138
1674 2594 4277 5403 7070 8232
1797 2618 4462 5522 7073 8245
1890 2713 4466 5625 7241 8353
1932 2736 4469 5646 7246 8470

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 647120
2nd Prize Rs.7000/- 71876
3rd Prize Rs.3500/-
14381 25456 25905 36315 47607
58321 69191 71307 82159 93248
4th Prize Rs.200/-
0279 3218 5308 6522 6837 8055 8322
8910 9169 9582
5th Prize Rs.100/-
2439 3511 3653 4142 5047 5058 6309
7073 7221 9785
6th Prize Rs.50/-
0172 1419 2510 4818 6013 7157 9015
0291 1519 2836 4937 6128 7292 9030
0558 1567 2941 5072 6237 7450 9471
0705 1714 2990 5171 6342 7512 9503
0769 1716 3039 5191 6416 7812 9543
0881 1719 3135 5262 6559 7826 9630
0931 1849 3193 5365 6622 7831 9722
0936 1852 3321 5444 6704 8078 9796
0993 1972 3440 5503 6744 8187 9806
0999 2019 3813 5528 6764 8333 9838
1129 2126 3890 5546 6801 8405
1148 2148 3903 5552 6974 8437
1198 2270 3926 5614 7067 8648
1245 2303 4297 5918 7096 8668
1269 2484 4793 5927 7104 8969

# టిఎస్ కాదు..టిజి

### ఇక అన్ని ఆధికారిక వ్యవహారాలకూ అదే

### టిజిపిఎస్సీ, టిజీఆర్టీసీగా మార్పు చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం,ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టీజీ నిబంధన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకూ వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణం ఇది అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపైన టిఎస్ అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా టీజీ అని మార్చుకునేలా మే 31వ తేదీని డెడ్‌లైన్‌గా విధించారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. వెబ్‌సైట్లతోపాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు,రిపోర్టులలో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం టీజీ అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలుగా అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్ట్‌మెంట్ల కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పర్యవేక్షించాలని సిఎస్ పేర్కొన్నారు. 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని,రాష్ట్రలోని అన్ని ప్రభుత్వఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని ఆదేశించారు. అధికారులు వాడే లెటర్‌హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్లు,నేమ్ బోర్డులు,వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారు. దీంతో ఇప్పటి వరకూ టిఎస్పీఎస్సీ(తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్),టిఎస్ ఆర్టీసీ(తెలంగాణ స్టేట్ ఆర్టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టిజిపిఎస్సీ,టిజీఆర్టీసి అనే తీరులో మార్చుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వంలో వివిధ శాఖలు,విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్(ఉత్తర ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు,విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈనెల 31వ తేదీ కల్లా జిఏడీ జాయింట్ సెక్రటరీ(కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సిఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల ప్రచారంలో టిఎస్ అనే అక్షరాలను టీజీ అని మారుస్తామంటూ ఆపార్టీ నేతలు హామీ ఇచ్చారు.సిఎం రేవంత్‌రెడ్డి సైతం ఎలక్షన్ కోడ్ అమల్లో కిరావడానికి ముందు అధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర గేయాన్ని, లోగో(ఎంబ్లమ్),తెలంగాణ తల్లివిగ్రహంలో మార్పులు తదితరాలను మార్చనున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అది కార్యరూపం దాల్చింది. ఈనెల 31వ తేదీలోగా రాష్ట్రంలో టిఎస్ అబ్రివేషన్‌తో ఉన్న ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు,ప్రభుత్వ ఏజెన్సీల అబ్రివేషన్ టిఎస్ నుంచి టిజీలోకి మారనున్నది.

## జూరాలకు నీటిని విడుదల చేసిన కర్ణాటక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తితో కర్ణాటక ప్రభుత్వం నీటిని విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 18-05-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.11.23, ఉత్తర రా.12.22
వర్జ్యం ఉ.5.25-7.13
దు.ఉ.5.43-7.23
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.15-6.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది.

**వృషభం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. దైవ దర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**సింహం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**కన్య :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కుంభం :** చేపట్టిన పనులు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**మీనం :** బంధువుల ద్వారా ధన, వస్తు లాభాలు పొందుతారు. క్రయ, విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## అవినీతి ఆరోపణలున్న అధికారులకు ప్రాధాన్యత లేనిపోస్టులు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ల్యాండ్ రెవెన్యూ విభాగం(రాష్ట్ర భూ పరిపాలనశాఖ) కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు అధికారులపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వారిని అంతగా ప్రాధాన్యత లేని పోస్టుల్లోకి మార్చారు. విజిలెన్స్ విభాగం పర్యవేక్షణ అధికారి సీహెచ్ కృష్ణమూర్తి (అడిషనల్ అసిస్టెంట్ కమిషనర్) కి ఎలినేషన్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు. ఈయన కొద్దికాలం కిందట వరకు కీలక ఉద్యోగ సంఘం నేతగానూ వ్యవహరించారు. సర్వీసెస్ విభాగంలో ఏపీసీ హోదాలో పనిచేసే డి.రమాదేవిని.. కేఆర్ఆర్సీ విభాగానికి బదిలేచేశారు. ఉద్యోగుల సర్వీసు వ్యవహారాల్లో ఈ రెండు సెక్షన్లు కీలకం. డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు, ఎన్నికల సమయంలో జిల్లాల వారీగా ఎమ్మార్వోలకు పోస్టింగ్, విధుల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన రెవెన్యే సిబ్బంది, అధికారులకు క్రమశిక్షణ చర్యలు తగ్గించేలా..అసలు లేకుండా చేసేలా..ఈ రెండు సెక్షన్ల అధికారులు సహకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ముడుపులు ఇచ్చినవారికి క్రమశిక్షణ చర్యల్లో మినహాయింపులు లభించాయని సహచర ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వానికి ఫిర్యాదుచేశారు. డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతి కల్పించేందుకు ఎన్నికల సమయంలో హడావుడిగా స్క్రీనింగ్ కమిటీకి ప్రతిపాదనలు పంపే విషయంలో సీనియర్ అధికారులు తీసుకున్న చర్యలు వివాస్పదమయ్యాయి. మరోవంక ఈ కార్యాలయంలోనే అడిషనల్ అసిస్టెంట్ కమిషనర్గా ఉన్న సీహెచ్ శారదకు విజిలెన్స్, ఎం.వి.రమణకు సర్వీసెస్ విభాగ బాధ్యతులు అప్పగిస్తూ భూ పరిపాలనశాఖ ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. సీనియర్ అధికారులైన..మహాలక్ష్మి, జగన్నాధరావు, దుర్గాప్రసాద్ల స్థానాలు కూడా మారాయి.

## వైద్య కళాశాలల్లో 29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య విద్యా డైరక్టరేట్ (డిఎమ్ఇ)ఆధ్వర్యంలో వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న 29 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు సభ్య కార్యదర్శి ఎం.శీనివాసరావు నేడొక ప్రకటనలో తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన డైరక్టర్ మరియు లేటరల్ ఎంట్రీ ద్వారా ఈ పోస్టుల్ని భర్తీ చేయనున్నట్టు ఆయన తెలిపారు.

ఫేజ్-2 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలలో బ్రాగ్ స్పెషాలటీలలో ఈ పోస్టుల్ని భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఈ పోస్టులకు సంబంధించిన అర్హతా ప్రమాణాలు, సవివరమైన మార్గదర్శకాలు హెచ్టిటిపిఎస్://డిఎమ్ఇ.ఎపి.ఎన్ఐసి.ఇన్ మరియు హెచ్టిటిపిఎస్://ఎపిఎమ్ఎస్ఆర్బి.ఎపి.జివోవి.ఇన్/ఎమ్ఎస్ఆర్బి/ వెబ్సైట్ లలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఆసక్తికలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తుల్నీ ఆన్ లైన్లో ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ లోగా సమర్పిం చాలని ఆయన సూచించారు. ఏపీలో నూతనంగా ఈ విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి వచ్చిన అయిదు వైద్యకళాశాలలు.
అనుబంధ ఆస్ప త్రుల్లో పూర్తి స్థాయిలో పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఇప్పటికే పలు పోస్టులు భర్తీచేసింది. మరి కొన్నిపోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంది. తాజా ఖాళీగా ఉన్న 29 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తోంది.





## రోడ్డుపైనే బాలుడికి సిపిఆర్ చేసి, ప్రాణాలు కాపాడిన వైద్యురాలు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఓ వైద్యురాలు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ బాలుని నిండు ప్రాణాన్ని కాపాడింది. ఆమె ప్రతిభను, సేవను రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆ వైద్యురాలి పేరే డాక్టర్ నన్నపనేని రవళి. విజయవాడ అయ్యప్ప నగర్కు చెందిన ఆరేళ్ల బాలుడు సాయి(6) ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోవడంతో.. తల్లిదండ్రులు ఏడుస్తూ పిల్లాడిని భుజంపై పెట్టుకుని ఆసుపత్రికి వెళ్లేందుకు పరుగులు పెడుతున్నారు. మెడ్సీ ఆసుపత్రిలో ప్రసూతి వైద్య నిపుణురాలైన నన్నపనేని రవళి అదే సమయంలో అటుగా వస్తూ, వారిని గమనించారు. ఏమైందని ఆమె అడగటంతో తల్లిదండ్రులు విషయం చెప్పారు. ఉలుకూ పలుకూ లేకుండా ఉండటంతో రోడ్డు మీదే చిన్నారికి సీపీఆర్ అందించారు. వృత్తి ధర్మం పై అత్యంత బాధ్యతను కలిగిన వైద్యురాలి కృషి ఫలించడంతో ఆ బాలుడు మళ్లీ ఊపిరి తీసుకున్నాడు. విజయవాడలో చోటుచేసుకున్న ఈ ఆసక్తికర ఘటన ఆలస్యంగా వీడియో రూపంలో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. వైద్యురాలిగా మంచి బీజీగా ఉండే రవళి, బాలుని పరిస్థితిని గమనించి తన కెందుకులే అనుకోకుండా తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తించింది. బాలుడిని పరీక్షించి అక్కడే రోడ్డుపైనే పడుకోబెట్టమని చెప్పారు. అనంతరం కార్డియో పల్మోనరీ రిససిటేషన్(సీపీఆర్) చేయడం ప్రారంభించారు. ఒకవైపు డాక్టర్ రవళి బాలుడి ఛాతిపై చేతితో ఒత్తుతూ..అక్కడున్న మరో వ్యక్తిని నోటితో గాలి ఊదమని సూచించారు. దాదాపు ఏడు నిమిషాటు ఈ ప్రక్రియ సాగింది. బాలుడి స్పృహలోకి వచ్చాడు. వెంటనే బాలుడిని దగ్గరలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి ద్విచక్రవాహనంపై తీసుకెళ్లారు. ఆసుపత్రికి వేళ్లే మార్గంలోనూ బాలుడికి శ్వాస సరిగ్గా అందేలా.. తలను కొద్దిగా కిందకి ఉంచి పడుకోబెట్టి తీసుకెళ్లమని సూచించారు. ఆసుపత్రికి వెళ్లిన తర్వాత చికిత్స ఆరంభించగా పూర్తిగా కోలుకున్నాడు. 24గంటలు పరీక్షించి
అనంతరం సీటీ స్కాన్ చేస్తే ఎలాంటి సమస్య లేదని గుర్తించి ఇంటికి పంపించారు. బాలుడి ప్రాణాలు కాపాడిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్గా మారింది. ఆ వైద్యురాలిని అందరూ మెచ్చుకుంటున్నారు.

మరో విషయం గుండెపరంగా తగిన చలనం లేని స్థితిలో ఇచ్చే సీపీఆర్ చికిత్స ప్రతి ఒక్కరు నేర్చుకోవచ్చు, వైద్యరంగానికే కాకుండా యువతీ, యువకులకు ప్రభుత్వం సీపీఆర్పై ఉచితంగా చికిత్సను అందించి ధృవీకరణ పత్రం ఇస్తుంది.

## దుర్గమ్మ సేవలో నగర సిపి రామకృష్ణ

**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం విజయవాడ సిపి పిహెచ్డి రామకృష్ణ దంపతులు దర్శించుకునా న్నరు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మె మంటోలను అధికారులందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన గుంటూరుకు చెందిన ఒంటెద్దు ఓబుళరెడ్డి, ఆయన కుటుంబసభ్యులు రు.1,00,000ల విరాళాన్ని శుక్రవారం ఆలయ అధికారులకు అందించారు. అలాగే విజయవాడకు చెందిన వై బాలకృష్ణ, ఆయన కుటుంబసభ్యులు రు.1,00,116ల విరాళాన్ని అధికారులకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను శుక్రవారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. వారికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.



విజయవాడ సిపి పిహెచ్డి రామకృష్ణ దంపతులకు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న ఇఓ

## తెలుగు రాష్ట్రాల నుంచి హజ్ యాత్రకు 11,809 మంది యాత్రికులు

**గుంతకల్లు రైల్వే, మే 17 ప్రభాతవార్త** రానున్న జూన్ మాసంలో జరుగనున్న హజ్-1445 యాత్రకై తెలుగు రాష్ట్రాల నుంచి సౌదీ అరేబియాకు మొత్తం 11,809 మంది యాత్రికులు వెళ్తున్న కేంద్ర హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. జూన్ 13 నుంచి 17 వరకు జరిగే హజ్ యాత్రకు హైదరాబాద్లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మదీనాకు ఈ నెల 08 నుంచి శుక్రవారం వరకు మొత్తం 22 విమానాలలో 2,648 మంది యాత్రికేలు హజ్యాత్రకు బయల్దేరి వెళ్లారు. అలాగే ఈ నెల 18న రెండు విమానాలలో 568 మంది, ఈ నెల 21న 279 మంది, ఈ నెల 22న రెండు విమానాలలో 578 మంది, ఈ నెల 23న మూడు విమానాలలో 857 మంది, ఈ నెల 24న, ఒక విమాన సర్వీసులో 289 మంది, ఈ నెల 25న, రెండు విమానాలలో 578 మంది యాత్రికులు కలిపి మొత్తం 38 విమాన సర్వీసులలో పదివేల తొమ్మిది వందల అరవై నాలుగు మంది యాత్రికులు హైదరాబాద్ నుంచి మదీనాకు వెళ్తుండగా, ఆంధ్రప్రదేశ్లోని గన్నావరం విమానాశ్రయం నుంచి జెద్దా పట్టణానికి ఈ నెల 27, 28 తేదీల్లో ప్రతి ఒక్కొక్క విమాన సర్వీసులో 322 చొప్పున మొత్తం 644 మంది, ఈ నెల 29న చివరి సర్వీసులో మరో 201 మంది కలిపి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 41 విమాన సర్వీసులలో 11,809 మంది యాత్రికులు రానున్న జూన్లో జరుగనున్న హజ్ యాత్రలో పాల్గొననున్నారు. వీరు కాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా కూడా మరికొంత మంది యాత్రికులు హజ్యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం.

## ఒఎన్జిసి పైప్లైన్తో గ్రామంలో ఉద్రిక్తత

### ప్రతిఘటించిన రైతులు, రంగంలోకి దిగిన నాయకర్



ఓఎన్జిసి అధికారులతో మాట్లాడుతున్న నాయకర్

**ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం రుస్తుంబాద గ్రామంలో ఓఎన్జిసి పైప్లైన్ పనులను తిరిగి మొదలుపెట్టడంతో గ్రామంలోని రైతులు ప్రతిఘటించారు. శుక్రవారం గ్రామంలో పైప్లైన్ నిర్మాణం నిమిత్తం గొట్టాలను సిద్ధంచేసారు. ప్రొక్లైనర్తో లైన్ తవ్వే పనులు ప్రారంభించారు దీంతో గ్రామంలోని రైతులు జనసేన రాష్ట్ర నాయకులు బొమ్మిడి నాయకర్ గ్రామ,నియోజకవర్గ జనసేన నాయకులు కలిసి ఓఎన్జిసి అధికారులతో మాట్లాడారు. గ్రామాల్లోని నివాసాల మధ్యనుంచి గ్యాస్ పైప్లైన్ వెళ్ళడం అత్యంత ప్రమాదకరమని గతంలో పలు గ్రామాలు బుగ్గై ప్రాణనష్టం కూడా జరిగిందని నాయకర్ ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు పునరాలోచన చేయాలని పనులు ఆపాలని కోరారు. జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్య తీసుకువెళ్ళడం జరిగిందని ఆయన రైతులతో మాట్లాడరన్నారు. పైప్లైన్ నిర్మాణం వల్ల గ్రామానికి రక్షణ వుండదన్నారు. ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర, పులి భుజంగరావు, యడ్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు కాగా గ్రామంలో జరిగిన అరెస్టులను సిపిఎం నాయకులు ఖడించారు. రైతులకు నష్టపరిహారం చెల్లించాక పైప్లైన్ పనులు చేపట్టాలని పోలిస్ బందోబస్తుతో పనులు చేయటం ఓఎన్జిసి అధికారులకు తగదన్నారు.

## ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్కు చెక్

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు

**సచివాలయం. మే 17. ప్రభాతవార్త.** ప్రజలలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపొందించి వారిలో హైపర్టెన్షన్ (రక్తపోటు) నివారణకు కృషి చేస్తాం అని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖాధిపతులు, అధికారులు, వైద్య నిపుణులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు ప్రతిజ్ఞ చేయించారు. వరల్డ్ హైపర్ టెన్షన్ డే సందర్భంగా మంగళగిరి ఎపిఐఐసి భవనంలోని 6వ ఫ్లోర్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అలవాట్లతో హైపర్టెన్షన్ (రక్తపోటు) కు చెక్ పెట్టవచ్చునని స్పష్టం చేశారు. రక్తపోటు నివారణకు అవసరమైన, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకునేందుకు అందుబాటులో ఉన్న ప్రతి వేదికనూ ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

పండ్లు, కాయగూరలు, ముడిధాన్యాలు, ఉప్పు తక్కువగా ఉండే ఆహార పదార్థాలు వినియోగంతో పాటు క్రమం తప్ప కుండా శారీరక వ్యాయామాలు కొనసాగేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం అన్నారు. ప్రజలలో రక్తపోటును నివారించి వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు పునరంకితమవుతాం అనే ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం వ్యాధులపై రూపొందించిన ఫ్లిఫ్ చార్టులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్, డిఎంఇ డాక్టర్.నరసింహ, డిహెచ్ డాక్టర్.పద్మావతి, ఏడి డాక్టర్.

అనిల్ కుమార్, ఎన్హెచ్ఎం ఎస్పీఎం డాక్టర్. దుంపల వెంకటరవికిరణ్, ఎన్సీడీ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ శ్యామల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## భోళాశంకరునికి రుద్రాభిషేకాలు, దేవేరికి పసిడి పుష్పాల అభిషేకం

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త** భోళాశంకరుడు విభూదీశుడు. ఆయనకు పాములు, కపాలాలే అలంకారాలు. కానీ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో దేవతలే కాదు ఆలయమంతా బంగారు మయమే. ముఖ్యంగా 2016-2018లో ధర్మకర్తల మండలి చైర్మెన్గా పోతుగుంట గురవయ్యానాయుడు సారథ్యంలో దాతలు ముందుకు వచ్చి ఉత్సవ వాహనాలను బంగారువి తయారు చేయించారు. ఆలయంలోని రాతి స్థంభాలకు బంగారు మయం చేసారు. ధ్వజస్థంభాన్ని బంగారు తాపటం చేయించారు. అలాగే 'పరమేశ్వరుని సతి పార్వతి దేవికి' ప్రతి శుక్రవారం బంగారుపుష్పాలతో అభిషేకించటమే కాకుండా, బంగారు చీరతో అలంకరించటం ఆనవాయితిగా వస్తుంది.

**నిత్యోత్సవం కమనీయం:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో



ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతన కల్గుతుంది.

ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు.

ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

## స్ట్రాంగ్ రూమ్ సందర్శించిన పిఠాపురం ఆర్వో

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 17, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి శుక్రవారం జేఎనీ టియూలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెం ట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన ఈవీఎంలు ఇతర ఎన్నికల సామాగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును సందర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూముకు వెళ్లి అక్కడి భద్రతా ఏర్పాట్లను ఆయన



# తిరుమల సమాచారం

## గజవాహనంపై కల్యాణవేదికకు మలయప్ప

### - శాస్త్రోక్తంగా పద్మావతిపరిణయోత్సవాలు ఆరంభం



**తిరుమల,మే 17 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ నిర్వహిస్తున్నారు. మూడురోజులుపాటుజరిగే ఈ పరిణయోత్సవాల్లో తొలిరోజు శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి శ్రీదేవిభూదేవులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు వేంచేశారు. నారాయణగిరి ఉద్యానవనాల్లోని కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు ఎంతో కన్నులపండువగా వీక్షించి ముగ్దులయ్యారు. అన్నమాచార్యకళాకారులు భక్తిని పెంచేలా కీర్తనలు ఆలపించారు. తొలిరోజు వేడుక ముగియడంతో అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో ముగిసింది. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాధం, డిప్యూటీ ఇఒలు గుణభూషణరెడ్డి, భాస్కర్, శ్వేత సంచాలకుడు సుబ్రమణ్యంరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి మంచిరోజులు రావాలి

### - సిఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయాలని మొక్కుకున్నా

### - ఎంపి, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామరాజు

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్కు మంచి రోజులు రావాలని, ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఎ కూటమి విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఎంపి, ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణమరాజు తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల వెంకన్న సన్నిధిలో అబద్దాలు మాట్లాడనని ,ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 125నుండి 150 సీట్లలో కూటమి గెలుస్తుందన్నారు. వైసిపి 25నుండి 40సీట్లకు పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. జగన్మాట నిజమవుతుందో లేక తనమాట నిజమవుతుందో జూన్ 4వతేదీ తెలుస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు పడిన ఇబ్బందులు, రాబంధుల్లా దోపిడీ ,ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోవడం తదితర వాటిని ప్రజలు గుర్తుపెట్టుకుని ఓటేశారని రఘురామకృష్ణంరాజు వెల్లడించారు. అంతా మంచి జరగాలని, రాష్ట్రప్రజలకు కష్టాలు తొలగిపోవాలని ,మంచి ప్రభుత్వం ఏర్పాటుకావాలని ప్రార్ధించినట్లు చెప్పారు. ఉండి ఎమ్మెల్యేగా టిడిపి తరపున పోటీచేసిన రఘురామకృష్ణంరాజు ఎన్నికల అనంతరం శుక్రవారం వేకువజామున తిరుమలకు చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## మొదటిఘాట్లో మినీవ్యాన్ బోల్తా

### - తమిళనాడు భక్తులకు గాయాలు



**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడుకు చెందిన ఓ భక్తబృందం శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని, వేంకటేశ్వం స్వామిని దర్శించుకున్నారు. తిరుగుప్రయాణంలో మధ్యాహ్నం తిరుపతికి వెళుతుండగా భక్తబృందం ప్రయాణిస్తున్న మినీవ్యాన్ మొదటిఘాట్లో మాల్వాడిగుండం వద్ద అదుపుతప్పి పక్కనే కాల్వలోకి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో వ్యాన్లో ప్రయాణిస్తున్న తమిళభక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని క్షతగాత్రులను స్విమ్స్కు తరలించారు. చివరమలుపువద్ద వ్యాన్డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. అలాగే తిరుమల ఘాట్లో కారు అదుపుతప్పి లోయలోకి వెళ్ళింది. లోయలోపడటంతో వేలూరుభక్తులకు గాయాలయ్యాయి.

## సేవలందించని ప్రభుత్వ పిజి వైద్యులపై క్రమశిక్షణా చర్యలు

### ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

### జూన్ 15లోగా స్పందించకపోతే శాఖా పరమైన చర్యలు

**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్ సర్వీస్ కోటా కింద పీజీ కోర్స్లు పూర్తి చేసిన ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదేళ్లపాటు ప్రభుత్వ ఆస్పత్రులలో సేవలు అందించాల్సి ఉండగా కొంతమంది ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించారని ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్ సర్వీస్ వైద్యులు పీజీ కోర్స్లలో చేరే సమయంలో ప్రభేత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఐదేళ్లపాటు ప్రభుత్వానికి సేవలందించాల్సి ఉందని ఆమె వివరించారు. ఈ షరతును అమలు చేయడంలో విఫలమైతే వారు రూ.20 లక్షలతో పాటు ప్రభుత్వం చెల్లించిన జీత భత్యాలను తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వైద్యులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ వారి నుండి ఎటువంటి స్పందనా లేదని తెలిపారు. నోటీసులందుకున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్ను జూన్ 15వ తేదీలోగా స్పందించని ఎడల వారిపై అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చట్టపరమైన,

శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని ఆమె స్పష్టం చేశారు. ఎవరెవరికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్న వారి వివరాల్ని డిఎమ్.ఎపి.ఎన్ఐసి. ఇన్,సిఎఫ్ డబ్ల్యూ. ఎపి. ఎన్ఐసి,ఇన్, హెచ్ఎమ్ ఎఫ్ డబ్ల్యూ. ఎపి.జివోవి.ఇన్ వెబ్ సైట్లలో అందు బాటులో ఉంచామని ఆమె వివరించారు.

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

- స్వామి వివేకానంద

# కల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులెవరు?

ధర్మా ధర్మాలు తెలియవని కాదు. మొదటిది వంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకులు అనుసరిస్తున్న వైఖరి. ప్రజా సంక్షేమం అని పదే పదే చెప్పుకునే పెద్దలకు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాల గురించి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఈ కల్తీ కారణంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు, అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించిపోతున్నారు. ఇలా ఎందుకో ఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారని విమర్శలు ఏనాటి నుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా అంతటా విస్తరిస్తున్నది. తినే పప్పులో కల్తీ, నూనెల్లో కల్తీ, కారంలో కల్తీ చివరకు ప్రాణాపాయ స్థితి నుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అదే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రాను రాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. మరోపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలను అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి లక్షల సంఖ్యలో దేశవ్యాప్తంగా అధికారులను నియమించారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవ డానికి, తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యంతో ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. పోని ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదీ లేదు. ఇందులో రహస్యం లేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవలసిన పని అంతకంటే లేదు. కల్తీ అమ్మకాలు రహస్యంగా జరగడం లేదు. ఇందులో దొంగచాటు అసలే లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో కూడా జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అనితేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ జరుగుతున్నది. పరిశుభ్రమైన ఆహారం ప్రజలందరికి అందేలా చూడడం పాలకుల బాధ్యత. మారిన కాలమాన పరిస్థితుల్లో ప్రజల జీవన శైలి ఆహారపు అలవాట్లు మారిపోతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండడంతో వ్యాపారాల్లో పోటీ తీవ్రమవుతుంది. ఆ పోటీని తట్టుకునేందుకు కొందరు కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులు విక్రయిస్తున్నారు. మరోకపక్క సిద్ధం చేసిన ఆహారం వైపు మొగ్గు చూపడం ఇటీవల ఎక్కువైపోయింది. వారిని ఆకర్షించేందుకు దుకాణాదారులు తినుబండారాలు, ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనికాలు, రంగులు కలుపుతున్నారు. ఇలాంటి వాటిని ఆహారంగా తీసుకోవడం వల్ల దేశవ్యాప్తంగా పదికోట్ల మందికిపైగా రకరకాల వ్యాధులకు గురవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల వెల్లడించింది. ఇదే పరిస్థితి కొనసాగితే మరో ఆరేళ్ల నాటికి ఈ సంఖ్య పదిహేను కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ కల్తీ విశ్వరూపం చూపిస్తున్నది. ప్రతి పది మందిలో ఒకరు కలుషిత ఆహారం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ కారణంగానే యేటా నాలుగున్నర లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. కల్తీ ప్రధానంగా ఐదేళ్లలోపు చిన్నారులపై ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. కలుషిత కల్తీ ఆహారం వల్ల అతిసారం, కేన్సర్, గుండె, కిడ్నీ తదితర రెండువందల రకాలకు పైగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యరంగ నిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తున్నారు. తాజాగా వ్యవసాయరంగాన్ని కూడా ఈ కల్తీ అతలాకుతలం చేస్తున్నది. ముఖ్యంగా ఎరువులు, క్రిమిసంహారక మందులలో కల్తీ పెరగడంతో వ్యవసా యోత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాక ఆరోగ్యాల ను కూడా హరించి వేస్తున్నాయి. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరులు నిత్యం వాడే కాఫీ పొడిలో కూడా కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా యేటా ఈ కాఫీ, టీ పొడి దాదాపు నలభై కోట్లకుపైగా వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు కోట్లకుపైగా వినియోగిస్తున్నట్లు అంచనా. ఇందులో కూడా భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యంపై కాటువేస్తున్నది. దేశంలో విలయతాండవం చేస్తున్న ఈ కల్తీని నియంత్రించేందుకు, నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారు. దేశప్రజలకు సురక్షితమైన ఆహారం అందించినప్పుడే ఉత్పాదకత పెరుగుతుంది. ప్రజలపైన, ప్రభుత్వంపైన వైద్యఖర్చుల భారం తగ్గుతుంది.

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డార్విన్

# ప్రజావాక్కు



### ఓటరుకు మళ్లీ మామూలే!

ఓటర్లు ఇంతవరకు ముసిముసి నవ్వులతో మురిసిపోయే వారు. అసామాన్య నాయకులు సామాన్య అసామాన్య ఓటర్లకు ఇచ్చిన విలువను మరువలేనిది. కూలికోసం మనిషిని చూద్దామని సెంటరుకెళ్తేఎన్నికలు పూర్తయేంతవరకు మీకు పని చేసేవారెవరూ దొరకరని అక్కడున్న ఒక పెద్దాయన చెప్పినమాట. ఎందుకలా అంటే ఎందుకంటారేంటి ఎవరి పార్టీ అయినా పర్వాలేదు పిలిచి వారి జెండాపట్టి ఆ క్షణానికి వారితో తిరగడం వల్ల ఆ రోజుకు కావలసిన బిర్యాని ప్యాకెట్, మందుబాటిల్స్, సరిపడా కూలీ అందుతాయి. అంతేకాదు పెద్దల వద్ద కావలసినంత గౌరవంతో రారాజులా కనిపిస్తాడు. అటువంటిది ఎలా వస్తారు అని ఆయన సమాధానం. ఎల్లప్పుడూ ఇలా ఎన్నికలు జరిగితే మేమెల్లప్పుడూ రారాజులమే ఇదివారి సమాధానం. మళ్లీ ఐదుసంవత్సరాలకే. అంటూ రోజూ పనికోసం మామూలుగా వెతుకుతూ బతకడమేనన్నారు.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

వ్యాధుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనే ఉంది. గత దశాబ్ద కాలంలో 30శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. అత్యధికంగా మందులు వాడే దేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం.

- ఎం. రాజేష్, వరంగల్ జిల్లా

### మత్తులో యువత

మాదకద్రవ్యాలు అతిపెద్దసమస్యగా పరిణమించాయి. మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడంతో యువత జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగాఅనారోగ్యానికి గురవుతున్నారు. జీవచ్ఛవల్లా జీవిస్తున్నారు. రోజుల తరబడి మత్తులోముంచెత్తే ఈ మహమ్మారి యువతను లక్ష్యంగా చేసుకుంటుంది.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### వడ్లకు బోనస్ వర్తింపచేయాలి

రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. కళ్లాల్లోని వడ్లు తడుస్తూ ఉన్నాయి. అన్నిరకాల వడ్లకు బోనస్ వర్తింపచేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. గురువారం కురిసిన అకాల వర్షానికిధాన్యం తడిసి ముద్దయింది. రానున్న ఐదురోజులు భారీ వర్షాలుంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరిస్తున్నది. అందువల్ల రైతులుమరింత నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్రంలో పండించే ధాన్యంలో 20 శాతం మాత్రమే సన్నబియ్యం పండించే రైతులు, 80శాతం దొడ్డు బియ్యం పండించే రైతులు ఉన్నారు. వాళ్ల అత్యధికులు సన్న, చిన్నకారు రైతులే. కాంగ్రెస్ పార్టీ తనఎన్నికల ప్రణాళికలో క్వింటాల్ వడ్లకు రూ.500బోనస్ చెల్లిస్తామంటూ వాగ్దానంచేసింది. ఇప్పుడు సన్నబియ్యం పండించే రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుందనే వార్తలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఫిషింగ్ హబ్‌లు ఏర్పాటు చేయాలి

వృద్ధి అంటే ఉపాధితో కూడినది అయి ఉండాలి. ఉపాధి లేని వృద్ధి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. అయితే ఉపాధి కొనసాగించేలా ఉండాలి. అంతే కాని పరిణామంలో కాదు. దేశం అరవై కోట్ల యువతతో ఉన్నప్పుడు వారిని సరైన దారిలో వినియోగించుకుంటేనే దేశం నిజమైన వృద్ధిని సాధిస్తుంది. దేశంలో ప్రభుత్వం స్కిల్ ఇండియా లాంటి స్కీంలను ఎక్కువ పరిణామంలో అమలు చేయాలి. ఈశాన్య రాష్ట్రాలకు అమలు చేసిన వైబ్రెంట్ గ్రామాల కార్యక్రమం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలకు కూడా అమలు చేయాలి. దక్షిణాది రాష్ట్రాలలో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను చేనేత హబ్‌లుగా తీర్చిదిద్దాలి. ఆంధ్రప్రదేశ్, కేరళ లాంటి రాష్ట్రాలను ఫిషింగ్ హబ్‌లుగా తీర్చిదిద్దాలి. డ్రైపోర్టులు స్థాపనకు అవకాశాలు పుష్కలంగా ఉన్న నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేయాలి.

-భారత అవినాష్, జనగామ

### మామిడి రైతులను ఆదుకోవాలి

రాష్ట్రంలో పడుతున్న అకాలవర్షాలకు మామిడి రైతులు నష్టపోతున్నారు. ఈ యేడాది సరైన దిగుబడి లేక పెట్టుబడి ఖర్చులు కూడా వెళ్లడం లేదని రైతులు వాపోతున్నారు. దానికితోడు గాలివానలకు మామిడికాయలు సగంరాలిపోతున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఏ ఓటు ఏదరికో.. తెగని టెన్షన్

**సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తమపార్టీకే విజయం అని ఎవరికి వారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాది రూపాయల పందెలు పెడుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

టెన్షన్, టెన్షన్ అందులో మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఒకటి, రెండు రోజులు కాదు. ఏకంగా మూడు వారాలకు పైగా టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించేవారికే తెలుసు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికలు మొదటి, రెండు, మూడు దశల్లో అయితే ఇంకా ఎక్కువ కాలం టెన్షన్ పడాల్సి వస్తుంది. భారతదేశమంతా ఎన్నికలు ఒక ఎత్తైతే తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. సోమవారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుంచి కొందరు రాజకీయ నాయకులు పడిన, పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా, పుణ్యతీర్థాలకు వెళ్తున్నా, మనసును మరల్చేందుకు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. విదేశాలకు పోయినా, మనిషి అక్కడ ఉన్నా మనసు మాత్రం ఇక్కడే ఈవిఎంల చుట్టే తిరుగుతుంటుంది. సోమవారం రాత్రి నుంచి లెక్కల మీద లెక్కలు, అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూ ఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం గెలుపు తమదే అన్నట్లు తాత్కాలికంగా సంతృప్తి చెందడం, మరు క్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు, తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపై కూడా సందేహం. ఏది నమ్మాలో, ఏది నమ్మకూడదో తెలియని అయోమయ పరిస్థితి. ఇక సెల్‌ఫోన్లకు విరామం లేకుండా పోతున్నది. అభిమానులకు, కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, మండలాలవారీగా బూత్‌ల వారీగా, ఓట్ల వివరాలు సేకరించడం, అందులో తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో గుచ్చి గుచ్చి అడిగి సేకరించడం, అడిగిందే అడగడం వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం, మళ్లీ అంతలోనే అనుమానం ప్రత్యర్థి పార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, కౌంటింగ్‌కు రోజులు దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ పెరిగిపోతున్నది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు పార్టీ నేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఇప్పుడు రాజకీయాల పట్ల ప్రజల్లో కూడా కొంత ఆసక్తి పెరిగింది. ఓటింగ్ సరళిని చూస్తే అది గమనించవచ్చు. తెలంగాణలో పదిహేడు లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగడంతో ఆస్థాయిలో టెన్షన్‌లేదని చెపొచ్చు. కానీ పోటీలో ఉన్న మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు తమకు డబుల్ నెంబర్ సీట్లు వస్తాయని చెప్పుకొంటున్నారు. ఎవరి లెక్కలు వారివి. ప్రజల్లో మాత్రం చర్చ అంతా రాజకీయాల చుట్టే తిరుగుతున్నది. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదిలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావు లేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. ఫలానా పార్టీ గెలవ లేదని చెప్తే అలా ఎందుకని లెక్కలు వేసి వాదనలు వినిపించి ఏదో వెయ్యి, రెండువేల ఓట్ల మెజార్టీతో గెలవదా? గెలుస్తారనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు పత్రికావిలేకరులు, కేంద్ర, రాష్ట్ర నిఘా విభాగం అధికారులు, ఎవరికి తోచిన విధంగా అంచనాలు వేసి జనం మీదకు వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండడంతో అంచనాలకు కూడా అదుపు లేకుండాపోతున్నది. ఇవి చాలదన్నట్లు ఎవరికి వారు సొంత సర్వేలు చేయించుకుని లెక్కలు వేసుకొని సంతృప్తి చెందుతున్నారు. మరికొన్ని ఏజెన్సీలు సర్వేలుచేసి అంచనాలు ఆయా పార్టీలకు అందిస్తున్నాయి. బహిరంగంగా ప్రకటించడానికి ఎన్నికల కమిషన్ నిబంధనలు అంగీకరించకపోవడంతో బయటకు వెల్లడించలేకపోతున్నాయి. కానీ వారివారి సర్వేలు ఆయా పార్టీలకు అందిస్తున్నారు. కొన్ని సర్వేలు అయితే రోజుకొక తీరుగా మారిపోతున్నాయి. ఇక ఈ సర్వేల ఆధారంగా రాజకీయ నేతలు తాము అధికారంలోకి వచ్చినట్లే భావించి ప్రమాణస్వీకార

## ఒక్క మాట

కార్యక్రమాలకు కూడా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బాధ్యత గల పదవుల్లో ఉన్న నేతలు సైతం ఈ సర్వేల ఆధారంగా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తాము అధికారంలోకి కచ్చితంగా రాబోతున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరకు ఉంటాయో చెప్పలేం. అంతెందుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠం అధిష్టిస్తారని ఒక సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేల అంచనాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత, ప్రాముఖ్యత లభించింది. కొన్ని ఎన్నికలు పోలింగ్ తర్వాత ఆయన సర్వేల కోసం ఎదురుచూసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్న మాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాల్లో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవానికి దగ్గరై ఉండొచ్చు. రకరకాల సర్వేలు వెల్లడయినప్పుడు ఏదోఒక సర్వేనిజం కాకతప్పదు. ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి వైఎస్సార్‌సిపి మధ్య తీవ్ర పోటీ జరుగుతున్నది. అటు కూటమికానీ, ఇటు వైఎస్సార్‌సిపి పార్టీ కానీ రెండింటిలోనే ఎవరో ఒకరు గెలుస్తారు. అధికార పీఠాన్ని అధిష్టిస్తారు. కొన్ని సర్వేలు కూటమికి అనుకూలంగా ఉంటే మరికొన్ని సర్వేలు వైఎస్సార్‌సిపికి అనుకూలంగా ఉన్నాయి. ఏదో ఒకటి కచ్చితంగా నిజం కాకతప్పదు. ఇలా కరెక్ట్ అయిన వారు తమ సర్వేలు వాస్తవమని పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతున్న తుంతు ఇది. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగ్‌లు పెట్టినా తండోపతండాలుగా వచ్చారు. ఎవరు అడిగినా మీకే మా ఓటు అన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకు ఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీసి అడిగి పుచ్చుకున్నారు. ఎక్కువ, తక్కువ అనే కానీ అన్ని పార్టీల వద్ద డబ్బులు డిమాండ్ చేసి తీసుకొన్నారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలున్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తున డబ్బు వెదజల్లారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా వేలాది లీటర్ల మద్యం పారించినా మరొకపక్క తమకు అంతోఇంతో ఓటు బ్యాంకు ఉందని చెప్పుకున్నా కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం లేదు. మళ్లీ అనేక అనుమానాలు వారిలో రేకెత్తిస్తున్నాయి. ఇచ్చిన డబ్బులు ఓటర్లకు చేరిందా? మధ్యలో వాళ్లు భోంచేశారా? ఒకవేళ చేరినా డబ్బు తీసుకున్నవారు మనకే ఓటు వేశారా? ప్రత్యర్థుల దగ్గర కూడా డబ్బులు తీసుకున్నారనే వార్తలు అన్ని పార్టీలను కలవరపరుస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో డబ్బులు ఇచ్చిన వారి డిమాండ్ మేరకు మీకే ఓటు వేస్తామని ప్రమాణాలు చేశారు. ఇలా అన్నిపార్టీల నుండి డబ్బులు తీసుకొని అందరికి ప్రమాణాలు చేయడంతో ఎవరికి ఓటు వేశారో తెలియని పరిస్థితి. అందరూ ఓటర్లు అలా చేశారని చెప్పడంలేదు. కొద్దిశాతం మాత్రమే. సొంత ఖర్చులతో విదేశాల నుండి వచ్చి ఓటు వేసిన వారెందరో ఉన్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న వారు ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న లక్షలాది మంది ఎన్నో వ్యయప్రయాసలు భరించి స్వస్థలాలకు వెళ్లి ఓటువేసి వచ్చారు. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో కులాలవారీగా ఓట్లు చీలిపోయినట్లు చెబుతున్నారు. ఇది పైకి అంతగా కన్పించకపోయినా ఓట్ల రూపంలో డబ్బాల్లో చేరుకున్నట్లు చెబుతున్నారు. గతంలో ఈ కులాభిమానాలు నేతలు అంత రంగాల్లోఉన్నా అంతగా బయటపడనిచ్చేవారు కాదు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. ఏదిఏమైనా పథకాలు, పాపాలు పక్కనబెట్టి కొన్ని ప్రాంతాల్లో కులప్రాతిపదికపైనే ఓటువేసినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశంపెట్టి తమపార్టీకే విజయమని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతినాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. ఇంకొకపక్క ఎక్కడో మనసులో ఇవిఎంలపైన, వాటి భద్రతపైన అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఎన్నికలపై కోట్లాదిరూపాయల పందాలుపెడుతున్నారు. కొందరు క్రికెట్ బుక్కీలు రంగంలో దిగినట్లు చెప్తున్నారు. ఆ బెట్టింగ్‌రాయుళ్లు పడుతున్న టెన్షన్ అంతాఇంత కాదు. ఏదిఏమైనా ఈ టెన్షన్ జూన్ నాలుగోతేదీ వరకు పడాల్సిందే. •

# విద్యుత్‌లో నేటి పొదుపే రేపటికి వెలుగు

మేకిరి దామోదర్

నేటి ఆధునిక టెక్నాలజీ కాలంలో విద్యుత్ అత్యవసరంగా మారింది. విద్యుత్ లేనిది ప్రగతి కుంటుపడి సమాజంలో కారు చీకట్లు కమ్ముకుంటాయి. ఇది నీరు, బొగ్గు, సౌరశక్తిల ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఈ సహజ వనరులు మానవుల మితిమీరిన స్వార్థంతో కరిగిపోతున్నాయి. విద్యుత్ వినియోగం రోజురోజుకు గణనీయంగా పెరిగిపోతోంది. వినియోగదారుల అవసరాల మేరకు ఉత్పత్తి చేయలేకపోతున్నారు. నీరు, బొగ్గు, లభ్యమయ్యే కేంద్రాలైన ప్రాజెక్టుల్లో నీరు, బొగ్గు నిక్షేపాలు నానాటికి తరిగిపోవడం చూస్తున్నాం. పుష్కలంగా లభించే సౌరశక్తితో తయారు చేసే విద్యుత్ ఉత్పత్తి భారం అవుతుంది. ప్రభుత్వాలు విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేకశ్రద్ధ, నిధులు కేటాయించాలి. ఇది రాత్రికిరాత్రి ఉత్పత్తి చేసేదికాదు. కానీ వినియోగం మాత్రం నానాటికీ పెరిగిపోతుంది. అదేవిధంగా ప్రజలు విద్యుత్ వినియోగ డిమాండ్ మేరకు తగ్గట్టుగా ఉత్పత్తి అందని వేళ డబ్బును, నీటిని పొదుపు చేసినట్లే విద్యుత్ విలువ తెలుసుకొని దాన్ని ఎంతో పొదుపుగా వాడుకుంటే అంత మంచిది. లేకపోతే భవిష్యత్తు అంధకారమే. వృధా చేయకపోవడం అంటే ఉత్పత్తి చేయడమే. ప్రభుత్వం సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిసారించాలి. వేసవివేళ మన రాష్ట్రం తోపాటు దేశవ్యాప్తంగా అనూహ్యంగా విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరిగిపోతుంది. కేంద్ర విద్యుత్ మండలి తాజా నివేదిక ప్రకారం రాష్ట్ర విద్యుత్ వినియోగం, డిమాండ్ పెరి గిపోతుంది. ఈ యేడాది మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో ఆరో స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ), గుజరాత్ (12,948 మి.యూ), తమిళనాడు (11,929 మి.యూ), ఉత్తరప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ఎపిలో (7,358 మి.యూ) విద్యుత్ వినియోగమైంది. ఎపితోపాటు



మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందు స్థానంలో ఉంది. ఈ మేరకు విద్యుత్ మండలి (సీఇఏ) తాజా నివేదికలో వెల్లడించింది. తెలంగాణలో రోజువారి విద్యుత్ వినియోగం కూడా నానాటికి అనూహ్యంగా పెరుగుతుంది. ఉదాహరణకు 2023 మే1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మిలియన్ యూనిట్లు అంటే 2024లో అదే రోజు మే1న 222.58మి.యూనిట్లకు పెరిగింది. ఈస్థాయిలో వినియోగంలో ఉన్న పలురాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో నిరంతర నాణ్యమైన విద్యుత్‌సరఫరా అవుతుంది. తెలంగాణలో మాత్రం 9,009 మి.యూనిట్లు అవసరమైతే 100 శాతం సరఫరా అయింది. తెలంగాణలో మార్చి 14న అత్యధికంగా 15,623 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. రాష్ట్రంలో 24గంటల నాణ్యమైన కరెంటు సరఫరా సక్రమంగా జరుగుతుంటేనే వినియోగం బాగా పెరుగుతుంది. ఇలాంటి పరిణామాలలో పొదుపు చాలాఅవసరం. రాష్ట్రంలో సింగరేణి బొగ్గుగనులతో రామగుండం ఎన్టీపిసిలోనే కాకుండా ఇంకా చాలాప్రదేశాలకు ఈ బొగ్గును తీసుకుపోయి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా తయారైన విద్యుత్ దక్షిణ భారతదేశానికంతా వెలుగును పంచుతుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో విద్యుత్‌డిమాండ్, వినియోగం రాష్ట్రాల వారీగా గణాంకాలను కేంద్రం విద్యుత్ మండలి తాజా నివేదిక వెల్లడించింది. ఒక్క రోజు నమోదైన అత్యధిక డిమాండ్ 2.21 లక్షల మెగావాట్లకు పైగా ఉంది. మనదేశంలో అన్నిరకాల విద్యుత్ కేంద్రాలస్థాపిత ఉత్పత్తిసామర్థ్యం దాదాపు 4.42 లక్షల మెగావాట్లు ఉన్నందున కొరతలేకుండా నిరంతర సరఫరాకు అవకాశంఉంది. కానీ ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో అవసరమైనంత విద్యుత్ సరఫరా చేయలేక అప్పుడప్పుడకోతలు విధిస్తున్నారు. గరిష్ట డిమాండ్లో మహారాష్ట్ర (28,735 మెగావాట్లు), గుజరాత్ 21,843 మెగావాట్లు, ఉత్తరప్రదేశ్ (21,243 మెగావాట్లు), తమిళనాడు (19,054), కర్ణాటక (17,220), తొలి ఐదుస్థానాల్లో ఉన్నాయి. దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కన్నా మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులో అత్యధికంగా కరెంటు వినియోగం ఉంది. •

# జీవ వైవిధ్యానికి భద్రత మనిషి చేతుల్లోనే..



ఐ.ప్రసాదరావు

భూమిపై జీవాల మధ్య బేధాన్నే జీవ వైవిధ్యం అంటారు. ఈ రోజు భూమిపై ఉన్న వివిధ జాతుల మధ్య వైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాల పరిణామం. సుమారు 1.75 మిలియన్ జీవరాశులు ఉన్నాయి అని అంచనా. ఈ భూమి మీద జీవరాశులు కాలానుగుణంగా ఏర్పడి, ఒకదానితో ఒకటి ప్రభావమై జీవనం సాగిస్తున్నాయి. మానవ మనుగడకు జీవవైవిధ్యం అత్యంత అవశ్యకం. అతి శీతల ప్రాంతం నుంచి అతి ఉష్ణమండల ప్రాంతాల వరకూ అనేక జీవులు ఏర్పడి మనుగడ సాగిస్తున్నాయి. అయితే మానవుని చర్యల మూలంగా జీవవైవిధ్యం ప్రమాదంలో పడింది. ముఖ్యంగా పారిశ్రామికీకరణ ఆకాశహర్మ్యాల నిర్మాణం, అడవుల నరికివేత (నేడు నల్లమల అడవుల్లో ఎర్రచందనం కోసం, గంధం చెక్కల కోసం, కలప స్మగ్లర్ల వ్యాపారం), గనుల ఖనిజాలు తవ్వకాలు, ప్రాజెక్టుల నిర్మాణాలు, కొండలు గుట్టలు యధేచ్ఛగా తవ్వటం, ఇసుక మాఫియా ముఖ్యంగా ప్రకృతి వనరులు దోపిడీ వలన అనేక జీవరాశులు కనుమరుగవుతున్నాయి. రాజకీయ, పెట్టుబడిదారుల చేతుల్లో ఈ రోజు ప్రకృతి వనరులు ఉంటున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు వారి ఆర్థిక ప్రయోజనాలే ముఖ్యంగా అనేక అంతర్జాతీయ చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. అందుకే 2012లో బ్రెజిల్‌లో రియాడిజనిరో జరిగిన ఎర్త్ సమ్మిట్‌లో జీవవైవిధ్యం కాపాడుకోవడానికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలని, కార్బన్ ఉద్గారాలు తగ్గించాలి అని, ఐ.పి.సి.సి నిబంధనలు పాటించాలి అని తీర్మానం చేశాయి. అయితే ఈ తీర్మానాలను బేఖాతరు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం 2.5 శాతం కీటకాలు నశిస్తున్నాయి అని అంచనా. మనదేశంలో 45 వేల వృక్షజాతులు, 77వేల జంతుజాతులు ఉన్నాయి. వీటిలో 10 శాతం ప్రమాదంలో ఉన్నాయి. ముఖ్యంగా పులులు, సింహాలు కూడా వేళ్లమీద లెక్కించే స్థితికి చేరుకున్నాయి. మన కళ్లముందే పిచ్చుకలు కనుమరుగు అవుతు



న్నాయి. నెట్ వాడకం రేడియేషన్ కారణం చేత అనేక చిన్న చిన్న ప్రాణాలు అంతరించిపోతున్నాయి. కొన్ని రకాల తాబేళ్లు, చేపలను డబ్బుల కోసం మనుగడ లేకుండా చేస్తున్నారు. అలాగే అనేక పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు సముద్రాల్లో విడుదల చేయడం, విపరీతమైన ప్లాస్టిక్ వాడకం, విపరీతమైన మాస్కులు, గ్లౌవ్స్, డిస్పోజబుల్ వస్తువులు అవని అంతా నిండిపోతున్నాయి. పంటల దిగుబడి పెంచే ఉద్దేశ్యంతో విపరీతమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం కూడా వాతావరణం, జీవరాశులు తమ ఉనికిని కోల్పోతున్నాయి. నేటికీ రెండు బిలియన్లపైబడి జనాభా వంట చెరకు ద్వారా ఆహార పదార్థాలు తయారు చేసుకుంటున్నారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజనం పథకం అమలు అవుతున్న మన రాష్ట్రంలో కూడా అనేక పాఠశాలలో గ్యాస్ వాడకుండా, వంట చెరకువాడుట మనముందే ఒక నిదర్శనం. మేధాపాట్కర్ లాంటి పర్యావరణ వేత్తలు చేపట్టిన చిప్కో ఉద్యమం నేటికీ ఆదర్శంగా తీసుకొని చెట్లు, అడవులు నరకకుండా చూడాలి. మడ అడవులు కాపాడుకోవాలి. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు పాటించాలి. మడ అడవులను రక్షించుకోవాలి. గ్లోబల్ అసెస్మెంట్ నివేదిక 2019 ప్రకారం ప్రతీ సంవత్సరం 10 లక్షల జీవరాశులు అంతమవుతున్నాయి. ఎక్కడైతే ప్రకృతి వడిలో నివసిస్తున్న ప్రజలు (గిరిజన, ఆదివాసీలు) ఉన్నారో, అక్కడ జీవవైవిధ్యం బాగుంది అని తెలిపారు. ఉదాహరణకు మన దేశంలో మిజోరం, నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, స్వీడన్ దేశానికి చెందిన బాలిక 'గ్రెటా తంబర్గ్' నినాదాలతో పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల పట్ల యావత్ ప్రపంచం ఆకర్షించబడుతుంది. వాయుకాలుష్యం, జలకాలుష్యం జరిగి జీవ వైవిధ్యం కోల్పోయి, కొత్త జీవులు పుట్టుకతో కొత్తకొత్త అనారోగ్యాలు వస్తున్నాయి. ప్రభుత్వ చట్టాలు, అంతర్జాతీయ సూచనలతో, వన్యప్రాణాలు సంరక్షణ వనమహోత్సవాలతో చెట్లను పెంచడం, ప్రతివ్యక్తి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నైతికతతోమెలగాలి. ప్రస్తుతం తెలంగాణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం జరుగుతుంది. ఇటువంటివి అన్ని చోట్లా అమలు చేయాలి. భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించుటయే జీవ వైవిధ్యం పరమార్థం. 2024 జీవ వైవిధ్య దినోత్సవాన్ని 'బీ పార్ట్ ఆఫ్ ప్లాన్' థీమ్‌తో జరుపుతున్నారు. మనం అందరం జీవవైవిధ్యాన్ని కాపాడటంలో భాగస్వామ్యం అవుదాం. భవిష్యత్తు తరాలకు, సమస్త జీవుల మనుగడకు మంచి బాటలు వేద్దాం. •

# కిచిడీ కూటమికి ఎవరైనా ఓటేస్తారా?

## మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం

## యుపిలో ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, మే 17:** దేశం కోసం పని చేసే ఎన్డీయే, దేశంలో అస్థిరత్వం పెంచే ఇండియా కూటమికి మధ్య పోరు జరుగుతోందని ఈ పోరులో ఎన్డీయే సర్కార్ హ్యాట్రిక్ కొట్టబోతోందని బిజెపి అగ్రనేత, దేశ ప్రధాని నరేంద్ర మోడీ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఇండియాకూటమికి బయటి నుంచి మద్దతు ఇస్తామని మమతాబెనర్జీ చెప్పారు. రాయ్‌బరేలీ ప్రజలు దేశ ప్రధానిని ఎదుర్కొంటారని కొందరు అంటున్నారు. ఇలాంటి కిచిడి కూటమికి ఎవరైనా ఓటేస్తారా? ఓటేసి ఎవరైనా ఓటు వృధా చేసుకుంటారా? ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే వాళ్లకు మోడీని తిట్టడమే పనిగా ఇస్తారు. తిట్టడం కోసం మనం ఎవరినైనా ఎన్నుకుంటామా? అలాంటి వాళ్ల వల్ల మీకు పనులు జరుగుతాయా? మనకు పనులు చేసే వ్యక్తి కావాలి? ఎన్డీయే హ్యాట్రిక్ విజయం తప్పక సాధిస్తుంది. గెలిచాక పేదల కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నాం. 500 ఏళ్ల నిరీక్షణ తర్వాత రామ మందిరం కల సాకారమైంది. ఎందరో బలిదానాలు చేసిన తర్వాత మందిర నిర్మాణం జరిగింది. రామ్‌లల్లాను టెంట్‌కింద చూసి ఎందరో బాధపడ్డారు. మీ ఓటు వల్లే రామ మందిర నిర్మాణం జరిగింది. బలమైన ప్రభుత్వం ఎన్నుకోవడం వల్లే ఇది సాధ్యమైంది అని మోడీ అన్నారు. ఒకవైపు రామ మందిర నిర్మాణం జరుగుతుంటే వాళ్ల కడుపు మండిపోయింది. ఆలయ ప్రారంభోత్సవాన్ని వాళ్లు బహిష్కరించారు. రాముడితో వాళ్ల శత్రుత్వం ఏంటో ఇప్పటికీ అర్థం కావడం లేదు. రామ మందిరంపై సుప్రీంకోర్టు తీర్పును కాంగ్రెస్ మార్చాలనుకుంది. కాంగ్రెస్ వసేనత రామ్‌లల్లాను మళ్లీ టెంట్ కిందకే మారుస్తారు. వాళ్లు ఎంతటికైనా దిగజారుతారు. వాళ్లకు పరివార్, పవార్ ఇవే ముఖ్యం అని మోడీ విపక్ష కూటమిపై విరుచుకుపడ్డారు. బుల్డోజర్‌ను ఎక్కడికి తీసుకెళ్లాలి. ఎక్కడికి తీసుకెళ్లొద్దు అనేది యోగి దగ్గర ట్యూషన్ తీసుకోండి. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దని అంబేద్కర్ అన్నారు. ఒబిసిల నుంచి ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల హక్కులు కాలరాస్తే సహిస్తారా? హిందూ ముస్లిం అంటూ రాజకీయాలు చేస్తున్నారు. తిరిగి నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఆ కుట్రలను గమనించి తిప్పికొట్టి బిజెపిని గెలిపించాలి అని యుపి ఓటర్లను ప్రధాని మోడీ కోరారు.



## ప్రపంచంలో '3 ఎఫ్'ల సంక్షోభం

### విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, మే 17:** చట్టబద్ధ పాలనను విస్మరించడం, పరస్పరం కుదుర్చుకున్న ఒప్పందాలకు తూట్లు పొడవడం వంటి చర్యలతో ఆసియా భూభాగం, సముద్ర జలాల్లో సరికొత్త ఉద్రిక్తతలు తలెత్తాయని భారత విదేశీ వ్యవహారాలమంత్రి ఎస్.జైశంకర్ వెల్లడించారు. తూర్పు లద్దాఖ్‌తోపాటు దక్షిణ చైనా సముద్రంలో చైనా దుందుడుకు ధోరణి నేపథ్యంలో కేంద్రమంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ.. ఉగ్రవాదాన్ని దీర్ఘకాలంగా పెంచి పోషించిన ఓ దేశం.. చివరకు దానికే బలవుతోందని పాకిస్థాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. 'ప్రపంచం ప్రస్తుతం మూడు 'ఎఫ్'ల సంక్షోభం ఎదుర్కొంటోంది. అవే ఫ్యూయెల్ (ఇంధనం), ఫుడ్(ఆహారం), ఫెర్టిలైజర్స్ (ఎరువులు). అదేవిధంగా ఒప్పందాలను నిర్లక్ష్యం చేయడం, చట్టపాలనను విస్మరించడంతో ఆసియాలో కొత్త ఉద్రికత్తతలు ఉద్భవించాయి' అని జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ దౌత్యనీతిలో ధన బలం, ఆంక్షల బెదరింపులు అస్త్రాలుగా మారాయని చెబుతూ చాబహార్ పోర్టు విషయంలో ఇరాన్‌తో భారత్ కుదుర్చుకున్న ఒప్పందంపై అమెరికా 'ఆంక్షల' హెచ్చరికలను పరోక్షంగా ప్రస్తావించారు. 'ప్రపంచాన్ని సాధ్యమైనంత వరకు స్థిరీకరించడంలో దోహదపడటమే భారత్ పని. 'భారత్ ఫస్ట్', 'వసుధైక కుటుంబం'ల కల యికే 'విశ్వబంధు'గా దేశ గుర్తింపును నిర్వచిస్తుంది' అని విదేశాంగమంత్రి జైశంకర్ అన్నారు.

## టెండర్లలో 1.5శాతం ఆయనకు ఇవ్వాల్సిందే

### కోర్టుకు వెల్లడించిన ఇడి

**రాంచీ, మే 17:** ఆ రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి శాఖలో టెండర్ దక్కాలంటే మంత్రిగారికి 1.5 శాతం కమీషన్ ఇవ్వాల్సిందేనంట. ఈ విషయాన్ని దర్యాప్తు సంస్థ ఈడీ కోర్టుకు వెల్లడించింది. మనీలాండరింగ్ కేసులో ఇటీవల అరెస్టైన ఝార్ఖండ్ మాజీమంత్రి ఆలంగీర్ ఆలమ్ ప్రభుత్వ టెండర్లలో భారీగా సొమ్ములు వసూలు చేసేవాడని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానానికి వెల్లడించింది. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఏ టెండర్‌లోనైనా ఆయనకు 1.5శాతం వాటా కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందేనని..అప్పుడు అవి ఓకే అవుతాయని తెలిపింది. ఆలంగీర్ సన్నిహితుడు సంజీవ్ కుమార్ లాల్ పనిమనిషి జహంగీర్ ఆలమ్ అనే వ్యక్తి ఫ్లాట్ నుంచి రూ.32.2 కోట్ల నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఈడీ పేర్కొంది. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ సొమ్ములు వసూలు చేసి పంచే బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్లు చూసుకుంటారని వెల్లడించింది. ఇలానే 2022 సెప్టెంబర్‌లో ఓ ఇంజినీర్ నుంచి రూ.3కోట్లు అందుకున్నట్లు పేర్కొంది. 2020లో గ్రామీణాభివృద్ధిశాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర రామ్‌పై కేసు నమోదు చేసింది.'తన శాఖలో పనులు అప్పగించడానికి రామ్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి సొమ్ములు వసూలు చేసేవాడు. ఈ డబ్బు సేకరణకు అసిస్టెంట్ ఇంజినీర్లు సాయం చేసేవారు' అని ఈడీ పీఎంఎల్‌ఏ కోర్టుకు వెల్లడించింది.ఈ మొత్తం వ్యవహారంలో గ్రామీణాభివృద్ధి శాఖలో కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉద్యోగులున్నారని ఈడీ పేర్కొంది. భారీ మొత్తంలో నగదు తీసుకొని ఆ తర్వాత వాటితో మనీలాండరింగ్ చేసినట్లుచెప్పింది. సార్వత్రికఎన్నికలవేళ ఝార్ఖండ్ రాజధాని రాంచీలో గుట్టలుగా రూ.32 కోట్లు బయటపడటం తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్ర మంత్రి ప్రవేటు కార్యదర్శి పనిమనిషి ఇంటి నుంచి ఈడీ అధికారులు ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. గతేడాది ఫిబ్ర వరిలో ఝార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర కుమార్ రామ్‌ను ఈడీ అరెస్టు చేసింది. రూ.10వేలు లంచం తీసుకున్నాడన్న ఆరోపణలపై నాడు అధికారులు అదుపులోకి తీసుకున్నారు.అతడిని విచారించగా ఈ హవాలా నెట్‌వర్క్ బయటపడింది. కాంట్రాక్టర్లకు టెండర్ల ఆశ జూపి వారినుంచి భారీ మొత్తం డబ్బులు దండుకున్నట్లు వీరంద్ర విచారణలో చెప్పినట్లు సమాచారం.ఇందులో తనతోపాటు చాలామంది పెద్ద స్థాయిఅధికారులు భాగస్వాములైనట్లు చెప్పాడు.

## యుఎఇ నుంచి ఇక 'బ్లూ రెసిడెన్సీ వీసా'



**దుబాయ్, మే 17:** పర్యావరణ పరిరక్షణ, సుస్థిరతను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేసే వ్యక్తులకు సుదీర్ఘకాల రెసిడెన్సీ వీసాను తీసుకురానుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ 'బ్లూ రెసిడెన్సీ వీసా'ల జారీకి ఆమోదం తెలిపినట్లు యుఎఇ ప్రధాన మంత్రి షేక్‌మహమ్మద్ బిన్ రషీద్ వెల్లడించారు. తమ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వం అనేది పర్యావరణ సమతుల్యతతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.

**ఏమిటీ వీసా..?:**

పదేళ్ల పాటు యుఎఇలో నివాసం ఉండేందుకు వీలుగా ఈ ప్రత్యేక 'బ్లూ వీసా'లను ఇవ్వనున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పలు రంగాల్లో అసాధారణ కృషి చేసిన వ్యక్తులకు వీటిని జారీ చేస్తారు. మెరైన్ లైఫ్, భూ ఉపరితలంపై పర్యావరణ వ్యవస్థ, గాలి నాణ్యత, సుస్థిర సాంకేతికత తదితర రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ వీసాలకు అర్హులు. వీటి కోసం ఫెడరల్ అథారిటీ ఫర్ ఐడెంటిటీ, సిటిజన్‌షిప్, కస్టమ్స్ అండ్ పోర్ట్ సెక్యూరిటీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ వీసాలు పొందే వ్యక్తులకు యుఎఇలో దీర్ఘకాలిక నివాసంతోపాటు పర్యావరణ ప్రాజెక్టుల్లో సహకారం అందించే అవకాశాలు లభిస్తాయి. పర్యావరణ పరిరక్షణ కోసం వారు చేపట్టే చర్యలకు నిధులు, వనరులను కూడా ప్రభుత్వం నుంచి తీసుకునే వెసులుబాటు ఉంటుందని అధికారులు వెల్లడించారు.

కాగా.. యుఎఇ ఇప్పటికే 'గోల్డెన్ వీసా'లను జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 యేళ్ల కాలపరితితో ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇప్పటికే మన దేశానికి చెందిన పలువురు సినీ ప్రముఖులకు ఈ వీసాలు లభించాయి. దీంతోపాటు గ్రీన్‌వీసా, రిమోట్ వర్కింగ్ వీసాలను ఇటీవల కాలంలో ప్రత్యేకంగా తీసుకొచ్చారు.

## మోడీపై కేజ్రీవాల్ అర్థం లేని వ్యాఖ్యలు

### రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**లక్నో, మే 17:** ప్రధాని మోడీపై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అర్థం లేనివని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. మోడీ పదవీ విరమణ చేయనున్నారని, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను పదవినుంచి తొలగిస్తారని కేజ్రీవాల్ చేసి వ్యాఖ్యలు అర్థం లేనివని అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ రాజాజీపురంలో ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు.బీజేపీ పార్టీ నిబంధనల ప్రకారం 2025 లో 75 ఏళ్లు నిండిన అనంతరం ప్రధాని మోడీ రాజకీయాల నుంచి రిటైర్ అవుతారని కేజ్రీవాల్ పునరుర్ఘాటించారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తదుపరి ప్రధాని కావడం ఖాయ మని, ఆయన కోసమే మోడీ ఓట్లు అడుగుతున్నారని వ్యాఖ్యానించారు. కేంద్రంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రెండు నెలల్లో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ముఖ్య మంత్రి పదవి నుంచి పార్టీ తొలగిస్తుందన్నారు. ఈ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ '2024 ఎన్నికల అనంతరం మోడీ ప్రధాని పదవిలో ఉండరని కేజ్రీవాల్ అంటున్నారు. ఆయన మాటలు విని నేను ఆశ్చర్యపోయాను. ఆయన ఇప్పుడే బెయిల్‌పై బయటకు వచ్చారు. జూన్1 తర్వాత తిరిగి జైలుకు వెళ్లాలి. భారత ప్రధాని గురించి అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు. 2024లోనే కాదు 2029లోనూ మోడీ ప్రధాని కావాలని దేశం మొత్తం కోరుకుంటోంది. యూపీ సీఎంపై కూడా కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. బలమైన సమర్థవంతమైన నాయకత్వం గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. అబద్ధాలతో రాజకీయాలు చేయలేమని నేను ఆయనకు చెప్పాలనుకుంటున్నాను' అని రాజ్‌నాథ్ తెలిపారు.


## ఛాతీలో కొట్టాడు, కడుపులో తన్నాడు


### ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్ సంచలన ఆరోపణలు



**న్యూఢిల్లీ, మే 17:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై జరిగిన దాడి కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి. సిఎం కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు తాజాగా స్వాతి మలీవాల్ ఆరోపించారు. సిఎం నివాసంలోని డ్రాయింగ్ రూమ్‌లో ఉన్న కుమార్ తనపై భౌతిక దాడికి పాల్పడ్డాడని, చెంపదెబ్బ కొట్టాడని, ఛాతిపై తన్నాడని, లాగి పడేసినట్లు ఆమె ఆరోపించారు. ఆ సమయంలో కేజ్రీవాల్ ఇంట్లోనే ఉన్నారని పేర్కొన్నారు. కాగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఆయన నివాసంలో కలిసేందుకు వెళ్లిన సందర్భంగా ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి చేశారని ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి ఆరోపించిన ఉదంతం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధృవీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఈ విషయంలో స్వాతి మలివాల్ పోలీసులకు ఆలస్యంగా ఫిర్యాదు చేయగా బిభవ్‌కుమార్‌ను నిందితుడిగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూలాన్ని కూడా రికార్డు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఆమె వాంగ్మూలాన్ని పొందు పరిచారు. దీని ప్రకారం సివిల్‌లైన్స్‌లోని మలివాల్ సిఎం నివాసానికి చేరుకుంది. ముఖ్యమంత్రి సహాయకుడిని సంప్రదించడానికి ప్రయత్నించగా ఎలాంటి స్పందన రాలేదు. అనంతరం డ్రాయింగ్ రూమ్‌లో వేచి ఉన్న సమయంలో బిభవ్‌కుమార్ గదిలోకి చొరబడి తనను దూషించడం ప్రారంభించాడని ఆమె ఆరోపించారు. కుమార్ నా ముఖంపై ఏడు,ఎనిమిది సార్లు కొట్టాడు. నన్ను వెళ్లనివ్వండి అని చెప్పినప్పటికీ ఆయన వదలకుండా ఛాతి, పొట్ట, సున్నితమైన భాగాలపై పలుమార్లు కొట్టాడు. హిందీలో దుర్భాషలాడాడు. నీ సంగతి చూస్తాం అంటూ బెదిరించాడు. కడుపులో నొప్పి వస్తుందని, నన్ను వదిలేయాలని వేడుకున్నాను. బిభవ్ చర్యలతో షాక్‌కు గురయ్యాను. సహాయం కోసం గట్టిగా అరిచాను. నన్ను నేను రక్షించుకోవడానికి అతన్ని కాలితో తన్ని దూరంగా నెట్టేశాను. నేను బయటకి పరుగెడుతుంటే నాపైకి దూసుకొచ్చాడు. నా చొక్కా పట్టుకుని వెనక్కిలాగాడు. ఛాతి, కడుపు వంటి సున్నితమైన శరీరభాగాలపై పలుమార్లు దాడి చేశాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా.ఎలాగో తననుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్‌చేశా అని స్వాతి మలివాల్ వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై మలి వాల్ స్పందిస్తూ ఈదాడితో తాను తీవ్ర దిగ్భ్రాంతికి, మనోవేదనకు గురయ్యాను పేర్కొన్నారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టమని, ఈ విషయాన్ని రాజకీయం చేయవద్దని విజప్తి చేశారు. దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వ హించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయా లైనట్లు ఈ పరీక్షలో తేలిందని వైద్యవర్గాలు వెల్లడించాయి.

## అటల్‌సేతుపై రష్మిక ట్వీట్‌కు స్పందించిన మోడీ





**ముంబయి, మే 17:** వాణిజ్యరాజధాని ముంబయిలో నిర్మించిన దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన ముంబయి ట్రాన్స్ పోర్ట్ హార్బర్ లింక్‌పై ఇటీవల రష్మిక ప్రయాణించింది. ఈ అటల్‌సేతను కారులోనుంచి వీక్షిస్తూ దానిగురించి మాట్లాడుతున్న విడియోను ఆమె తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. దీనిపై ప్రధానిమోడీ స్పందించారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడం వారి జీవితాలను అనుసంధానంచేయడంకంటే మించి సంతృప్తి ఏముంటుందని సంతోషం వ్యక్తంచేసారు. మాజీ ప్రధానమంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయి గౌరవార్థం ఎంటిహెచ్ఎల్‌కు అటల్‌సేతుగా నామకరణంచేసారు. నవీముంబయినుంచి ముంబయి, గోవానుంచి ముంబయి, బెంగళూరునుంచి ముంబయి ఇలా అన్నిన రవయాణాలు అద్భుతమైన మౌలికసదుపాయాలకారణంగా సులభతరమైనపుడు ఎంతో గర్వంగా ఉంటుంది. భారత్‌లో ఇది సాధ్యం కాదు అనేపరిస్థితి లేదు. గతపదేళ్లకాలంలో దేశం గొప్ప ప్రగతిని సాధించింది. ఈ వంతెన ఏడేళ్లలో పూర్తయిందని నాకు ఇటీవలే తెలిసింది. ఈ 20 కిలోమీటర్లు అద్భుతం. మొదట దీనినిచూసినపుడు నాకు మాటలు రాలేదు. ఈ యువభారతం అత్యంత వేగంగా తెలివిగా దూసుకువెళుతోంది. ఇపుడు మనం అభివృద్ధికి ఓటువేయాలని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ నటి వ్యాఖ్యానించారు. ఇపుడు ఈదృశ్యాలు నెట్టింట కూడా వైరల్ అయ్యాయి. ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను జనవరిలోప్రధాని నరేంద్రమోడ ప్రారంభించిన సంగతి తెలిసిందే. దేశంలోనే పొడవైన వంతెన ఇది. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్‌లోని నవాహ శేవాను కలుపుతూ 21,200 కోట్ల వ్యయంతో ఆరులేన్లుగా నిర్మించిన అటల్‌సేతు మొత్తం పొడవు 21.8 కిలోమీటర్లుకాగా అందులో 16 కిలోమీటర్లకు పైగా అరేబియా సముద్రంపైనే ఉంది.

## 'పోల్' పదనిసలు



రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతున్న రాజ్యసభసభ్యురాలు సోనియాగాంధీ

## నాకుమారుడిని మీకు అప్పగిస్తున్నా..ఆశీర్వదించండి

### రాయ్‌బరేలి ఎన్నికల ర్యాలీలో సోనియా గాంధీ

**రాయ్‌బరేలి, మే 17:** నా కుమారుడిని మీకు అప్పగిస్తున్నాను. మిమ్మల్ని ఇకపై ఎంత మాత్రం నిరాశకు గురిచేయడని ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అన్నారు. ఇప్పటివరకూ రాయ్‌బరేలికి ప్రాతినిధ్యం వహించిన సోనియా రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి లోక్‌సభ ఎన్నికలకు తల్లిస్థానంలో ఆమె కుమారుడు రాహుల్ గాంధీ పోటీచేస్తున్నారు. ఈసందర్భంగా రాయ్‌బరేలి ఎన్నికల ప్రచారానికి స్టార్ క్యాంపెయినర్‌గా సోనియా వచ్చారు. శుక్రవారం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ర్యాలీలోసోనియా, ప్రియాంక, రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేలు పాల్గొనడంతో కాంగ్రెస్‌కేడర్‌లో మంచి ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకూ నన్ను ఈ నియోజకవర్గంనుంచి ఐదుసార్లు గెలిపించారని, తనపట్ల చూపించిన ఆదరాభిమానాలే నాకుమారుడిపైనా చూపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. తన కుమారుడు రాహుల్ ఎంతమాత్రం రాయ్‌బరేలి ప్రజలను నిరాశపరచడని ఆమె పేర్కొన్నారు. తనకు స్వర్గీయప్రధాని ఇందిరాగాంధీ, రాయ్‌బరేలి ప్రజలు బోధించిన పాఠాలే తనకుమారుడు రాహుల్; కుమార్తె ప్రియాంకకు సైతం నేర్పానని అందరినీ గౌరవించాలని, పేదలను పరిరక్షించాలని, అన్యాయంపై తిరగబడాలని, ప్రజల హక్కులను పరిరక్షించాలని బోధించానని అన్నారు. మీ మూలాలు, సంస్కృతి సాంప్రదాయాలుఎన్నో లోతులనుంచి వచ్చినవేనని,ఎవ్వరికీ భయపడవద్దని చెప్పానన్నారు. ఇక్కడినుంచి ఐదుసార్లు తనను ఎంపిగా ఎన్నుకున్నందుకు రాయ్‌బరేలి ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘకాలం తర్వాత మీముందు మీలో ఒకవ్యక్తిగా మీముందుకు రాగలిగానని, ఇందుకు మీకు శిరసు వంచి ప్రణమిల్లుతున్నానన్నారు. 20 ఏళ్ల పాటు మీకు సేవలందించేందుకు తనకు ఎంతో అరుదైన అవకాశం కల్పించారని ఇపుడు తనకుమారుడిని మీకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. 53ఏళ్ల రాహుల్ గాంధీ బిజెపికి చెందిన దినేశ్‌ప్రతాప్‌సింగ్‌పై పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలి నాకుటుంబం అని అమేథి కూడా తనకు సొంతిల్లు వంటిదని అన్నారు. ఈ రెండునియోజకవర్గాలప్రజలతో పెనవేసుకున్న బంధాన్ని ఎప్పటికీ మరువలేనన్నారు. ఈకుటుంబానికి ఈ భూమితో ఉన్న బంధం వందేళ్లుగా కొనసాగుతున్నదన్నారు. తల్లిగంగానదిలాగే ఈబంధంఎంతో పవిత్రమైనదన్నారు. అవధ్‌లో ప్రారంభించిన రైతుఉద్యమం ఇపుడు నేటికీ కొన సాగుతున్నదని గాంధీ అన్నారు. ఎంతోప్రతిష్టా త్మకమైన ఈస్థానం రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ, తాత ఫిరోజ్‌గాంధీలు ప్రాతినిధ్యం వహించారని గుర్తుచేసారు. అమేథి, రాయ్‌బరేలిలకు ఎన్నికలు ఈనెల 20వతేదీ జరుగుతాయి. అమేథిలో కేంద్రమంత్రి స్మృతి ఇరాని కాంగ్రెస్ అభ్యర్థి కిశోరిలాల్ శర్మపై పోటీచేస్తున్నారు.అమేథి ర్యాలీలో తల్లితోపాటు పాల్గొన్న రాహుల్ మాట్లాడుతూ 42 ఏళ్ల తర్వాత ఈ నియోజకవర్గానికి మొదటిసారి వచ్చానని తన తండ్రి రాజీవ్‌గాంధీ ఇక్కడి ప్రాంత ప్రజలనుంచి నేర్చుకున్న అంశాలనే తనకు అమేథి ప్రజలు కూడా బోధించారన్నారు. ఆసమయంలో ఎలాంటి రోడ్లు, అభివృద్ధి లేదని చెపుతూ ఇపుడు తన తండ్రి, తల్లికి చూపించిన ప్రేమాభిమానాలే తనకు కూడా కనిపిస్తున్నాయని రాహుల్ అన్నారు. రాయ్‌బరేలికి వెళ్లిపోయానని భావించవద్దని అక్కడినుంచి పోటీచేస్తున్నా నేను అమేథికి చెందిన వాడినేనని అన్నారు.

## ఎన్నికల్లో ప్రచారం చేయాలి, బెయిల్ ఇవ్వండి

### సోరెన్ తాత్కాలిక బెయిల్‌పై ఇడి వివరణ కోరిన సుప్రీం



**న్యూఢిల్లీ, మే 17:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ దాఖలుచేసుకున్న తాత్కాలిక బెయిల్ దరఖాస్తుపై సుప్రీంకోర్టు శుక్రవారం ఈడీ వివరణకోరింది. ఈనెల 20వ తేదీనాటికి సోరెన్ అభ్యర్థనపై తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ప్రస్తుతంజరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారంచేయాలని కోరుతూ హేమంత్‌సోరెన్ బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. జస్టిస్ సంజీవ్‌ఖన్నా, దీపాంకర్ దత్తాలు ఈ పిటిషన్‌పై సంక్షిప్త సమాధానం ఇవ్వాలని కోరింది. వెకేషన్ బెంచ్‌పై ఈనెల 21వ తేదీ విచారణచేయనున్నట్లు న్యాయమూర్తులు ప్రకటించారు. సీనియర్ న్యాయవాది సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సిబాల్ ఈ కేసులో సోరెన్ తరపున వాదనలు వినిపిస్తున్నారు. కేసులో బెయిల్ మంజూరుచేస్తే జెంఎంఎం నేత తిరిగి జూన్ రెండో తేదీ లొంగిపోతారని ఆయన తన వాదనల్లో వినిపించారు. ఈకేసులు ఇప్పటి వరకూ తనపై ఎలాంటి ఆధారాలు చూపించలేదని, తనకు బెయిల్ మంజూరు చేయని పక్షంలో ఎన్నికలు కూడా పూర్తయిపోతాయని, తన పార్టీ తరపున రాష్ట్రంలో తాను ఎన్నికల ప్రచారంచేయాల్సి ఉన్నందున బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కపిల్ సిబాల్‌తోపాటు అరుణబ్ చౌదరి కూడా సోరెన్ తరపున వాదనలు వినిపిస్తున్నారు. జెంఎంనేత ఈకేసులో చెపుతున్న భూమిని తన అధీనంలో ఉంచుకోలేదని, ఆభూమితో సోరెన్‌కు పెద్దగా అవసరం కూడా లేదని వాదించారు. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు మాట్లాడుతూ సోరెన్‌ను సుదీర్ఘకాలం క్రితమే అరెస్టు చేసామని, ఈకేసులో ఆయన ఆరెస్టును ఇప్పటికీ సవాల్ కూడా చేయలేదని, అలాగే ఆయన రెగ్యులర్ బెయిల్ డిస్మిస్ చేసిన ఉత్తర్వులపైనా సవాల్ చేయలేదని గుర్తుచేసారు. జనవరి 31వ తేదీ మనీలాండరింగ్ కేసు కింద సోరెన్‌ను అరెసు చేసారు. అంతకు ముందురోజే జార్ఖండ్ సీఎంగా సోరెన్ రాజీనామా చేసారు.

## 'రాయ్‌బరేలి, అమేథి రెండూ నాకు సమానమే': రాహుల్



**అమేథి, మే 17:** రాయ్‌బరేలినుంచి తాను పోటీచేస్తున్నప్పటికీ తనకు అమేథి కూడా సమానమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అభివృద్ధిపరంగా రెండు నియోజకవర్గాలు కూడా తనకు సమానమేనని అన్నారు. రాయ్‌బరేలిలో పదిరూపాయలు అభివృద్ధిపనిచేస్తే అదే మొత్తం అమేథిలో కూడా ఖర్చుచేసే విధంగా కృషిచేస్తానని, ఇది అమేథి ప్రజలకు నేనిస్తున్న హామీ అని అన్నారు. సమాజ్‌వాది పార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్ మద్దతుతో నిర్వహించిన ర్యాలీలో అమేథి కాంగ్రెస్ అభ్యర్థి కెఎల్ శర్మను గెలిపించాలని కోరారు. 40 ఏళ్లపాటు నిస్వార్థంగా కిశోరిలాల్‌శర్మ ఈ నియోజకవర్గప్రజలకు సేవలందించారన్నారు. నెలకు ప్రతి యువకునికి 8500 భృతి అందిస్తామని, లేదా ఏడాదికి లక్ష రూపాయలు అందుతాయన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినవెంటనే ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతామన్నారు. అగ్నివీర్‌స్కీమ్‌కు తమ పార్టీ వ్యతిరేకమని, దేశం కోసం పోరాడే సైనికులకు పింఛన్‌లేని ఉద్యోగభద్రత దేనికని ఆయన పేర్కొన్నారు. అమేథి, రాయ్‌బరేలిలతో తమ గాంధీ కుటుంబానికి ఎనలేని బంధం నెలకొన్నదని, 40 ఏళ్లుగా తమను ఆదరిస్తున్న ఈరెండు నియోజకవర్గాలప్రజలు మరోసారి ఈ నిస్వార్థ సేవకుడు కెఎల్ శర్మను గెలిపించాలని అభ్యర్థించారు.



రాయ్‌బరేలీ జిల్లా ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

వార్త, విజయవాడ, శనివారం 18, మే 2024

# తీహార్ జైల్లో కవితను కలిసిన బాల్క సుమన్, ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి తీహార్ జైల్లో రిమాండులో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను శుక్రవారం ములాఖత్‌లో భాగంగా పార్టీ నాయకులు బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కలిశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తుండడం తెలిసిందే. కాగా కవితను ఆమె కుటుంబసభ్యులు కాకుండా కేవలం పార్టీ నాయకులు మాత్రమే కలవడం ఇదే తొలిసారి. సాధారణ ములాఖత్ కింద బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కవితతో భేటీ అయ్యారు. ఆమెతో అరగంటపాటు ఇద్దరు నేతలు మాట్లాడడంతో పాటు పరామర్శించారు.

## వివేకానందరెడ్డి హత్య కేసు..

# సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ శుక్రవారం నాంపల్లిలోని సిబిఐ కోర్టులో జరిగింది. ఈ విచారణకు కడప ఎంపి, వివేకా హత్య కేసులో ముద్దాయిగా వున్న అవినాష్‌రెడ్డితోపాటు ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, మరో నిందితుడు శివశంకర్‌రెడ్డి హాజరయ్యారు. ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న మిగతా వారిని జైలు అధికారులు విడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి తదుపరి విచారణను జూన్ 11వ తేదీకి వాయిదా వేశారు.

# సీనియర్ ఐఎఎస్ మహేశ్‌దత్ ఎక్కా బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో రాష్ట్రం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల బదలీలకు ఇన్ని రోజులు బ్రేకులు పడగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంలో మళ్లీ అధికారుల ట్రాన్స్‌ఫర్లు మొదలయ్యాయి. తాజాగా గనులు, భూగర్భ వనరుల శాఖ కార్యదర్శి ఎండి మహేష్ దత్ ఎక్కా బదలీ అయ్యారు. ఆయన స్థానంలో ప్రభుత్వం సురేంద్ర మోహన్‌ను నియమించింది. దీంతోపాటు టిఎస్ఎండిసి విసి, ఎండిగా సురేంద్రమోహన్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# ఓట్ల ఆరాటమే తప్ప జనం యోచనలేని బిజెపి

## కిషన్‌రెడ్డి.. ఢిల్లీ వెళ్లి విపత్తు నివారణ నిధులు తెండి

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఓట్ల కోసం ఆరాటం తప్ప బిజెపికి ప్రజల కష్టాల నష్టాల నివారణ కోసం ఆలోచనలేదు కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో తెలంగాణ కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి కలిసి మీడియాతో మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీ వెళ్ళి విపత్తు నిర్వహణ కోసం నిధలు తీసుకొని రావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏనాడైనా కిషన్‌రెడ్డి మంత్రిగా నీవు అధికారులతో సమీక్షలు చేశావా అని కోదండరెడ్డి ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి బాధ్యత రాహిత్యం ఎంతగా ఉందంటే రాష్ట్రలో ఈ ఏడు ఇప్పటి వరకు ప్రకృతి విపత్తు కారణంగా వడదెబ్బో, పిడుగుపాటో, వర్షం కురిసి 97 మంది మరణించారు కానీ ఏనాడు కేంద్రానికి ఈ వివరాలు తెలిపి లేఖరాసిన చరిత్ర కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కరువుతో ప్రజలకు ఆపద వచ్చినప్పుడు రైతులకు రైతు కూలీలకు గ్రామీణ ప్రాంతాల పేదలు ఎన్ని కష్టాలు ఉన్నా ఓటుహక్కును వినియోగించుకు న్నారనని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ జిల్లాలో మండలాలలో తీవ్రమైన కరువు ఏర్పడిందని బోరుబావులపై ఆధారపడే వ్యవసాయం చేసే రైతులలు రైతుకూలీల ఉపాధి కరువైందని ఆయన ఆవేదన చెందారు. సిఎం రేవంత్‌రెడ్డి తాగునీటికి ఇబ్బంది రాకుండా పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్రం తో సంప్రదించి నీటిని తెచ్చుకుంటూ ఇలాంటి ప్రయత్నాలుమేం చేస్తుంటే మీరు తీవ్రమై కరువు ఏర్పడిందని రాష్ట్రప్రభుత్వంను నిందించి రాజకీయ ప్రయోజ నాలు వెతుక్కొనే పనిలో పడ్డారని కనీసం రెండు రూపాయలుకూడా కేంద్రం ఇవ్వడానికి ముందుకు రాలేదు అదే విధంగా మీరు ఒప్పించుకోలేక పోయారు. గతంలో యుపిఏ హయాంలో మహబూబ్‌నగర్, నల్లగొండకు కరువువస్తే మన్మోమన్‌సింగ్ ఆరెండు జిల్లాలకు2800 కోట్ల రూపాయలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. రైతుల ఉత్పాదకాలపై కూడా జిఎస్‌టి వేసి రేట్లు పెంచిన ఘనత బిజెపిది అని ఆయన ఆరోపిం చారు. కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ళలో రైతులను పట్టించుకోకుండా వ్యవసాయం నిర్లక్ష్యం చేసిం దని అందుకే కరువు వచ్చిందని ఆయన అన్నారు.



శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

# డివైడర్‌ను ఢీకొన్న బైక్.. ముగ్గురు మృతి

## రాంసానిపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**జోగిపేట, మే 17, ప్రభాతవార్త:** అందోలు మండల పరిధిలో రాంసానిపల్లి వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై హైదరాబాదుకు వెళ్తున్న కటుంబ సభ్యులు రోడ్డు డివైడర్‌కు ఢీకొనటంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు జోగిపేట ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. మద్నూరు మండలం తడ్గూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్(35), సునీ త(30), వారి కుమారుడు నాగేష్(7) శుక్రవారం పనికోసం హైదరాబాదుకు బయలుదేరారు. కాగా అందోలు మండలం రాంసానిపల్లి శివారుకు చేరుకోగానే బైకు అదుపుతప్పి రోడ్డు డివైడ ర్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు ఘటనాస్థలం లోనే మృతి చెందగా నాగేష్‌ను జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జోగిపేట ఎస్ఐ అరున్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

# రాహుల్ విజయంతోనే దేశాభివృద్ధి ముడిపడి ఉంది

## నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి మల్లు రవి


**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విజయంతోనే దేశా భివృద్ధి ముడిపడి ఉందని గత పదేళ్ళుగా నిస్సారమైన పాలన అందించడంతో అనేక రంగా లలో భారత్ వెనుకబడి పోతున్న దని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి అన్నారు. శుక్రవారం రాయిబరేలి నియో జకవర్గంలోని దర్యాపూర్‌లో ఆయన ఇంటింటికి తిరిగి ప్రచా రం చేశారు. రవి మాట్లాడుతూ రాహుల్‌కు భారీ మెజార్టీ ఇవ్వా లని ప్రజలను కోరారు. రవి వెంట ఆచ్చంపేట శాసనసభ్యులు డా.వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# తమిళనాడు, కేరళకు భారీ వర్షాలు

## ఉరుములు మెరుపులతో ఈదురుగాలులు

## ఓ మోస్తరు నుంచి కుంభవృష్టి: వాతావరణ శాఖ హెచ్చరిక

**చెన్నై, మే 17:** నైరుతి రుతుపవనాలు కొంత నెమ్మదిస్తున్నా దేశంలోకి ప్రవేశించే దిశగానే వస్తున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రంతోపాటు, ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఈనెల 19వ తేదీ ప్రవేశించే అవకాశాలున్నాయని, అందువల్లన ఈనెల 31వ తేదీవరకూ కేరళలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ తమిళనాడు సమీపంలో కోమోరిన్‌ప్రాంతంలో తుపానులాంటి వలయం ఏర్పడిందని, ఇలా చివరకు లక్షద్వీప్‌వైపు వెళుతుందని ఈప్రభావం వల్ల దక్షిణాది రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు తమిళనాడు, కేరళ, దక్షిణ కర్ణాటక, కోస్తా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో వచ్చే వారం రోజులపాటు కురుస్తాయని తెలిపారు. రానున్నరోజుల్లో ఒకమోస్తరు వర్షాలు 64.5 మిల్లీమీటర్లనుంచి 115.5 మిల్లిమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరైకాల్, కేరళ, మాహే, కర్ణాటకల్లో కురుస్తాయని వెల్లడించింది. ఈనెల 19 నుంచి 21వ తేదీవరకూ ఇలా వర్షపాతం నమోదవుతుంది. ఇక ఒకమోస్తరునుంచి భారీ వర్షపాతం అంటే 115.5 మిల్లీమీటర్లనుంచి 204.5 మిల్లీమీటర్లవరకూ తమిళనాడు, పుదుచ్చేరి, కరై కాల్, కేరళ, మాహే, దక్షిణ క ర్ణాటక తీం ప్రాంతాల్లో 21వ తేదీవరకూ వర్షాలు కురుస్తాయి. 20వ తేదీ ఒకమోస్తరునుంచి కుంభవృష్టి వర్షాలు అంటే 204.5 మిల్లీమీటర్లు అంతకంటే ఎక్కువ భారీ వర్షం తమిళనాడు, కేరళల్లో కురుస్తాయని అంచనావేసింది. తమిళనాడు, కేరళ, దక్షణ కర్ణాటకలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీచేసింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణరాష్ట్రాలకు యెల్లో వాచ్ జారీచేసింది. ఉరుములు మెరుపులతో పడే వర్షాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. పశ్చిమబెంగాల్‌లో 11వరకూ పిడుగుపాటు మరణాలు సంభవించాయి. తెలంగాణలో కూడా ఇదేవిదంగా ఇద్దరుచనిపోయారు. ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావద్దని వాతారణంలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది.




# 42 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

## సెక్రటేరియట్ ఉద్యోగస్తుల పే స్కేల్ పెంచాలి

## పిఆర్సీ ఛైర్మన్‌కు స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణ 2వ పీఆర్సీలో 42 శాతం ఫిట్‌మెంట్ కల్పించాలని తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ పీఆర్సీ ఛైర్మన్‌కి తమ ప్రతిపాదనలను సమర్పించింది. అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దేవేందర్(ప్రేమ్), కోశాధికారి వంశీధర్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీదేవి తదితరులు తమ అసోసియేషన్ తరపున శుక్రవారం పీఆర్సీ ఛైర్మన్‌కి ప్రతిపాదనలు అందజేశారు. సెక్రటేరియటన ఉద్యోగుల పే స్కేల్ పెంచాలని కోరారు. ఉద్యోగుల పనిదినాలను 6 రోజుల నుంచి 5 రోజులకి తగ్గించాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఉద్యోగస్తులకు 30 శాతం హెచ్ఆర్ఏ పునరుద్దరించాలని.. అలాగే గవర్నర్ సెక్రటేరియట్ ఉద్యోగస్తులకు ఇస్తున్నట్టుగా అదనంగా 8 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగస్తులకు ఛైల్డ్‌కేర్ లీవ్స్‌ని 90 రోజుల నుంచి 2 సంవత్సరాలకు పెంచాలన్నారు.

# రాష్ట్రంలోని కోర్టుల్లో రూఫ్‌టాప్ పవర్ ఏర్పాటు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కోర్టు సముదాయల్లో రూఫ్‌టాప్ విద్యుత్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్ రెడ్కో) నిర్ణయించింది. దీనికి సంబంధించి 1120 కిలోవాట్ల రూఫ్ టాప్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును చేపట్టనుంది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా 57 కోర్టు సముదాయాల్లో సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రెడ్కో అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో మోనో పిఇఆర్‌సి, సోలార్ మాడ్యుల్స్‌తో ఆన్ గ్రేడ్ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల రూపకల్పన, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషన్ చేయాల్సి ఉంటుంది. 1120 కిలోవాట్ల సామర్థ్యం, మానో పిటిఆర్‌సి సోలార్ మాడ్యుల్స్‌తో కూడిన రూఫ్‌టాప్ ఎస్‌పివి హైబ్రిడ్ పవర్ ప్లాంటు, నెట్ మీటరింగ్ కింద ఏర్పాటు చేయబడుతుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

# ఇంటర్మీడియట్ విద్యలో సాధారణ బదలీలు చేపట్టాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిఐజిఎల్ఏ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలోని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి సాధారణ బదలీలను చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్(టీఐజీఎల్ఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ శుక్రవారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న రెగ్యులర్ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులకి గత 5 సంవత్సరాలుగా బదలీలు జరగపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని వారు గుర్తు చేశారు. ఉద్యోగులకు కల్పించే బదలీలతో వ్యక్తిగత అవసరాలతోపాటు వృత్తి నిర్వహణ సామర్థ్యము కూడా పెరుగుతుందన్నారు. ప్రభుత్వం 2018 జూన్ నెలలో ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదలీలకు అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. అప్పుడు సుమారు 500 మందికిపైగా బదలీలతో న్యాయం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం వలన అలాగే 317 జీవో అమలు చేయడం వలన కుటుంబాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న 3600 మందిలో సుమారు 3,096 మందిని రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. వారికి గత 13 సంవత్సరాలుగా బదలీలు లేకపోవడం వలన దాదాపు 20 సంవత్సరాలుగా ఒకే కాలేజీలు పనిచేస్తూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని అన్నారు.

ఈ నేపథ్యంలో సాధారణ బదలీలకు అవకాశం కల్పించాలని వారు విద్యా శాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశారు.

## ద్వంద్వ ఓట్లును తొలగించి ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయాలి: నిరంజన్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణలో నివసించే ప్రజలకు ద్వంద్వ ఓటుహక్కు ఉందని అక్కడ ఇక్కడ ఓట్లు వేయడం వల్ల ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే ప్రజాస్వామిక ప్రాథమిక హక్కును ఉల్లంఘించడం కిందకు వస్తుందని వెంటనే ఓటర్ల జాబితాను ప్రక్షాళ చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి. నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బోగస్ ఓట్లు, ద్వంద్వ ఓట్లు, మరణించినవారి వోట్లు , ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన తెలంగాణీయు ల ఓట్లు ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ, మండలపరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు కూడా త్వరలో వస్తున్నాయని ఆ తరువాత జిహెచ్ఎంసి ఎన్నికలు కూడా జరుగుతాయన్నారు.



# దేశభక్తుడు శివకిరణ్ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర

- మల్లేపల్లిలో సమరయోధుల పేరిట మొక్కలు నాటి నివాళి
- ఇప్పటివరకు 13,800 కిలోమీటర్లు పాదయాత్ర

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, మే 17, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా జగ్గంపేట బ్లాక్ పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చెప్పులు లేకుండా పాదయాత్రగా వెళ్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఫతేపూర్ జిల్లాకు చెందిన దేశభక్తి శివసేవక్ శివకిరణ్ సింగ్‌కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. మాభారతి స్వాతంత్ర్య పోరాటంలో పొరుగు జిల్లాలకు చెందిన అమరవీరులైన భారిక్ వెంకటాచార్లు, తాళ్లపు రెడ్డి కృష్ణ, అలూ ్లరి సీతారామరాజు, మల్లుదొర, టికె రెడ్డి వంటి మహనీయులు మల్లేపల్లిలోని నేరేడు, ఉసిరి, వేప, తులసి, కలకత్తా చెనై జాతీయ రహదారి-16 ప్రక్కనే అభయ ఆంజనేయస్వామి హనుమాన్ ఆలయంలో అనేక జీవితాలకు ఉపయోగపడే చెట్లను నాటడం ద్వారా నివాళులు అర్పించారు. దాహంతో తాను పాదయాత్రలో మూడు-నాలుగు సార్లు ఆసుపత్రిలో చేరవలిసి వచ్చిందని శివకిరణ్ సింగ్ తెలిపారు. తన పాదయాత్ర మొక్క ప్రధాన లక్ష్యం అత్యంత మహిమాన్వితమైన ఉన్నతమైన బంగారు సింహాసనంపై భారతమాతను సింహాసనం చేయడమన్నారు. వ్యసన ధోరణుల నుండి యువతకు విముక్తి కల్పించి, దేశ ప్రయోజనాలకు సహకరించేలా వారిలో ధైర్యాన్ని నింపడమని మాతృభూమి యొక్క అమరవీరులకు నిజమైన నివాళిగా మొక్కలు నాటడం. దేశ భద్రతలో మోహరించిన ఉభయచర వైమానిక దళాలకు దైవిక రక్షణ కోసం ప్రార్థించడం. సనాతన్ సంస్కృతి అభివృద్ధిని ప్రోత్సహించడానికి ప్రజలలో సమావేశాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడమని తెలిపారు. తాను ఇప్పటివరకు 13వేల 800 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. తన పాదయాత్రకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# వానొస్తే రోడ్లన్నీ చెరువులే!

● కబ్జాకు గురవుతున్న రహదారులు ●వరద నీరు వెళ్లే దారిలేక నీట మునక ●రోడ్ల నిర్వహణను పట్టించుకోని అధికారులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసిన ప్రతీసారి రహదారులన్నీ నదులను తలపిస్తున్న వైనం సర్కారీ విభా గాల వైఫల్యాలకు పరాకాష్టగా నిలుస్తున్నాయి. వేసవి కాలంలో ఉపరితల ఆవర్తనం వల్ల, వర్షాకాలంలో రుతుపవరాల వల్ల వానలు పడ్డప్పుడు రహదారులపై నీరు చే రడం సాధారణమని, ట్రాఫిక్ జాంలు కూడా మామూలేనని అధికారులంటుండడంపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం సాయంత్రం జ ంట నగరాలు, శివారు ప్రాంతాలలో భారీ వర్షం ధాటికి రహదారులు చెరువులను తలపించగా గంటల కొద్దీ ట్రాఫిక్‌జాం ఏర్పడి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు ఎప్పుడో ఒకసారి తలెత్తితే పరవాలేదు కానీ భారీ వర్షం కురిసిన ప్రతీసారి రహదారులపై వరదనీరు గంటల తరబడి అలా గే వుండడం ప్రజలకు కష్టాలను తెచ్చిపెడుతోంది. వర్షాల వల్ల రహదారులపై వస్తున్న వరద నీరు సాఫీగా వెళ్లేందుకు గతంలో వున్న మార్గాలు కబ్జాలకు గురైనా పట్టి ంచుకోక పోవడం, ఆఖరుకు కొన్నిచోట్ల వర్షం నీరు వెళ్లేందుకు అవకాశం వున్న చోట కూడా పాలకులు, అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వుండడం గమనార్హం. హైదరాబాద్ మహా నగరం గురించి ఎంత చెప్పినా తక్కువేనని అందరికి తెలిసిందే. నగరంలోని అనేక ప్రాంతాలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం విది తమే. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు వున్న అంశాలు సర్కారీ విభాగాల చేతకానితనం, అడ్డగోలు వైఖరి వంటివి అనేకం వున్నాయి. జం ట నగరాల అభివృద్ధికి సర్కారు చేబడుతున్న పథకాల అమలులో మంత్రులు లేదా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా పాల్గొనే సమయాలలో తప్పించి మిగతా వేళ ప్రజా సమస్యల గురించి పట్టించుకునే నాథుడు వుండడం లేదని ఏ బస్తీలో అడిగినా అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో ఐదేళ్లుగా తరచూ భారీ వర్షాలు కురుస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మునగ డం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం విచిత్రమైన విషయంగా చెప్పాలి.

రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రావడం, కొన్ని సార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా తరచూ ఇదే పరిస్థితులు తలెత్తుతుండడం ఎందుకనేది అధికారులకే తెలియాలి. ప్రధాన రహదారులతో పాటు సమాంతర మార్గాలకు పక్కనే వున్న నాలాలలో వరదనీరు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేస్తే చాలావరకు సమస్య సమసి పోయే వీలున్నా దీని గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదే సమయంలో నాలాలను విస్తరిస్తే వర దనీరు సాఫీగా వెళ్లే అవకాశం వున్నా ఇది కూడా అమలు కాలేదు. నగరంలోని కీలక రహదారి పంజాగుట్ట కూకట్‌పల్లి మార్గంలో భారీ వానలు కురిస్తే కూకట్‌పల్లి వద్ద గల ఐడిఎల్ చెరువు నుంచి వరదనీరు నేరుగా రహదారిపై వచ్చి చేరి, ఇదికాస్త పోటెత్తే నదిని తలపిస్తుంటుంది. గురువారం సాయంత్రం సరిగ్గా ఇలాగే జరిగింది. దీని కారణంగా సమీపంలోని అనేకచోట్ల నాలుగు అడుగుల మేరకు నీరు నిలిచిపోయింది. దీంతో పాటు సమీపంలోని పలు బస్తీలు, దాదాపు అన్ని మార్గాలలో వరదనీ రు భారీగా చేరడంలో ఇళ్లలోకి నీరుచేరింది. ఖైరతాబాద్, లక్‌డికాపూల్ చౌరస్తాలు వరదనీటిలో మునగడంతో వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. దీంతో పంజాగుట్ట, బేగంపేట్ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. మలక్‌పేట్‌లో భారీ వర్షం కురిస్తే రైల్వే అండర్ పాస్ వద్ద వరదనీరు వచ్చి చేరడం పరిపాటిగా మారుతోంది. ఆఖరుకు సచివాలయం వద్ద వరదనీరు చేరినా ఈ నీటిని వెంటనే తొలగించే వ్యవస్థ లేక పోవడం గమనార్హం. శివార్లలోని అనేక ప్రాంతాలలోనూ వరదనీరు రహదారులపై చేరడంతో ట్రాఫిక్‌కు ఇక్కట్లు ఎదురవుతున్నాయి. షేక్‌పేట్ మార్గంలో వరదనీరు బీభత్సం సృష్టించి అనేక కాలనీలను జలమయం చేశాయి. దీంతో షేక్‌పేట్ వద్ద గల రెండు ఫ్లై ఓవర్లపై ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఇక నగరం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే బెంగళూరు, విజయవాడ, ముంబాయి జాతీయ రహదారుల పైనా ఇలాంటి పరిస్థితుల్లే వున్నాయి. జాతీయ రహదారుల పక్కన గల చెరువులు వర్షం కురిసిన ప్రతీసారి పొంగుతుండడంతో ఆ నీరంతా రహదారులపై చేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించసాగింది.



### వరద కాలువల పునరుద్ధరణ ఒక్కటే మార్గమంటున్న నిపుణులు

ఇదిలా వుండగా నగరంలో భారీ వర్షం కురిసిన ప్రతీసారి వరదనీరు రహదారులను ముంచెత్తకుండా వుండాలంటే యుద్ధ ప్రాతిపాదికన వరదనీటి కాలువలను పునరు ద్ధరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# తెలంగాణలో నాటుసారా ఆనవాళ్లు లేకుండా చేయాలి

## ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ అన్నారు. తెలంగాణలో నాటుసారా ఆనవాళ్లు లేకుండా చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శుక్రవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు ఇటీవల అధికారులు నిర్వహించిన దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారు చేస్తున్నట్లు బయటపడిందనీ, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటు సారా తయారీ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరించమని ఆదేశించిందని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా చాలా ప్రాంతాల్లో నాటుసారాతో పాటు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లు తేలిందన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ నాటుసారాను ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకుని కార్యాచరణ ప్రారంభించాలన్నారు.

# అమ్మ చావులో.. ఆస్తి పంచాయితీ!



లక్ష్మమ్మ (ఫైల్)

## కుటుంబసభ్యుల మధ్య తేలని తగాదా
## రెండు రోజులు ఫ్రీజర్ బాక్స్‌లోనే మృతదేహం
## ఆస్తి పంపకాల తర్వాతే జరిగిన అంత్యక్రియలు
## దిగజారుతున్న మానవ విలువలకు ఇదో ఉదాహరణ

**నేరేడుచర్లటౌన్, మే 17, ప్రభాతవార్త:** తల్లి తండ్రి కుటుంబసభ్యుల బంధాల కంటే తమకు ఆస్తే ముఖ్యమని తల్లి మృతదేహాన్ని రెండు రోజులపాటు ఫ్రీజర్ బాక్స్‌లో ఇంటివద్ద ఉంచి ఆస్తి తగాదా పరిష్కారమైన తర్వాతనే దహన సంస్కారాలు చేసిన సంఘటన నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలో జరిగింది. నవ మోసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తల్లికి కనుమూసిన తర్వాత కుటుంబసభ్యులు నిర్వహించే దహన సంస్కారాలను నిర్వహించ కుండా తన ఆస్తి కోసం తగాదాలు పెట్టుకున్న కుటుంబ సభ్యుల తీరు దిగజారుతున్న మానవ విలువల పరిస్థితిని తెలియజేస్తున్నాయి. వివరాల లోకి వెళితే గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కందులవారిగూడేనికి చెందిన వేము వెంకట రెడ్డి లక్ష్మమ్మ(80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు చనిపోయారు. దీంతో ఆమె నేరేడుచర్లలో ఉంటున్న చిన్న కుమార్తె వద్ద 5 సంవత్సరాలుగా ఉంటుంది. కాగా లక్ష్మమ్మ ఇటీవల కాలుజారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యాలగూడలోని ఒక ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు.

ఈ సందర్భంలో ఆమె పరిస్థితి విషమంగా మారడంతో ఇంటికి తీసుకెళ్లండి, ఆక్సిజన్‌తోనే ఆమె బతుకుతుందని, ఆక్సిజన్ పైపు తీసివేస్తే చనిపోతుందని వైద్యులు బుధవారం తేల్చి చెప్పారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్‌తోనే చిన్న కుమార్తె తమ ఇంటి వద్దకు తీసుకు వెళ్లింది. ఈనెల 15న రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన్న వెంచర్ వద్ద అంబులెన్స్ పార్క్ చేయించగా లక్ష్మమ్మ ఆక్సిజన్‌తో అందులోనే ఉండిపోయారు. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు అక్కడకు చేరుకొని పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెంకు తీసుకు వెళతానని చెప్పడంతో మిగతా కూతుళ్లు ఆస్తి పంపకాల లెక్కలు తేలే వరకు అంబులెన్స్ కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. ఇదే సందర్భంలో చివరకు రాత్రి 11గం.ల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. ఈ ఘర్షణలో ఎట్టకేలకు పెద్ద మనుషులు కుటుంబసభ్యుల మధ్య ఒక ఒప్పందాన్ని కుదిరించి రాజీ చేశారు. దీంతో కుమారుడు మృత దేహం కందులవారిగూడెంకు తరలించినా అక్కడ కూడా కొడుకు, కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు.

లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షలు వరకు పలువురికి అప్పులిచ్చారు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్న కూతురికి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కొడుకు అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్లు పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకున్న సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు.

తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తలకొరివి పెడతానని మొండికేయడంతో తిరిగి వారి పంచాయితీ మళ్లీ మొదటకొచ్చింది. ఎట్టకేలకు శుక్రవారం పెద్ద మనుషులు నగదు, బంగారం పంపకాన్ని యథావిధిగా కొనసాగించాలని, కుమారుడు అంత్యక్రియలు చేపట్టాలని పంచాయితీ పరిష్కరించి చెప్పడంతో చివరకు అంత్యక్రియలు జరిపారు. ఈ విషయం తెలిసిన ప్రజలు కుటుంబ సభ్యులు ప్రవర్తించిన తీరు పట్ల బాధను వ్యక్తం చేసి ఆస్తి కోసం తల్లి మృతదేహం వద్ద పంచాయితీ చేయడాన్ని తప్పు పడుతూ సమాజంలో కుటుంబ విలువలకు చోటు లేకుండా పోతుందని డబ్బు కోసం దిగజారుడుతనం చేస్తున్న తీరును నిరసిస్తూ ముక్కున వేలు వేసుకొని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# వెంకట్రామిరెడ్డిని డిస్‌క్వాలిఫై చేయండి..
# లేకపోతే ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేస్తా

## సిఇఒను కలిసిన బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు



శుక్రవారం సిఇఒ వికాస్‌రాజ్‌ను బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు కలిసి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** తెలంగాణ సిఇఒ వికాస్‌రాజ్‌ను బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు శుక్రవారం కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి డిస్‌క్వాలిఫై చేయాలంటూ సిఇఒకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక్కో ఓటర్‌కు వెంకట్రామిరెడ్డి రూ.500 పంపిణీ చేశారంటూ రఘునందన్‌రావు తన ఫిర్యాదులో తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా లెక్కలు కట్టి ఎన్వలప్ కవర్‌లలో ఒక్కో గ్రామానికి డబ్బుల పంపిణీ చేశారంటూ రఘునందన్‌రావు ఆరోపించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. 20కి పైగా కార్లు ఉన్నాయని ఫిర్యాదు చేస్తే చేగుంట ఎస్‌ఐ ఒక్క కారును పట్టుకున్నారని, అందులో డబ్బులు దొరికాయన్నారు. దీనిపై సిద్దిపేట సీపీ, మెదక్ ఎస్పీకి సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని చెప్పారు. తెలంగాణలో ఇంకా బిఆర్‌ఎస్ అధికారంలో ఉందని పోలీసులు అనుకుంటున్నారని మండిపడ్డారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో హరీశ్‌రావు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు డబ్బుల పంపిణీ చేశారని ఆరోపించారు. రూ.84లక్షలు 27 పోలింగ్ బూత్‌లకు పంపిణీ చేసే డబ్బులు ఒక్క కారులో దొరికాయని ఆరోపణలు చేశారు. ఇక్కడ న్యాయం జరగకపోతే ఢిల్లీకి పోయి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఎఫ్‌ఐఆర్‌లో వెంకట్రామిరెడ్డి పేరును ఏ5గా చేర్చారనేది ఎలక్షన్ కమిషన్ గుర్తించాలని సూచించారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 926 కేంద్రాలు

## విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు జారీ
## 4.26 లక్షల మంది దరఖాస్తు
## ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి సంబంధించి విద్యార్థుల హాల్ టికెట్లను బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇందుకు సంబంధించి విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినప్పటికీ డౌన్‌లోడ్ హాల్ టికెట్లను అనుమతించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్స్(సీఎస్‌వో)లను బోర్డు కార్యదర్శి ఆదేశించారు. విద్యార్థుల హాల్ టికెట్‌లో ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఫోటో సరిగా ఉందా? లేదా? సంతకం సరిగా ఉందా? పేరు, మీడియం, పరీక్ష రాబోయే సబ్జెక్టుల వివరాలు అన్ని సరిగా ఉన్నాయా? లేదా సరి చూసుకోవాలని.. ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లాలని.. లేదా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డీఐఈవో) దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షలను ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకోగా.. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది, ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 4 నుంచి 8 వరకు నిర్వహిస్తారు.

# అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రోడ్డు ప్రమాదంలో మృతి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), మే 17, ప్రభాతవార్త:** అమెరికాలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రోడ్డు ప్రమాదం నుంచి బయటపడి మరో కారు ఢీకొని దుర్మరణం చెందాడు. అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అబ్బరాజు పృథ్వీరాజ్(30) దుర్మరణం పాలయ్యారు. విద్యుత్తు శాఖ రిటైర్ ఉద్యోగి అబ్బరాజు వెంకటరమణ కుటుంబం హైదరాబాద్ చైతన్య పురి పోలీసు స్టేషన్ పరిధిలోని అలకాపురిలో నివాసం ఉంటున్నారు. అబ్బరాజు వెంకటరమణ 2021లో రెండేళ్ల కిందటే అనారోగ్య కారణంగా మృతి చెందారు. వెంకటరమణ కుమారుడు పృథ్వీరాజ్ ఎనిమిదేళ్లుగా యూఎస్ లోని నార్త్ కరోలినాలో అడ్వోస్ సాఫ్ట్వేర్ కంపెనీ లో ఇంజినీర్ గా పనిచేస్తున్నారు.



పృథ్వీరాజ్ (ఫైల్)

2022 సంవత్సరంలో ఏప్రిల్ 21న శ్రీప్రియతో వివాహం కూడా జరిగింది. భార్యతో కలిసి ఈనెల 15వ తేదీ బుధవారం కారులో ప్రయాణిస్తున్నారు. వర్షం కారణంగా ముందు వెళ్తున్న మరో కారును ఢీ కొట్టారు. అది పల్టీలు కొట్టడం, తమ కారులో బెలూన్లు తెరుచుకోవడంతో దంపతులిద్దరూ సురక్షితంగా బయటపడ్డారు. భార్యను కారులోనే కూర్చోబెట్టి బయటికి వచ్చిన పృథ్వీరాజ్ ప్రమాద ఘటనపై పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం చెరవేస్తుండగా వేగంగా వచ్చిన మరో కారు ఆయన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పృథ్వీరాజ్ మృతి చెందాడు. అమెరికాలో పృథ్వీరాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని సమాచారం తెలిసిన తల్లి, చెల్లెలు విలపించారు. అమెరికాలో పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని ఆదివారం హైదరాబాద్‌కు తీసుకు రానున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు.

# గృహ సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు

## వ్యవసాయ మంత్రి
## తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త :** తెలంగాణలోని పదవీ కాలం ముగిసిన గృహ సహకార సంఘాలు (హౌసింగ్ సొసైటీలు)కు త్వరలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సెక్రటేరియట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కొత్త రైస్ మిల్లుల ఏర్పాటు, మిల్లుల ఆధునీకరణను ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, సెరీకల్చర్, జౌళి శాఖల్లో ఒకే విధమైన కార్పొరేషన్లను ఒకే గొడుగు కిందికి తెస్తామని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తద్వారా అకాల వర్షాల వల్ల రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు గిట్టుబాటు కల్పించేలా ప్రతీ జిల్లాలోనూ వీటిని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నేత కార్మికులకు ఏడాది పొడవునా పని కల్పించేలా చర్యలు తీసుకోనున్నామన్నారు. నేత పరిశ్రమ ఆధునీకరణకు 350 కోట్ల రూపాయలు కేటాయిస్తామని వెల్లడించారు. కోహెడ్ మార్కెట్లో అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మార్కెటింగ్, గిడ్డంగుల సంస్థలకు చెందిన గోడౌన్లపైన సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అంతేకాకుండా బుగ్గపాడు మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో వచ్చే నెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఆర్‌ఎంపిల పేరుతో వైద్యం చేస్తే కఠిన చర్యలు

## తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త :** ఆర్‌ఎంపిలు వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టీఎస్‌ఎంసి) హెచ్చరించింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లింగాపూర్ గ్రామంలో డా.రాజ్‌కుమార్ నేతృత్వంలో టీఎస్‌ఎంసి ప్రత్యేక బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. అక్కడ ఆర్‌ఎంపి వైద్యురాలు మమత ఎలాంటి అర్హతలు లేనప్పటికీ కనకవ్వ అనే మహిళకు హైడోస్ యాంటీబయాటిక్స్ ఇతర మందులను సెలైన్‌లో కలిపి ఇచ్చిన కారణంగా ఆమె ప్రాణాలకు ముప్పు ఏర్పడింది. ఈ విషయంపై టీఎస్‌ఎంసి ప్రత్యేక బృందం బాధితురాలిని ఆరా తీసింది. ఇలాంటి నకిలీ వైద్యులపై నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామనీ, ఇకపై క్రమం తప్పకుండా తనిఖీలు జరిపి ఎన్‌ఎంసి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# రిజర్వేషన్లు పెంచాకే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు నిర్వహించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి.ఆర్.కృష్ణయ్య



సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, లాల్‌కృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కులగణన చేసి ,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాకనే సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడలో నిర్వహించిన వివిధ బిసి సంఘాల సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅథిగా ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తుందని బిసి రిజర్వేషన్లు పెంచకుండా వాటిని నిర్వహించొద్దన్నారు. ఒకవైపు కులగణన చేస్తామని చెప్పి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా బహిరంగ సభల్లో ప్రతిరోజు కులగణన జరుపుతామని, దాని ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు పెంచి బడ్జెట్ కేటాయిస్తామని బిసి ఎజెండా ఎత్తుకుని బిసిల అభిమానం చూరగొంటుంటే ఇక్కడ బిసిలకు అన్యాయం చేయడం తగు న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 42శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు జరపాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. లాల్‌కృష్ణ, గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి దానకర్ణాచారి, జనార్థన్, నందగోపాల్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెఎ పాల్‌పై చీటింగ్ కేసు నమోదు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కిలారి ఆనంద్ పాల్ (కెకె పాల్)పై నగరంలోని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదయ్యింది. గత నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌బి నగర్ నుంచి తనకు ఎంఎల్‌ఏ టికెట్ ఇస్తానని నమ్మించి 50 లక్షల రూపాయలు తీసుకున్న పాల్ ఆ తరువాత తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేశాడని రంగారెడ్డి జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదయ్యింది. కెఎ పాల్‌కు తాను 30 లక్షల రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి మిగతా సొమ్మును పలు దఫాలుగా నేరుగా ఇచ్చానని బాధితుడు పోలీసులకు తెలిపాడు. దీనికి సంబంధించి అతను కొన్ని ఆధారాలను పోలీసులకు ఇచ్చాడు. కాగా ఈ నెల 13వ తేదీన జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పాల్ వైజాగ్ నుంచి పోటీ చేయడం తెలిసిందే.

# హార్డ్‌వేర్ దుకాణంలో అగ్నిప్రమాదం

## రూ.2 కోట్లు ఆస్తినష్టం
## ముగ్గిరిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



హార్డ్‌వేర్ దుకాణంలో కాలి బుడిదైన సామాగ్రి

**వికారాబాద్, మే 17, ప్రభాతవార్త:** హార్డ్‌వేర్ దుకాణంలో విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులను, ఓ వృద్ధురాలిని అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు రెస్క్యూ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ధారూరు మండలం కుమ్మరిపల్లి తాండకు చెందిన నెనావత్ కృష్ణ కొన్ని సంవత్సరాల క్రితం వికారాబాద్‌లోని రామయ్య గూడ రోడ్డులో తన తల్లి నాగలక్ష్మీ పేరుతో హార్డ్‌వేర్ దుకాణం ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నారు. నెనావత్ క్రిష్ణ అతని భార్య, పిల్లలు, తల్లి నాగలక్ష్మీ హార్డ్‌వేర్ దుకాణంపై అంతస్తులోనే నివాసం ఉంటున్నారు. శుక్రవారం తెల్లవారు జామున 3.30 గంటలకు దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికులు పెద్ద ఎత్తున చేరుకుని స్థానిక పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పైఅంతస్తులో ఉన్న తన తల్లి నాగలక్ష్మీ, ఇద్దరు చిన్నారులను కాపాడాలని కోరుతూ అగ్నిమాపక సిబ్బందికి పోలీసులకు బాధితుడు కృష్ణ మొరపెట్టుకున్నారు. సిఐ నాగరాజు, అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ చేసి ఇద్దరు చిన్నారులను, వృద్దురాలిని కాపాడారు. 4 గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను ఆర్పి వేశారు. అప్పటికే దుకాణంలోని సామాగ్రి కాలి బుడిదైంది. దాదాపు రూ.2 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు కృష్ణ తెలిపారు.

**ఆర్థిక సాయం అందించిన పలువురు ప్రముఖులు**

అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు బాధితుడు నెనావత్ కృష్ణను కలిసి పరామర్శించి తోచిన విధంగా ఆర్థిక సహాయం చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకం రెడ్డి బాధితుడికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా వ్యాపారి అశోక్ రూ.10 వేలు, కౌన్సిలర్ సురేశ్ రూ.5 వేలు, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల సైతం ఆర్థిక సాయం అందజేశారు.

# భారత్ విద్యార్థులకు ఫీజు రాయితీల పేరిట టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన కేటుగాడు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు ఆయా యూనివర్శిటీలు జారీచేసే సెమిస్టర్ ఫీజులో పది శాతం రాయితీ ఇస్తానని నమ్మించి ఇక్కడ వున్న విద్యార్థుల తల్లిదండ్రులను నిండా ముంచుతున్న ముగ్గురు కేటుగాళ్ల భాగోతం ఇది. ఈ కేసు కు సంబంధించి ఒక నేరగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత శుక్రవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఎపికి చెందిన కనోలి యా అశోక్ కుమార్ (28) తన మిత్రులు అమెరికాకు చెందిన తరుణ్ రావు, ఢిల్లీకి చెందిన వకార్ లతో కలిసి ఢిల్లీలో పలు కన్సల్టన్సీ కంపెనీలలో పనిచేశాడు. ఈ కంపెనీలు భారత్‌కు చెందిన విద్యార్థులను అమెరికాలోని పలు యూనివర్శిటీలకు పంపుతుంటాయి. ఈ క్రమంలో అశోక్ కు మార్‌కు అమెరికా యూనివర్శిటీలకు సంబంధించి కొంత అవగాహన ఏర్పడింది. దీనినే పెట్టుబడిగా పెట్టిన అశోక్ కుమార్ తన మిత్రులు తరుణ్ రావు, వకార్‌లతో కలిసి మోసాలకు తెరలేపాడు. తనకు అమెరికాలోని చాలా యూనివర్శిటీలు తెలుసునని, అక్కడి అధికారులతో మాట్లాడి సెమిస్టర్ ఫీజులో పది శాతం రాయితీ ఇప్పిస్తానని పలువురిని మోసం చేయసాగాడు.



సిసిఎస్‌కు చిక్కిన కేటుగాడు

అమెరికాలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు భారత్‌లో వున్న విషయాన్ని గ్రహించి వారికి టోకరా వేయసాగాడు. ఇతని మాటలకు నమ్మి నగరంలోని తిరుమల్‌గిరికి చెందిన ఓ వ్యక్తి నాలుగు లక్షల 38 వేల 599 రూపాయలు మోసపోయాడు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు మోసగాళ్ల త్రయంలో అశోక్ కుమార్‌ను అరెస్టు చేశారు. నింది తుడి వద్ద ఒక మొబైల్ ఫోన్‌ను జప్తు చేశారు. కాగా ఈ తరహా మోసాలపట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని డిసిపి శ్వేత కోరారు.

# బిఆర్‌ఎస్ పార్టీ ఉండదన్న వ్యాఖ్య సమంజసం కాదు

## కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి ఆసక్తికర ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 17:** తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ ఉండదు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అనడం సమంజసం కాదని కాంగ్రెస్ నేత,మాజీ ఎంపీ విజయశాంతి అన్నారు. బిఆర్‌ఎస్‌పై కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఎక్స్(ట్విట్టర్) వేదికగా ఖండించారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ అనే పార్టీ ఇక ఉండదు అని అంటున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుల వారి అభిప్రాయం సమంజసం కాదని, ప్రాంతీయ భావోద్వేగాలు ప్రజా మనోభావాలను వారి ఆత్మాభిమానం వైపు నడిపిస్తూనే వస్తుండటం దక్షిణాది రాష్ట్రాల సహజ విధానం అని తెలిపారు.

ఇది అర్థం చేసుకోకుండా వ్యవహరించే వారికి... దక్షిణాది దశాబ్దాలుగా కరుణానిధి, ఎంజీఆర్, ఎన్టీఆర్,రామకృష్ణ హెగ్డే, జయలలితల నుంచి ఇప్పటి బిఆర్‌ఎస్,వైసీపీ దాకా ఇస్తున్న రాజకీయ సమాధానం విశ్లేషించుకోవాల్సిన తప్పని అవసరం ఉందన్నారు. ఎన్నడైనా ఇది వాస్తవమన్నారు. దక్షిణాది స్వీయ గౌరవ అస్థిత్వ (ఆత్మగౌరవం) ఉందన్న సత్యం కాంగ్రెస్ అర్థం చేసుకున్నట్లు... బిజెపి కనీసం ఆలోచన చేయలేదని కిషన్‌రెడ్డి మాటల ద్వారా తెలుస్తుందన్నారు. ఆమె చివరలో హరహర మహాదేవ్, జై తెలంగాణ అంటూ ముగించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నేతగా ఉన్న విజయశాంతి బిఆర్‌ఎస్‌పై చేసిన విమర్శలకు స్పందించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. దక్షిణాది మీద ఉన్న ప్రేమతో కౌంటర్ ఇచ్చారా? లేక కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు అభించట్లేదని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

# పోలీసు అధికారిగా మారి.. మహిళ నుంచి రూ.60 లక్షలు కాజేసిన సైబర్ నేరగాడు

## గంటలోనే సొమ్మంతా జప్తు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో!

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల మాయమాటలతో అమాయకులను బెదిరించి దోచుకోవడం ఆగడంలేదు. అయితే ఇదే సమయంలో దీనిపై బాధి తులు వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేస్తే చాలావరకు నేరాలను నివారించే వీలుండడంతో పాటు వారు పోగొట్టుకున్న సొమ్ములో చాలా వరకు జప్తు చేసే అవకాశం వుంది. కొన్నిసార్లు మొత్తం సొమ్ము నేరగాళ్ల బ్యాంకు ఖాతాలో వుండగానే పోలీసులు జప్తు చేస్తున్నారు. ఇలాంటి ఓ ఘటన ఇది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలో నివసించే ఓ మహిళకు ఈ నెల 15వ తేదీ రాత్రి మహారాష్ట్ర నుంచి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి తాను మహారాష్ట్రకు చెందిన పోలీసు అధికారినని, మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందని, ఈ కేసు నుంచి బయటపడాలంటే తనకు వెంటనే భారీగా డబ్బులు ముట్టచెప్పాలని డిమాండ్ చేశాడు. ఆరోజు రాత్రంతా ఆ నేరగాడు సదరు మహిళతో స్కైప్ వీడియో ద్వారా పలుమార్లు బెదిరించి చివరకు 60 లక్షల రూపాయలు ఫోన్ ద్వారా పలుదఫాలు రాబట్టుకున్నాడు. దీనిపై బాధిత మహిళ మరుసటి రోజున అంటే ఈ నెల 16వ తేదీన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫోన్ చేసి తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పింది. దీనిపై హెల్ప్‌లైన్ సిబ్బంది వెంటనే స్పందించి బాధిత మహిళ వివరాలు తీసుకుని ఆమె ఫోన్ ద్వారా నగదు బదలాయింపు జరిగిన బ్యాంకు వివరాలను సిఎఫ్‌సిఎఫ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్ ద్వారా తెలుసుకున్నారు. ఆ నగదు బదలాయింపు ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా జరిగిందని తెలుసుకుని, ఇవి ఏ బ్యాంకు ఖాతాకు వెళ్లిందో కూడా నిమిషాల వ్యవధిలోనే తెలుసుకున్నారు. అనంతరం దీనిపై ఎస్ బిఐ అధికారులతో పాటు నగదు వెళ్లిన బ్యాంకు అధికారులకు సమాచారం అందించి ఆ ఖాతాలో వున్న బాధిత మహిళకు చెందిన 60 లక్షల రూపాయలను సైబర్ నేరగాడు విత్‌డ్రా చేయకుండా చూడగలిగారు. దీంతో బాధిత మహిళ సైబర్ నేరగాడి మాటలకు భయపడి ఇచ్చిన 60 లక్షల రూపాయలు వెనక్కి వచ్చినట్లయ్యింది. ఇదంతా కేవలం గంట వ్యవధిలోనే జరగడం గమనార్హం. కాగా ఈ కేసులో బాధిత మహిళ ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఆమె పోగొట్టుకున్న 60 లక్షల రూపాయల నగదును నేరగాడు కాజేయకుండా ఆపడంలో కీలకంగా వ్యవహరించిన 1930 కాల్ సెంటర్ ఎస్‌ఐ శిరీషా కానిస్టేబుళ్లు రెహమాన్, కృష్ణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖా గోయల్ అభినందించి వారికి రివార్డు ప్రకటించారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు ఎవరూ భయపడవద్దని, ఒకవేళ ఎవరైనా మోసపోతే వెంటనే 1930కి ఫోన్ చేయాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖాగోయల్ కోరారు.

# వరుణ్ సందేశ్ 'నింద' టీజర్

కాండ్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల ఆధారంగా 'నింద' అనే చిత్రం రాబోతోంది. వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈమూవీ టీజర్‌ను విలక్షణ నవీన్ చంద్ర విడుదల చేశారు. టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. 'జీవితంలో కొన్నిసార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు' అనే డైలాగ్‌తో మొదలైన ఈ టీజర్‌లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్ ఎంతో న్యాచురల్‌గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్



అయితే మూడ్‌కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. **నటీనటులు:** వరుణ్ సందేశ్, అనీ, తనికెళ్ల భరణి, భద్రం, సూర్య కుమార్, చత్రపతి శేఖర్, మైమ్ మధు, సిద్దార్థ్ గొల్లపూడి, అరుణ్ దలై, శ్రేయా రాణి రెడ్డి, క్యూ మధు, శ్రీరామ్ సిద్దార్థ్ కృష్ణ, రాజ్ కుమార్ కుర్రా, దుర్గా అభిషేక్ తదితరులు. **సాంకేతిక బృందం: బ్యానర్:** ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్, **నిర్మాత:** రాజేష్ జగన్నాథం, **రచన, దర్శకత్వం:** రాజేష్ జగన్నాథం, **సంగీతం:** సంతు ఓంకార్. **కెమెరామెన్:** రమీజ్ నవీత్, **ఎడిటింగ్:** అనిల్ కుమార్, **కాస్ట్యూమ్ డిజైనర్:** అర్చనా రావు, **సౌండ్ డిజైన్:** సింక్ సినిమా, **పిఆర్వో:** ఎస్ఆర్ ప్రమోషన్స్ (సాయి సతీష్).

# థియేటర్ల బంద్ ఎగ్జిబిటర్స్ వ్యక్తిగత నిర్ణయం..

**ఫిలిం ఛాంబర్‌కు ఎలాంటి సంబంధం లేదు..**



తెలంగాణ రాష్ట్రంలో రెండు వారాల పాటు సినిమా థియేటర్స్‌లో ప్రదర్శనలు నిలిపివేస్తున్నట్లు థియేటర్స్ యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ ప్రకటనపై తాజాగా తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్పందించింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లను మూసివేయాలన్నది ఎగ్జిబిటర్ల వ్యక్తిగత నిర్ణయం. ఈ నిర్ణయం తీసుకునే ముందు ఎగ్జిబిటర్స్ తమను సంప్రదించలేదు' అని ఫిలిం ఛాంబర్ ఒక నోట్ విడుదల చేసింది. ఈ నిర్ణయం ఎగ్జిబిటర్స్ వ్యక్తిగతంగా తీసుకున్నారని దీనిపై తెలంగాణ ఫిలిం ఛాంబర్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షురాలు సునీల్ నారంగ్, సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి ప్రకటన విడుదల చేశారు.

# 'లవ్ మీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగమల్లి నిర్మించిన చిత్రం 'లవ్ మీ'. ఈ చిత్రాన్ని అరుణ్ భీమవరపు దర్శకత్వాన్ని వహించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రపంచ వ్యాప్తంగా మే 25న రిలీజ్ చేస్తున్నారు.

దిల్‌రాజు మాట్లాడుతూ, అరుణ్, నాగ ఈ చిత్రానికి బలం. ఇంత వరకు నేను దర్శకుల్ని పరిచయం చేశాను. మొదటిసారి నాగను నిర్మాతగా పరిచయం చేస్తున్నాను. ఆడియెన్స్‌కు నచ్చితేనే సినిమా హిట్ అవుతుంది. మే 25న ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చి పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. సినిమా టీం అందరికీ థాంక్స్. అరుణ్ భీమవరపు మాట్లాడుతూ, ఈ మూవీతో ఓ దర్శకుడి పుట్టుకను చూడబోతున్నారు. సీతమ్మ, సతీదేవి ఇలా అందరూ చనిపోయే దేవతలు అయ్యారు. దివ్యవతి చనిపోయి దెయ్యం ఎందుకు అయింది. అంటూ అర్జున్ చేసే ప్రయాణమే ఈ చిత్రం. అర్జున్ అనే పాత్రలో ఆశిష్ కనిపిస్తాడు. అర్జున్ కారెక్టర్‌లో శివుడి రిఫరెన్సులు కనిపిస్తాయి. వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, 'లవ్‌మీ' ఇఫ్‌యు డేర్ ట్రైలర్ ఇప్పుడే రిలీజ్ అయింది. ఇదొక డార్క్ లవ్‌స్టోరీ, షాకింగ్ ఎలిమెంట్స్, ప్రేమ, రొమాన్స్, థ్రిల్స్ ఇలా అన్ని అంశాలుంటాయి. పీసీ శ్రీరామ్‌గారి విజువల్స్, కీరవాణిగారి మ్యూజిక్, అవినాష్ గారి అద్భుతమైన సెట్స్ అన్నీ ఆశ్చర్యపరుస్తాయి.

ఆశిష్ మాట్లాడుతూ, ఇంత మంచి స్క్రిప్ట్‌ను నాకు ఇచ్చిన అరుణ్, నాగలకు కృతజ్ఞతలు. మా చిత్రానికి మేజర్ అస్సెట్ అయిన పీసీ శ్రీరామ్, కీరవాణి గార్లకు కృతజ్ఞతలు. టీజర్, ట్రైలర్ బాగుంటే సినిమాను చూస్తారు. సిమ్రాన్ చౌదరి మాట్లాడుతూ, స్కిల్ రీకన్‌స్ట్రక్షన్ ఆర్టిస్ట్ పాత్రలో ఈ చిత్రంలో కనిపిస్తాను. దిల్‌రాజు గారి ప్రొడక్షన్స్‌లో పని చేయడం ఆనందంగా ఉంది. నాకు మంచి పాత్రను ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు. మే 25న చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.



రవికృష్ణ మాట్లాడుతూ, 'విరూపాక్ష చేసిన టైంలో ఎలాంటి ఫీలింగ్ కలిగిందో ఈ మూవీని చేసినప్పుడు కూడా అలాంటి ఫీలింగే కలిగింది. ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. వైష్ణవి, ఆశిష్‌లతో పని చేయడం ఆనందంగా ఉంది. మే 25న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.




# తొలివారంలోనే బ్రేక్ ఈవెన్ సాధించిన 'కృష్ణమ్మ'

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ తాజా చిత్రం 'కృష్ణమ్మ'తో మరోసారి అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ చిత్రంగా 'కృష్ణమ్మ' మే 10న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను రిలీజ్ చేసిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్స్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని విడుదల చేశాయి. సత్యదేవ్‌లో నటుడిని కొత్త కోణంలో ఈ చిత్రం ఆవిష్కరించింది. రగ్డ్ పర్సనాలిటీ, రస్టిక్ యాక్షన్ సన్నివేశాలలో సత్యదేవ్ ఆడియెన్స్ మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కోటిరూపాయల గ్రాస్ వసూళ్లను సాధించి 'కృష్ణమ్మ' తొలి రోజునే బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసింది. అలాగే తొలి 5రోజుల్లో రూ.5.4కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించడంతో సత్యదేవ్ కెరీర్‌లోనే బెస్ట్ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. 'కృష్ణమ్మ' తొలి ఆట నుంచే ఇటు ప్రేక్షకులు, అటు విమర్శకుల నుంచి మంచి టాక్ సంపాదించుకున్న ఈ మూవీ విజయ యాత్రను కొనసాగించింది. యాక్షన్ మూవీగా 'కృష్ణమ్మ' మూవీ ఆడియెన్స్‌ను చక్కగా ఎంగేజ్ చేస్తూ థియేటర్స్‌లో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ కొమ్మలపాటి ఈచిత్రాన్ని నిర్మించారు. సత్యదేవ్ హీరోగానటించిన ఈచిత్రంలో లక్ష్మణ్ మీసాల, రఘుకుంచె, అతీరా రాజ్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో అలరించారు. వి.వి. గోపాలకృష్ణ సినిమాను డైరెక్ట్ చేశారు. కాలభైరవ సినిమాకు సంగీతాన్ని, సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీని అందించారు.



# 'లగ్గం' డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభం!

సుభిషి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేష్ చెప్పాల రచన- దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే సంబరాన్ని, విందుని, చిందుని, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది పెళ్లి కల్చర్ ఫ్యామిలీ డ్రామా. ప్రతి ఒక్కరూ ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. కొత్త ఎక్స్‌పీరియన్స్ కళ్లముందు ఉంచే ఈ చిత్రం కొన్ని తరాలు గుర్తుంచుకునే చిత్రమవుతుందని దర్శకుడు రమేష్ చెప్పాల తెలిపారు.

ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రసాద్ ల్యాబ్‌లో ప్రారంభం అయ్యాయి. నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా స్టార్ట్ అయిన ఆ కార్యక్రమంలో సాయి రోనక్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సీనియర్ ఆర్టిస్టులు రోహిణి, ఎల్.బి.శ్రీరామ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ **మాటలు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:** రమేష్ చెప్పాల, **సంగీతం:** చరణ్ అర్జున్. **ఎడిటర్:** బొంతల నాగేశ్వర రెడ్డి. **కెమెరామెన్:** బాల్‌రెడ్డి, **ఆర్ట్:** కృష్ణ, **సాహిత్యం:** కాసర్ల శ్యామ్, సంజయ్ మహేశ్ వర్మ, **కొరియోగ్రఫీ:** అజయ్ శివశంకర్. **నటీనటులు:** సాయిరోనక్, ప్రగ్యా నగ్రా, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి, శ్రీరామ్, కృష్ణుడు, రఘుబాబు, రచ్చరవి, కనుకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ, లక్ష్మణ్ మీసాల, ప్రభావతి, కంచరపాలెం రాజు, ప్రభాస్ శ్రీను, సత్తన్న తదితరులు.



# మే 24న 'రాజు యాదవ్' విడుదల

బుల్లితెర కమల్ హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజు యాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మాడ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో విడుదల చేయబోతున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ బ్యాంకింగ్‌తో రాజు యాదవ్ చాలా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. 'రాజు యాదవ్ లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో అలరించనుంది. సాయిరామ్ ఉదయ్ డీవోపీగా పనిచేస్తున్న ఈ చిత్రానికి బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటర్, **నటీనటులు:** గెటప్ శ్రీను, అంకిత ఖరత్, ఆనంద చక్రపాణి, రాకెట్ రాఘవ, మిర్చి హేమంత్, జబర్దస్‌నసన్నీ, సంతోష్ కల్వచెర్ల, శ్రీరామ్, కళ్యాణ్ భూషణ్, శ్రీమణి, పవన్ రమేష్, ఉత్తర ప్రశాంత్ తదితరులు. **సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం:** కె. కృష్ణమాచారి, **నిర్మాతలు:** ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి, ఏపీ, తెలంగాణ రిలీజ్: **బన్నీ వాస్, బ్యానర్లు:** సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్ టైన్‌మెంట్, **సంగీతం:** హర్షవర్ధన్ రామేశ్వర్, **డీవోపీ:** సాయిరామ్ ఉదయ్ డి.ఎఫ్.టిక్, **సాహిత్యం:** చంద్రబోస్, కాసర్ల శ్యామ్, **ఎడిటర్:** బొంతల నాగే శ్వరరెడ్డి, **ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:**విప్లవ్, **గాయకులు:**చంద్రబోస్, రామ్‌మిరియాల, రాహుల్‌సిప్లిగంజ్, మంగ్లీ, యసస్వి కొండేపూడి, **కొరియోగ్రఫీ:**జిత్తు మాస్టర్.



# లారీ చాప్టర్ -1 ఫస్ట్ లుక్ విడుదల

కింగ్ మేకర్ పిక్చర్స్ పతాకంపై శ్రీకాంత్ రెడ్డి అసం హీరోగా నటిస్తూ కథ, స్టంట్స్,సంగీతం, దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం 'లారీ చాప్టర్-1' చెన్నై లొయోలా కాలేజీలో డైరెక్షన్ కోర్స్ చేసి హైదరాబాద్ వచ్చి పలు చిత్రాల్లో వివిధ శాఖలలో పనిచేసి ప్రావీణ్యం పొందాడు. తర్వాత యూట్యూబ్‌లో తన వీడియోలతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకుని మంచి పాపులారిటీ సంపాదించి ఇప్పుడు 'లారీ చాప్టర్-1' అనే చలనచిత్రంలో వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆసం మాట్లాడుతూ, యూట్యూబ్‌లో మంచి వీడియోలు చేశాను. చాలా వ్యూస్ వచ్చాయి. మంచి పాపులారిటీ వచ్చింది. అలాగే చాలా సినిమాలకు వివిధ శాఖలలో పని చేశాను. ఇప్పుడు 'లారీ చాప్టర్-1' అనే సినిమాతో మీ ముందుకు



వస్తున్నాను. నా చిత్రంలోని మొదటి పోస్టర్‌ను విడుదల చేస్తున్నాను. సినిమా ఫస్ట్‌కాపీసిద్ధంగా ఉంది. త్వరలో విడుదలచేస్తాను. నా మొదటి సినిమా అందరికీ నచ్చుతుంది' అని తెలిపారు. **చిత్రం పేరు:** లారీ చాప్టర్ -1, **నటీనటులు:** శ్రీకాంత్ రెడ్డి ఆసం, చంద్రశిక, రాఖీసింగ్ తదితరులు. **బ్యానర్:** కింగ్ మేకర్స్ పిక్చర్స్, **కెమెరామెన్:** తాడిపత్రి నాగార్జున, **పిఆర్ఒ:** పాల్ పవన్, **నిర్మాత:** ఆసం వెంకట లక్ష్మి, **కథ, స్టంట్స్, ఎడిటర్, సంగీతం, దర్శకత్వం:** శ్రీకాంత్ రెడ్డి ఆసం.

# 'వృషభ' ట్రైలర్ అండ్ లిరికల్ సాంగ్ లాంచ్!

వీకే మూవీస్ అండ్ శ్రీ జెపి ప్రొడక్షన్స్ పతాకాలపై జీవన్ రెడ్డి, అలేఖ్య జంటగా ఉమా శంకర్ రెడ్డి నిర్మాతగా మల్లికా రెడ్డికో - ప్రొడ్యూసర్‌గా, అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'వృషభ'. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, లిరికల్ సాంగ్ లాంచ్ కార్యక్రమం దివంగత నటుడు జయప్రకాష్ రెడ్డిగారి జయంతి సందర్భంగా ప్రసాద్ లాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన సీనియర్ దర్శకుడు వి.సముద్ర మాట్లాడుతూ, ట్రైలర్‌తో పాటు ఒకపాట విన్నాం చాలా బాగున్నాయి. దర్శకుడికి ఈ చిత్రం పేరు తేవాలని కోరుకుంటూ నిర్మాతకు శుభాకాంక్షలు అన్నారు. దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, ట్రైలర్ చూడగానే ఇది డిఫరెంట్ సబ్జెక్ట్ అనిపించింది. సీనియర్ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ట్రైలర్, విన్న పాట, టైటిల్ చాలా బావున్నాయి. కళ పట్ల అభిమానంతో ఈ టీమ్ సినిమా చేసినట్లు అర్థమవుతోంది. లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, జయప్రకాష్ రెడ్డి గారి కూతురు ఈ సినిమాతో కో ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు. ట్రైలర్, మ్యూజిక్ బాగుంది. గోమాత మీద సినిమా తీయడం ఇదే ప్రథమం. ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నా' అన్నారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ, జేపీ గారి కుమార్తె మల్లికారెడ్డి కోసం ఈ ప్రోగ్రామ్‌కి వచ్చాను. ఇలాంటి కథలతో సినిమాలు మరెన్నో చేయాలని కోరుకుంటూ ఈ టీమ్ అందరికీ నా శుభాకాంక్షలు' అన్నారు. నటుడు శివారెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. హీరో, హీరోయిన్స్ చాలా నేచురల్‌గా కనిపించారు. దర్శకుడు టాలెంట్ ఏంటో ట్రైలర్ చూస్తే అర్థమైందన్నారు. విశ్వకార్తికేయ మాట్లాడుతూ, వృషభ ట్రైలర్ చాలా కొత్తగా అనిపించింది అన్నారు. శబరి నిర్మాత మహేంద్ర మాట్లాడుతూ, నిర్మాతలు ఒక ఫ్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ట్రైలర్,సాంగ్ చాలా బావుంది అన్నారు. చిత్ర నిర్మాత ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ, నాలుగేళ్ల పాటు ఈ స్టోరీ





రాసుకున్నాం. ఎన్నో రాత్రులు ఈ సినిమా కోసం శ్రమించాం. 85శాతం సినిమా పూర్త యింది. దర్శకుడు ఎక్కడా రాజీ పడకుండా సినిమా చేశారు. టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. సినిమా కోసం ఎందాకైనా వెళ్తే వ్యక్తి మా హీరో, అలాగే మా హీరోయిన్ కూడా ఎంతో కష్టపడ్డారు అన్నారు.

# విష్ణు మంచు 'కన్నప్ప'లో కాజల్ అగర్వాల్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతీ ఒక్క అప్డేట్ అంచనాలు పెంచేస్తోంది. రీసెంట్‌గా బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ముగించేసుకోవడం, ఆ తరువాత డార్లింగ్ ప్రభాస్ సెట్‌లోకి రావడం.. ఇలా ప్రతీ ఒక్క అప్డేట్‌తో కన్నప్ప నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతూనే వస్తోంది. తాజాగా కన్నప్పకు సంబంధించిన మరో అప్డేట్ నెట్టింట్లో వైరల్ అయింది. కన్నప్ప చిత్రంలోని ఓ కీలక పాత్రలో కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఈ మేరకు నెట్టింట్లో ట్రెండ్ అవుతోంది. అల్రెడీ విష్ణు మంచు, కాజల్ కలిసి ఇదివరకు మోసగాళ్లు మూవీని చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇలా మంచు విష్ణు టైటిల్ రోల్‌లో చేస్తోన్న కన్నప్ప చిత్రంలో కాజల్ ఓ కీ రోల్‌ను పోషిస్తున్నారు.

కలెక్షన్ కింగ్ డా.మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ కన్నప్ప చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ ఎక్కువగా న్యూజిలాండ్‌లోని అందమైన ప్రదేశాల్లో చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. మే 20న కేన్స్‌లో జరిగే ఫిల్మ్ ఫెస్టివల్‌లో టీజర్‌ను లాంచ్ చేయబోతోన్న సంగతి తెలిసిందే.



# షాంపూ చేసే ముందు సహజ చికిత్స



వాతావరణ కాలుష్యం మన కురులపై చూపే దుష్ప్రభావమెంతో ! దానితోడు రసాయనాలు ఎక్కువ. ఉండే షాంపూలను వాడితే జుట్టు మరింత పాడవుతుంది. మరేం చేద్దామంటారా? తలస్నానానికి ముందు ఈ చికిత్సలు ప్రయత్నిస్తే సరి.

- కప్పు నీటిలో కొన్ని వేపాకులు, 10-15 తులసి ఆకులు వేసి మరిగించాలి. గోరువెచ్చగా అయ్యాక నీటిని వడకట్టి పక్కన ఉంచాలి. ఆకులను మిక్సీ పట్టి, ఆ మిశ్రమంతోపాటు 3 స్పూన్ల కలబంద గుజ్జును ఆ నీటికి కలపాలి. ఆపై మాడు నుంచి కురుల వరకు దీన్ని పట్టించి, పావుగంటయ్యాక తలస్నానం చేస్తే సరి. ఇది తలపై ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంతోపాటు కురులు చిట్లడాన్నీ నివారిస్తాయి.
- శీకాయ, ఉసిరి ప్యాక్ కూడా కురులకు దివ్యౌషధం. అయితే దీని తయారీకి రెండు రోజులు కేటాయించాలి మరి. ఒక ఇనుప కడాయి తీసుకొని సమపాళ్లలో రెండు పొడులనూ తీసుకొని నీటిలో నానబెట్టాలి. రెండోరోజు మాడు, కురులకు పట్టించి, మృదువుగా రుద్దాలి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేసి చూడండి. మెరిసే కురులు సొంతమవుతాయి. ఇవి చుండ్రునీ నివారిస్తాయి.
- ముల్తానీ మట్టి మోముకి చేసే మేలెంతో మనకు తెలుసు. మాడునీ ఆరోగ్యంగా ఉంచుతుందని తెలుసా? రెండు స్పూన్ల ముల్తానీ మట్టికి మజ్జిగను కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. అయిదు నిమిషాలు పక్కన పెట్టి, తర్వాత తలకు రాసుకోవాలి. ఆరాక చల్లని నీటితో తలస్నానం చేయాలి. జుట్టు బరకగా, పొడిబారుతున్నట్లు కనిపిస్తోంటే దీన్ని ప్రయత్నించండి. వాటికి తేమను అందించి మృదువుగా చేయడమే కాదు.. చెమట కారణంగా ఏర్పడే దురద, దద్దుర్లనూ తగ్గిస్తుంది. □

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే..

**ఆటోఇమ్యూన్ డిసీజెస్.. మనల్ని రక్షించాల్సిన వ్యాధినిరోధక కణాలే మనపై దాడిచేస్తే వచ్చే వ్యాధులివి. వాటిపై సామాన్యులకు అవగాహన తెస్తూ వైద్యురాలిగా శెభాష్ అనిపించుకుంటున్నారు వేంపల్లెకు చెందిన డాక్టర్ ఎన్ఆర్ స్వాతి సాయి.**



మాది కడప, నాన్న వైద్యశాఖలో ప్రభుత్వోద్యోగిగా పనిచేసేవారు. వైద్యవృత్తిపై మమకారంతో.. కుటుంబంలో ఒక్కరినైనా వైద్యులుగా చూడాలని తపించేవారాయన. నేనే ఆ కల నెరవేర్చాలని, మెడిసిన్ చదివా, కర్నూలు మెడికల్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ఆటోఇమ్యూన్ వ్యాధి బారిన పడిన కొన్ని కేసులు చేశా. చాలామంది వ్యాధి ముదిరిన తరవాత రావడం చూసి బాధనిపించింది. అవగాహన ఉంటే ఇలా కాదుగా అనుకున్నా. ఎందుకంటే ఈ వ్యాధులు వైరస్‌వల్లో, బ్యాక్టీరియా వల్లో వచ్చేవి కావు. మనలోని వ్యాధినిరోధక కణాలే మనపై దాడిచేసి ఈ వ్యాధులు రావడానికి కారణమవుతాయి. వేంపల్లె మండలం తాళ్లపల్లె పిహెచ్‌సిలో డాక్టర్‌గా విధులకు హాజరవుతూనే.. వీటికి సంబంధించిన లోతైన సమాచారంకోసం వెతికాను. అంతర్జాలంలోనూ అరకొర సమాచారమే ఉంది. దాంతో పుస్తకాలు చదివీ, సీనియర్ల



అనుభవాలను అడిగి తెలుసుకునీ సొంతంగా సమాచారం సేకరించా. తీరిక సమయంలో ఇందుకు సంబంధించి నోట్స్ రాసుకున్నా. సామాన్యులకు కూడా అర్థమవ్వాలని నా పేరుతో ఒక యూట్యూబ్ ఛానెల్‌ని ప్రారంభించి.. రెండు వారాల్లో 62 ఆటోఇమ్యూన్ వ్యాధుల గురించిన వీడియోలు పంచుకున్నా. వీటి ప్రాధాన్యం గుర్తించిన 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్', ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు అవార్డులు, ప్రశంసాపత్రాలు అందించాయి. ఎంబిబిఎస్ చదువుతున్నప్పుడే గ్రామస్తులకు సొరియాసిస్, కీళ్లనొప్పులు, రక్తహీనత, థైరాయిడ్ వంటివాటిపై అవగాహన కల్పించేదాన్ని. అప్పటి అనుభవం ఈ వీడియోలు చేసేటప్పుడు బాగా ఉపయోగపడింది. ప్రజల నుంచీ చక్కటి స్పందన వస్తోంది. మహిళాదినోత్సవం రోజున డిఎంహెచ్‌వో చేతుల మీదుగా ఉత్తమ వైద్యాధికారిణిగా అవార్డు తీసుకోవడం గర్వంగా అనిపించింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కట్టించి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా. □

# అందమైన చిరుత ఫ్యాషన్





ఫ్యాషన్ ప్రపంచమంతా ఒక వృత్తంలో తిరుగుతుంది. అలనాటి అందాలే కొత్త రూపుదాల్చుకుని తిరిగొస్తాయి అన్నా అందరి మాట. అది ఏ విషయంలోనైనా సరే కానీ.. లెపర్‌నడ ప్రింట్ విషయంలో మాత్రం కాదు అంటారు ఫ్యాషనిస్టులు. అదెప్పుడూ ట్రెండ్‌లో భాగమే.. కాస్త కనుమరుగైనా తిరిగి అంతే అందంగా దూసుకొస్తుంది అంటారు వాళ్లు. అవును మరి.. ఈనాటిదా ఈ ఫ్యాషన్. చిరుత పులి చర్మాన్ని పోలినట్టుండే ఈ ఫ్యాషన్ 1940ల్లో తొలిసారి హాలీవుడ్ తెరమీదకి వచ్చింది. అక్కడి నుంచి ప్రపంచమంతా ప్రయాణించింది. డేరింగ్ స్టైల్ అంటూ ఇప్పటికీ ఈ ట్రెండ్‌పై మనసు పారేసుకుంటున్నారంతా. అంతెందుకు, మొన్నటికి మొన్న హాలీవుడ్ తారలు అలా రెడ్ కార్పెట్ మీద మొరిపించారో లేదో.. మన డిజైనర్ల చేతికీ పని వచ్చింది. అందుకే ఫ్యాషన్ వీక్‌ల్లో తెగ సందడి చేస్తోంది. లావు, సన్నం, మధ్యస్థం..శరీరాకృతి ఏదైనా నప్పేయడం ఈ ప్రింట్ ప్రత్యేకం. కాబట్టే మన తారలూ పార్టీలైనా, హాలిడే టూర్లైనా 'లేడీ చిరుత'ల్లా సిద్ధమై అందరి దృష్టీ ఆకర్షించేస్తున్నారు. అలా 2024 ప్రపంచవ్యాప్త ట్రెండింగ్ దుస్తుల్లో లెపర్‌నడ ప్రింట్ సింహ భాగాన్ని ఆక్రమించేసింది. అంతలా అలరిస్తున్న ఫ్యాషన్..అమ్మాయిల దృష్టిని ఎలా దాటిపోతుంది చెప్పండి? అందుకే వారికి తగ్గట్టుగా స్కర్ట్స్, జాకెట్స్, ఫ్రాక్స్, టాప్స్, చీరలు.. అన్ని రకాల్లోనూ ఫ్యాషన్ డిజైనర్లు ఈ ప్రింట్‌ని తీసుకొచ్చారు.









# పాలతో అందం ఆరోగ్యం !

**పాలు పోషకాలతో** నిండి ఉంటాయి చిన్నా, పెద్దా.. అందరూ క్రమం తప్పకుండా తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం. పాలలోని పోషకాలు మనకు శక్తితోపాటు రక్షణనూ ఇస్తాయి. మరి ఈ పాలలో ఉండే మరిన్ని సుగుణాలేంటో చూద్దామా..



- పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. వీటిలోని క్యాల్షియం దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ నుంచి కాపాడుతుంది.
- మాంసకృత్తులు కండరాలు బలపడటానికి దోహదపడతాయి. రోజూ రాత్రిపూట గ్లాసు పాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది. కండరాలన్నీ సాంత్వన చెందుతాయి కూడా.
- బరువు తగ్గాలనుకునేవారికిపాలు చక్కటి ఎంపిక. గోరువెచ్చని పాలలో కాస్తంత పసుపు వేసుకుని తాగితే గొంతునొప్పి, జలుబు దూరమవుతాయి.
- పోషకాలుండే పాలను రోజూ రెండు పూటలా తాగితే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.
- పాలలోని విటమిన్లు, మినరల్స్ ఒత్తిడిని తగ్గిస్తాయి.
- బడలికగా, అలసటగా అనిపించినప్పుడు ఓ గ్లాసు పాలు తాగి చూడండి. నిస్సత్తువ వెంటనే పోతుంది.
- క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే శరీరం డీ హైడ్రేట్ అవదు. □

# ఆకలి లేకపోవడం-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**జాగ్రత్తలు-హోమియో చికిత్స :** సహజంగా ఆకలిని పెంచే విధంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి. తరుచుగా కొద్ది కద్దిగా 6-8 సార్లు ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని టైమ్ ప్రకారం తీసుకోవాలి. సోంపు మెంతుల టీ, అల్లం టీ, తులసి టీ, పిప్పరమెంట్ టీ తీసుకోవచ్చు. దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, ధనియాలు, పుదీనా వాడడం వల్ల పొట్ట ఉబ్బరం తగ్గి ఆకలి పెరుగుతుంది. కొత్తిమీర రసం గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్‌ని ప్రేరేపించి ఆకలిని పెంచుతుంది. వాము, జిలకర్ర, ఆవాలు, నల్లఉప్పు, నెయ్యి, కొబ్బరి నీళ్ళవల్ల లాలాజలం, జీర్ణ రసాలు ఎక్కువై ఆకలిని కల్గిస్తోంది. పిషి ఆయిల్, సప్లిమెంట్స్, మజ్జిగ, ఇంగువ, బి కాంప్లెక్స్ విటమిన్లు, తాజాపండ్లు, నానపెట్టిన గింజలు, కొబ్బరి, నువ్వులు, చిక్కీలు తీసుకోవచ్చు. భోజనానికి అరగంట ముందు నీళ్ళు త్రాగడం, 4-5 ఖర్జురాలు, 2-3 యాలకులు నమిలి మ్రింగాలి. పెరుగులో తిరిమిన పిచ్చ ముల్లంగిని తినాలి. వెల్లుల్లి, పచ్చి తెల్ల ఉల్లిపాయలు, దోసకాయ, ఉసిరి, టమోటాలు, ఉసిరి, వెజటబుల్ సూప్స్, పాల ఉత్పత్తులు, బంగాళాదుంపలు, చింతపండు, ఖర్జురాలు, ఓట్స్, మిల్లెట్స్ జీర్ణక్రియని పెంపొందించి ఆకలిని పెంచుతాయి.



ద్రాక్ష, ఆపిల్, బ్లాక్ బెర్రీ, బొప్పాయి, దానిమ్మ, గూస్బెర్రీ వంటి ఆకలిని పెంచే పండ్లని తీసుకోవచ్చు. ఆకలి లేనపుడు తినమని బలవంతం చేయకూడదు. కలిసి భోజనం చేయాలి. డీ హైడ్రేషన్ లేకుండా గోరువెచ్చని నీళ్ళలో నిమ్మరసం, తేనె వేసుకొని త్రాగడం మంచిది. ఎక్కువగా స్వీట్స్, ఉప్పు ఉన్న జంక్ ఫుడ్ తినరాదు. రిలాక్స్‌గా నమిలి ఆహారాన్ని తీసుకోవాలి. మందుల్ని తగ్గించాలి. కారణాన్ని బట్టి చికిత్స తీసుకోవడం, ఇన్ఫెక్షన్ తీవ్రత తగ్గించడం చేయాలి. నడక, యోగా, ధ్యానం, ఆరోమాథిరపీ, సైక్లింగ్, వంటి ఎక్సర్‌సైజ్‌లు చేయడం అని విధాలా మంచిది.

**హోమియో చికిత్స :** ఆల్ఫాల్ఫా: ఆకలి ఉండదు. బరువు తగ్గుతారు. కృశించిపోతారు. నీరసం, అలసట ఉన్నప్పుడు దీన్ని వాడితే మానసికంగా శారీరకంగా మేలు కలుగుతుంది.

**చైనా :** గ్యాస్ ట్రబుల్ వల్ల పొట్ట ఉబ్బరించి ఆకలి ఉండదు దీర్ఘకాలిక వ్యాధులతో (మలేరియా, హెపటైటిస్, గాల్‌స్టోన్స్) ఆకలి తగ్గిన వారికిది మంచి మందు.

**సోరినం :** తరుణ వ్యాధుల అనంతరం ఆకలి తగ్గి, నీళ్ల దప్పిక, నీరసం ఉన్న వారికిది మంచి మందు.

**ఇగ్నేషియా :** డిప్రెషన్, విచారం, దిగులు, వత్తిడితో ఆకలి తగ్గి ఎవ్వరితో కలవక, శారీరక, మానసిక నిస్సత్తువతో బాధపడేవారికిది మంచి మందు.

**సెపియా :** హార్మోన్ల ఇంబాలెన్స్, బహిష్టు లోపాల వల్ల ఆకలి లేక బాధపడే వారికిది మంచి మంది. ఇవేగాక కోల్చికం, అలునచమినా, పిక్రిక్ ఆసిడ్, మెగ్నీషియాకార్బ్‌సల్ఫర్, లైకో మందుల్ని లక్షణాల్ని బట్టి వాడుకోవాలి. □

# నురగ స్నానం మంచిదేనా?

**వేసవి ఉష్ణోగ్రతల** నుంచి సేదతీరేందుకు షవర్‌బాత్‌లూ టబ్‌బాత్‌లూ చేస్తుంటారు. కొందరు వీటివల్ల మహిళలకు యూటీల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందంటున్నాయి అధ్యయనాలు. నురగ ఎకునకవ రావడనికి ఉపయోగించే రసాయానలు జననేంనరదియాలో మంట, దురదను కలిగిస్తాయి. సహజంగా యోని పిహెచ్ ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకర బ్యాక్టీరియాను కాపాడటంలో సాయపడుతుంది. బబుల్‌బాత్ లిక్విడ్‌లో ఉండే హానికారక రసాయనాలు. జననేంద్రియాల్లో ఉండే సహజ నూనెలను తొలగించడంతో ఆ ప్రదేశం పొడిగా మారే అవకాశం ఉంది. అలా కాకూడదంటే మీ చర్మతత్వాన్ని బటింట సల్ఫేట్లు లేని బాత్‌సోప్ లిక్విడ్లు మాత్రమే ఎంచ ుకోవాలి. పావుగంటకు మించకుండా స్నానం చేయాలి. స్నానానంతరం జననేంనరదియాలను తడి లేకుండా తుడవాలి. □



# మనపై మన ప్రేమ

**ముస్తాబు పూర్తయ్యాక అద్దంలో** చూసుకుంటే 'అరె భలే అందంగా ఉన్నానే' అని ఎప్పుడైనా అనిపించిందా? ఆ క్షణం తెలియకుండానే ముఖంలో చిరునవ్వు విరియడమే కాదు, ఒత్తిడి స్థాయీ తగ్గుతుందట. మనపై మనం చూపించే ప్రేమ మహత్తే అది. కొనసాగాలా.. 'ఎవ్రీథింగ్ షవర్'ని ప్రయత్నించండి. ఇప్పుడిదో ట్రెండ్ కూడా! అసలేమిటిది అంటే.. సాధారణంగా వేడుకలు, పండగలు ఉన్నప్పుడు ఆడవాళ్లు స్వీయశ్రద్ధ పెట్టడం మామూలే మిగతారోజుల్లో సమయం లేదని తాము పట్టించుకోరు. దాంతో శారీరకంగానే కాదు, మానసికంగానూ సమస్యలు కొనితెచ్చుకంటారు. వారికి సెల్ఫ్‌కేర్‌ని అలవాటు చేసే క్రమంలో రూపుదిద్దుకుందే.. ఈ ఎవ్రీథింగ్ షవర్! దీనికిగానూ.. వారంలో ఒకరోజు కేటాయించాలి ఆరోజు..



- **గబగబా స్నానం** ముగించేద్దామన్న తొందరొద్దు. స్నానాల గదిలో సెంటెడ్ క్యాండిల్స్ లేదా నచ్చిన పరిమళాన్ని చల్లుకోవాలి. ఈ సువాసనలు మనసును తేలికపరుస్తాయి. ఆపై మరీ చల్లగా, వేడిగా కాకుండా గోరువెచ్చని నీటిని సిద్ధం చేసుకోండి. దానిలో ఎసెన్షియల్ అయిల్ లేదా బాతింగ్ సాల్ట్ వేసుకోండి.
- ఇప్పుడు నచ్చిన బాడీవాష్ లేదా సబ్బుతో నింపాదిగా స్నానం చేయండి. శరీరానికి తాజాదనం అందడమే కాదు, మనసులోని ప్రతికూల భావనలూ తొలగిపోతాయి అంటున్నారు నిపుణులు. ఇప్పుడు బాడీస్క్రబ్ కాదంటే సున్నిపిండి లేదా బియ్యప్పిండితో శరీరమంతా మృదువుగా రుద్దేయండి. మృతకణాలుంటే తొలగి, మృదువైన చర్మం సొంతమవుతుంది. మందమైన చర్మముండే మోకాళ్లు, మోచేతులు, పాదాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి మరి. అవాంఛిత రోమాలను తొలగించుకోవాల్సింది కూడా ఇప్పుడే.
- **ఇక కురులు..** ఎప్పటిలా ఆదరాబాదరాగా కాకుండా మృదువుగా మసాజ్ చేస్తూ షాంపూను పట్టించాలి. వలయాకారంలో తలంతా రుద్దడం అయ్యాక నీటితో కడిగేయాలి. ఎంత విశ్రాంతిగా అనిపిస్తుందో? అయితే కండిషనర్ పెట్టడం మాత్రం మర్చిపోవద్దు. చివర్లో ఓ మగ్గు చల్లటి నీళ్లు తలమీదుగా పోసుకోండి హాయితోపాటు కుదుళ్లకీ మేలు చేకూరుతుంది.
- **ఇక చివరగా..** తడి లేకుండా తుడచి, మాయిశ్చరైజర్ లేదా బాడీ ఆయిల్ రాయాలి. తేమ అందడమే కాదు, మేనికి మెరుపూ వస్తుంది. ఈ మొత్తం ప్రక్రియకు మహా అయితే 20-30 నిమిషాలు పడుతుంది. కానీ.. శరీరమూ, మనసూ తేలికపడతాయి. అందుకే ఇది ట్రెండ్‌గా మారి యువతను ఆకర్షిస్తోంది మీరూ ప్రయత్నించి చూడండి మరి. □

# పరమాత్మే సత్యం

ఆధ్యాత్మికం

**గీతలో శ్రీకృష్ణుడు** చెప్పినా మరెవరు ఏ గ్రంథంలో చెప్పినా ఒకటే మాట.. సత్యమే శాశ్వతం, ఆత్మే పరమాత్మ అని. అంటే మన మనోఫలకం మీద నిలిచేదే పరమాత్మ అనీ, ఎప్పటికీ అదే సత్యమనీ, ఆ సత్యమే శాశ్వతమనీ, దీనికి ముక్తిపథం వనకు అందినట్లే మనమున్న చోటే నిత్యమైన సత్యలోకం. ఇక్కడ సత్యలోకం అంటే దేవతలుండే స్థలం కాదు. అన్యం కానిదీ, శాశ్వతమైందీ అని. అదే ఆత్మ. అదే పరమాత్మ. ఆత్మను మోసే తనువే ఆలయమనుకుంటే, ఏ వికారాలూ ఉండవు. అయితే తెలుసుకోవటంతోనే ఆగి పోకూడదు. అనునిత్యం స్మరణలో ఉండాలి. మధ్యలో విడిచి పెట్టకూడదు. ఆ పయనం చావుపుట్టుకల మధ్య వచ్చేదో, జన్మజన్మల మధ్య సాగేదో కాదు. అజ్ఞానం నుంచి జ్ఞానంవైపు వెళ్లేది.



ఉదాహరణ చెప్పాలంటే, ఎవ్వనిచే జనించు. అంటూ ఆ గజేంద్రుడు అందుకోగానే, వైకుంఠవాసుడు సిరికిన్ చెప్పకనే బయల్దేరాడు కదా! అంటే సంసారం అనే సాగరంలో కోరికలనే మొసలికి చిక్కి పోరాడే సమయంలో అంతూదరీ లేని పయనంతో సలిపే నొప్పికి ముగింపు అందుకోవాలన్న తలపు రావాలేగానీ ఆ అందుకే పదేపదే మననం చేసుకుంటూ పయనం సాగించాలి. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్నారంటే భావం అదే కదా ! □

# బాదం పేడా

**కావలసినవి :** బాదంపప్పు-రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు- కొద్దిగా,



**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి. పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసికలియతిప్పుతూ దగనగరపడేలా చేయాలి. చల్లారా, చిన్న ఉండులుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదంపప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. □

# ఐపిఎల్ ఆఖరి పోరుకై హైటెన్షన్



## ప్లే ఆఫ్స్‌పై స్పష్టత వస్తున్న టీమ్‌లు
## ఇప్పటికే మూడు జట్లు కన్ఫర్మ్
## లక్ష్యానికి చేరువలో మరొకటి

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దీంతో ఆఖరు పోరుకు ఎవరు చేరుకుంటారనేదానిపై అటు జట్లులో, ఇటు క్రికెట్ అభిమానుల్లో హైటెన్షన్ కలిగిస్తోంది. ఇందులో భాగంగా ప్లే ఆఫ్స్‌కు ఎన్ని టీమ్‌లు చేరుకుంటాయనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో గురువారం నాటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దవడంతో అనూహ్యంగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్లే ఆఫ్స్‌లో స్థానాన్ని సంపాదించుకోవడం గమనార్హం, లక్ష్యానికి చేరువలో ఉండటంతో మరో జట్టు చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకునేందుకు పట్టుదలతో ఉంది. దీంతో చివరి బెర్త్ కోసం గట్టి పోటీ నెలకొంది. ఆ ప్లేస్‌ను ఎవరు దక్కించుకుంటారా అన్న ఉత్కంఠ అభిమానుల్లో ప్రారంభమైంది. ప్రస్తుతం 14 పాయింట్లతో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు గట్టిగా పోరాడాల్సి ఉంటుంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై భారీ తేడాతో గెలిస్తేనే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఒక వేళ వర్షం కారణంగా ఆ మ్యాచ్ రద్దయితే చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది.

ఈ నెల 18వ తేదీన జరిగే మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తప్పక గెలవాల్సి ఉంటుంది. దీంతో పాటు ఈ నెల 19వ తేదీన పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓడిపోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు విజయం సాధించాలి. ఇదంతా జరిగితే అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లు, సన్ రైజర్స్ హైదరాబాద్ 15 పాయింట్లతో ముందంజలో ఉంటాయి.

ఇక చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై గెలుపుతో 16 పాయింట్లు సాధిస్తుంది. మెరుగైన నెట్ రన్ రేట్‌తో రాజస్థాన్ రాయల్స్‌ను అధిగమించి సెంకడ్ ప్లేస్‌కు చేరుకుంటుంది. కాగా సన్ రైజర్స్ హైదారాబాద్ తమ చివరి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో పోటీ పడనుంది. ఈ మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలిస్తే టేబుల్‌లో రెండో స్థానంలో నిలవడానికి ఛాన్స్ ఉంటుంది. అలాగ జరగాలంటే కోల్‌కత్తా నైట్ రైడర్స్‌తో జరిగే తమ చివరి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఓడాల్సి ఉంటుంది. అప్పుడు రాజస్థాన్ రాయల్స్ 16 పాయింట్లతో టాప్‌లో ఉంటుండగా, సన్ రైజర్స్ హైదరాబాద్ 17 పాయింట్లతో రెండో స్థానానికి వెళుతుంది. మరోపక్క సన్ రైజర్స్ హైదరాబాద్-పంజాబ్ కింగ్స్ మధ్య, చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య జరిగే మ్యాచ్‌ల సమయంలో వర్షం ముప్పు పొంచి ఉందని సమాచారం.

ఒక వేళ ఈ రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయితే అప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్ 16 పాయింట్లు, చెన్నై సూపర్ కింగ్స్ 15 పాయింట్లతో లీగ్ దశను ముగిస్తాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఇంటికి చేరుకుంటుందగా, చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది.



## అంతర్జాతీయ బాక్సింగ్‌లో ఫైనల్స్‌కు
# నిఖత్ జరీన్
## సెమీ ఫైనల్స్‌లో 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం

**న్యూఢిల్లీ:** ఎలోర్డా కప్ అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారత్ స్టార్, బాక్సింగ్ రింగ్ క్వీన్ నిఖత్ జరీన్ 52 కిలోల విభాగంలో ఫైనల్లోకి దూసుకెళ్లింది. కజకిస్తాన్‌లోని అస్తానా నగరంలో జరుగుతున్న ఈ టోర్నీ సెమీ ఫైనల్స్‌లో ప్రపంచ ఛాంపియన్ నిఖత్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన తొమిరిస్ మిర్జాకుల్‌పై ఘన విజయం సాధించింది. 48 కేజీల విభాగంలో భారత్‌కే చెందిన మీనాక్షి. 50 కేజీల విభాగంలో అనామిక, 60 కేజీల విభాగంలో మనీషా కూడా ఫైనల్లోకి ప్రవేశించారు. సెమీ ఫైనల్స్‌లో మీనాక్షి 5-0తో కజకిస్థాన్‌కు చెందిన గుల్నాజ్ బురిబయేవాపై, మనీషా 5-0తో కజకిస్థాన్‌కే చెందిన టాంగటార్ అసెమ్‌పై గెలిచారు. మరోవైపు 63 కేజీల విభాగంలో సోనూ, 66 కేజీల విభాగంలో మంజు బంబోరియా సెమీ ఫైనల్లో నిష్క్రమించి కాంస్య పతకాలతో సరిపెట్టుకున్నారు. ఇక పురుషుల విభాగంలో 48 కేజీలకు సంబంధించి భారత్ బాక్సర్లు సొయిబమ్ సింగ్, 67 కేజీల్లో అభిషేక్ యాదవ్, 86 కేజీలోలన విశాల్, 92 ప్లస్ కేజీల విభాగంలో గౌరవ్ చౌహాన్ సెమీ ఫైనల్స్‌లో పోటీ పడనున్నారు.

## టీమిండియా హెడ్ కోచ్‌కు
# టాలీవుడ్ హీరో అప్లై
## ఏ అర్హత లేని రాహుల్ రవీంద్రన్



**న్యూఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం వచ్చే నెలలో జరగనున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు కొత్త కోచ్ కావాలని ఇటీవలే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ధరఖాస్తులు చేసేందుకు వీలుగా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన అర్హతలను స్పష్టంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో అర్హులైన వారి నుండి క్రికెట్ బోర్డు దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇందుకోసం అవసరమైన అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో అందుబాటులో ఉంది. దీంతో చాలా మంది మాజీ క్రికెటర్లు భారత్ జట్టు హెడ్ కోచ్ పదవి కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇదే సమయంలో అప్లికేషన్‌ను గూగుల్ ఫార్మ్‌లో ఉంచడంతో క్రికెట్ కంట్రోల్ బోర్డుకు కొత్త తలనొప్పి వచ్చిపడింది. చాలా మంది సరదాగా కోచ్ పదవి కోసం దరఖాస్తులు పంపిస్తున్నారు. అటువంటి వారిలో టాలీవుడ్ హీరో కమ్ దర్శకుడు కూడా అప్లై చేయడంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఖంగుతింది.

సింగర్ చిన్మయి భర్త, టాలీవుడ్ హీరో, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ టీమిండియా జట్టు హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేయడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎవరు హెడ్ కోచ్ పదవికి అర్హులో అనే మార్గదర్శకాలను నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నా, అసలు క్రికెట్‌లో ఆసలు అనుభవం లేని వారు ఇలా దరఖాస్తు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యత కలిగిన రవీంద్రన్ లాంటి వ్యక్తులు ఈ విధంగా వ్యవహరించడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎవరు పడితే వారు అప్లై చేసి దరఖాస్తులను వృధా చేయడం, అసలే పని వత్తిడితో సతమతమవుతున్న క్రికెట్ బోర్డు సమయాన్ని వృధా చేయడం విమర్శలకు దారితీస్తోంది.



# లెజెండ్స్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్..
## లంక పోలీసుల అదుపులో ఇద్దరు ఇండియన్స్

**న్యూఢిల్లీ:** లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం రేపింది. కొలంబో లెజెండ్స్ క్రికెట్ లీగ్‌సందర్భంగా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు భారతీయులైన యోని పటేల్, పి ఆకాష్‌లను శ్రీలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతేకాకుండా వారి పాస్ పోర్టులను జప్తుచేయాలని శ్రీలంక కోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ఇద్దరూ బెయిల్‌పై బయటికి వచ్చారు. అయితే ఈ కేసు విచారణ ముగిసేంత వరకూ దేశం వదలి వెళ్లకుండా వారి పాస్‌పోర్టులను సీజ్ చేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో ఒక జట్టు యజమాని, ఇండియాకు చెందిన యోని పటేల్, ఆకాష్‌తో కలసి మ్యాచ్ ఫిక్సింగ్ పాల్పడ్డారని తెలిపింది కాగా మార్చి 8 నుండి 19 తేదీ వరకూ క్యాండీలోని పల్లెకెలె స్టేడియంలో జరిగిన లీగ్‌లో మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక లెజెండ్స్ లీగ్ క్రికెట్-2024 టోర్నీ ఫైనల్లో రాజస్థాన్ కింగ్స్, న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్ జట్లు తలపడ్డాయి. ఫైనల్‌లో న్యూయార్క్ సూపర్ స్ట్రైకర్స్‌పై రాజస్థాన్ కింగ్స్ విజయం సాధించింది. కాగా పటేల్ క్యాండీ స్వాంప్ ఆర్మీ జట్టుకు చెందిన యాజమాని. లెజెండ్స్ క్రికెట్ లీగ్‌లో పేలవమైన ప్రదర్శన కారణంగా మ్యాచ్‌లను ఫిక్స్ చేయడానికి తమను సంప్రదించినట్లు శ్రీలంక మాజీ వన్డే కెప్టెన్, జాతీయ సెలక్షన్ కమిటీ ప్రస్తుత ఛైర్మన్ ఉపుల్ తరంగ, మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ నీల్ బ్రూమ్ శ్రీలంక క్రీడా మంత్రిత్వశాఖ ప్రత్యేక దర్యాప్తు విభాగానికి ఫిర్యాదుచేయడంతో మ్యాచ్ ఫిక్సింగ్‌వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో విచారణ పూర్తయ్యేంత వరకూ పటేల్, ఆకాష్‌లు దేశం విడి వెళ్లకుండా కోర్టు నిషేధం విధించింది.

# వరల్డ్ 'సూపర్-రిచ్' జాబితాలో అదానీ, అంబానీ

**న్యూఢిల్లీ, మే 17:** ప్రపంచంలో 100 బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగిన 'సూపర్-రిచ్' క్లబ్‌లో 15 మంది చేరారు. ఈ జాబితాలోకి ఇంత మంది చేరడం ఇదే తొలిసారి. వీరిలో భారత్ నుంచి గౌతమ్‌అదానీ, ముఖేష్‌అంబానీ కూడా ఉండడం విశేషం. కృత్రిమ మేధ, విలాసవంత వస్తువులకు గిరాకీ, భౌగోళిక రాజకీయాల్లో మార్పుల కారణంగానే వీరందరి సంపద పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచి ప్రకారం, 'సూపర్-రిచ్' జాబితాలోకి 15 మంది సంపద ఈ యేడాది 13శాతం పెరిగి 2.2 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ రాబడులను అధిగమించి వీరి సంపద వృద్ధి చెందింది. ప్రపంచంలోని తొలి 500 మంది సంపన్నుల సంపదలో పావు వంతు ఈ 15మంది వద్దే ఉండడం విశేషం. ఈ జాబితాలో ఉన్నవారి సంపద గతంలోనే 100 బిలియన్ డాలర్లు దాటింది. అయితే ఒకేసారి వారంతా ఈ మైలురాయికి ఎగువన నిలవడం మాత్రం ఇదే తొలిసారి. లోరియల్ ఎస్ఎ వారసురాలు ఫ్రాంకోయిస్ బెటెన్‌కోర్ట్ మేయర్స్, డెల్ టెక్ వ్యవస్థాపకుడు మైకేల్ డెల్, మెక్సికన్ బిలియనీర్ కార్లోస్ స్లిమ్ వీరంతా గత ఐదు నెలల వ్యవధిలోనే 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్నారు. గతంలో ఈ క్లబ్‌లో ఉన్న గౌతమ్ అదానీ తిరిగి స్థానం సంపాదించుకున్నారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం ఆయన సంపద భారీగా కుంగిన విషయం విదితమే. దిద్దుబాటు చర్యల కారణంగా అదానీ కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. అదే సమయంలో భారత్‌లో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా కలిసొచ్చింది. 100 బిలియన్ డాలర్ల మైలురాయిని అందుకున్న



తొలి మహిళగా ఫ్రాంకోయిస్ బెటెన్ కోర్ట్ నిలిచారు. విలాసవంత సౌందర్య ఉత్పత్తుల కంపెనీ లోరియల్ షేర్లు రాణించడం అందుకు దోహదం చేసింది. 101 బిలియన్ డాలర్లతో ఆమె 14వ స్థానంలో ఉన్నారు. ఏఐ ఆధారిత పరికరాలకు డిమాండ్ పుంజుకోవడంతో మైకేల్ డెల్ సంపద 113 బిలియన్ డాలర్లు దాటింది. ఆయన 11వ స్థానంలో నిలిచారు. లాటిన్ అమెరికాలో అత్యంత ధనవంతుడైన కార్లోస్ స్లిమ్ సంపద 2023లో 28 బిలియన్ డాలర్లు పెరిగింది. 106 బిలియన్ డాలర్లతో 13వ స్థానంలో ఉన్నారు. 222 బిలియన్ డాలర్లతో ఎల్‌వి ఎంహెచ్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఈ జాబితాలో తొలిస్థానంలో ఉన్నారు. అమెరికా ఫౌండర్ జెఫ్‌బెజోస్ 208బిలియన్ డాలర్లు, టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ 187 బిలియన్ డాలర్లు తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ యేడాది టెస్లా షేర్ల పతనం కారణంగా 40 బిలియన్ డాలర్లు కుంగడం విశేషం.

# ఫండ్స్‌లో పెట్టుబడుల వెల్లువ

**ముంబై, మే 17:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ నెల నెలా పెరుగుతూనే ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడి భారీగా పెరుగుతోంది. వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తుల విలువ ఒక సంవత్సరంలో 44 శాతం పెరిగింది. ఏప్రిల్ 2023లో రూ.23.92 లక్షల కోట్ల నుంచి ఏప్రిల్ 2024లో రూ.34.52 లక్షల కోట్లకు పెరిగింది. వ్యక్తిగత పెట్టుబడిదారులు ఇప్పుడు పరిశ్రమలోని మొత్తం ఆస్తులలో అధిక వాటాను కలిగి ఉన్నారు. అంటే ఏప్రిల్ 2024లో 60.5 శాతం, యేడాది క్రితం 57.6 శాతం కంటే దాదాపు మూడు శాతం పెరిగింది. అదే సమయంలో సంస్థాగత పెట్టుబడిదారులు 39.5 శాతం ఆస్తులను కలిగి ఉన్నారు. అందులో కార్పొరేటర్లు 95శాతం మంది ఉన్నారు. మొత్తం మీరు మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు ఒక సంవత్సరంలో 37.29శాతం పెరిగి, ఏప్రిల్ 2024 నాటికి రూ.57.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, వ్యక్తిగత పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్స్‌లో ఎక్కువ పెట్టుబడి పెట్టడమే కాకుంఆ వారు ఈక్విటీ పథకాలను ఎంచుకుంటున్నారు. 85శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల ఆస్తులు ఈక్విటీ ఆధారిత పథకాల్లోనే ఉన్నాయని ఎఎంఎఫ్ఐ డేటా పేర్కొంది. అదే సమయంలో 53శాతం సంస్థాగత ఆస్తులు లిక్విడ్, మనీ స్కీమ్‌లు, డెట్-ఆధారిత పథకాలలో ఉన్నాయి. ఈక్విటీ-ఆధారిత పథకాలు వారి ఆస్తులలో 88శాతం వ్యక్తిగత పెట్టుబడిదారుల నుంచి పొందుతాయి. మరోవైపు సంస్థాగత పెట్టుబడిదారులు లిక్విడ్, మనీ మార్కెట్ పథకాలు, డెట్ ఆధారిత పథకాలు, ఇటిఎఫ్‌లు ఎఫ్ఒఎఫ్‌లు ఆధిపత్యం చెలాయిస్తున్నారు.




# అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా ఫేక్ న్యూస్

**ముంబై, మే 17:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు, రిలయన్స్ సంస్థల్లో డైరెక్టర్‌గా ఉన్న అనంత్ అంబానీపై క్రిప్టో ముఠా సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తోంది. క్రిప్టో కరెన్సీనసతో అధిక లాభాలు వస్తాయని అనంత్ అంబానీ అంగీకరించినట్లు అమాయకులను మోసగిస్తూ ఆయన పేరును వాడుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఒక ఇంటర్వ్యూలో అనంత్ అంబానీ క్రిప్టో కరెన్సీ ఏజెన్సీలను ప్రోత్సహిస్తూ వ్యాఖ్యలు చేసినట్లుగా, ఆయనపై బ్యాంక్ ఆఫ్ ఇండియా కేసు వేసినట్లుగా బిబిసి పేరుతో క్లిక్‌బైట్ హెడినంగ్‌లతో క్రిప్టో ముఠా రూపొందించిన తప్పుడు కథనాలు ఇటీవల సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి. అంబానీ తన సహాయకుడు 1ఎక్స్ అలెక్స్ ప్లాట్‌ఫారమ్‌ని ఉపయోగించి డబ్బు సంపాదించాడని చెప్పినట్లుగా ఓ కథనం వెల్లడైంది. ఇంటర్వ్యూ చేసిన వ్యక్తితో కూడా అంబానీ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేయించారని, అతను వెంటనే లాభం పొందాడని పేర్కొంది. ఇవన్నీ కథనాలే అని ఆయా సంస్థలు ధృవీకరించాయి.



# వాణిజ్యం

# భారత్‌కు పెరిగిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, మే 17:** భారత్ గణనీయమైన ఆర్థికవృద్ధిని చూస్తోందని ఐక్యరాజ్య సమితికి చెందిన నిపుణుడు పేర్కొన్నారు. చైనాకు విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా నమోదవుతున్నాయని, దీంతో అనేక పాశ్చాత్య దేశాల సంస్థల పెట్టుబడులకు భారత్ ప్రత్యామ్నాయ గమ్యస్థానంగా మారిందన్నారు. 2024 దేశ వృద్ధిరేటు అంచనాలను సవరించిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి నిపుణుడు ఈ విధంగా మాట్లాడారు. 'పాశ్చాత్య దేశాలతో పాటు విదేశాల నుంచి చైనాకు పెట్టుబడులు చాలా వరకు తగ్గాయి. ఈ క్రమంలో విదేశీ పెట్టుబడుల ప్రవాహంతో భారత్ ఎంతో లబ్ధి చెందుతోంది. పశ్చిమదేశాల కంపెనీలకు వనరులు లేదా ప్రత్యామ్నాయ పెట్టుబడుల గమ్యస్థానంగా మారింది. ఇది భారత్‌కు లబ్ధి చేకూరుస్తోంది అని ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగానికి చెందిన హామీద్ రషీద్ పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అంచనాలు 2024కు సంబంధించి తాజా సవరణలను వెల్లడించిన ఆయన, దేశ ఆర్థికవృద్ధి రేటు 7శాతానికి చేరువలో నమోదవుతుందని అంచనా వేశారు. భారత్ వృద్ధిరేటు 2024లో 6.9శాతం, 2025లో 6.6శాతంగా నమోదుచేసుకుంటుందని అంచనా. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినియోగ సామర్థ్యం స్థిరంగా కొనసాగతుండడం ఇదుకు దోహదం చేస్తుంది. ఔషధ, రసాయనాల ఎగుమతులు మరింత బలంగా విస్తరిస్తాయి. ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ఇతర దేశాల మాదిరిగా ఆర్థిక స్థితి కృత్రిమంగా కనిపించడం లేదు. స్థిర వృద్ధికి అన్నివైపులా మద్దతు లభిస్తోంది. నిజానికి గతేడాది నుంచే ఊపందుకున్న ఈ వృద్ధి, క్రమంగా కొనసాగుతోంది' అని హామీద్ రషీద్ వివరించారు. ముడి చమురు ధర విషయంతో పాటు దిగుమతుల కోసం రష్యాతో చేసుకున్న ఏర్పాట్లు కూడా భారత్‌కు ఎంతో దోహదం చేస్తున్నాయని ఐక్యరాజ్యసమితి ప్రతినిధి పేర్కొన్నారు. భారత్‌తో పాటు బ్రెజిల్‌లోనూ బలమైన వృద్ధి రేటు చూశామన్నారు. చైనా వృద్ధి రేటును ఈ జనవరిలో 4.7శాతంగా అంచనా వేయగా, తాజాగా అది స్వల్పంగా పెరిగి 4.8శాతంగా ఉండనుందన్నారు.




# వృద్ధిరేటు అంచనాలను పెంచిన ఐరాస

**న్యూఢిల్లీ, మే 17:** భారత ఆర్థికవృద్ధిరేటు అంచనాలను ఐక్యరాజ్య సమితి సవరించింది. దాదాపు 7 శాతానికి పెంచింది. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ వినిమయం పెరగడమే అందుకు కారణమని తెలిపింది. 2024లో భారత్ 6.9శాతం, 2025లో 6.6 శాతం వృద్ధిరేటునునమోదు చేస్తుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. బహిర్గత డిమాండ్ తక్కువగా ఉంటుందని, దీనివల్ల సరకుల ఎగుమతిలో వృద్ధి దెబ్బతింటుందని తెలిపింది. అదే సమయంలో ఔషధ, రసాయన ఎగుమతులు బలంగా పుంజుకుంటాయని పేర్కొంది. జనవరిలో 2024 భారత వృద్ధిరేటును ఐక్యరాజ్యసమితి 6.2శాతంగా పేర్కొంది. దాన్ని ఇప్పుడు ఏకంగా 0.7శాతం పెంచడం విశేషం. 2025 అంచనాలను మాత్రం సవరించలేదు. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 2023 నాటి 5.6శాతం నుంచి 2024లో 4.5శాతానికి దిగొస్తుందని ఐక్యరాజ్యసమితి నివేదిక అంచనా వేసింది. దక్షిణాసియా ప్రాంతవ్యాప్తంగా ఇదే ధోరణి ఉంటుందని తెలిపింది. ద్రవ్యోల్బణం గరిష్టంగా ఇరాన్‌లో 33.6శాతం, మాల్దీవుల్లో అత్యల్పంగా 2.2శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. బంగ్లాదేశ్, భారత్‌లో ఆహార పదార్థాల ధరలు కొంత తగ్గినప్పటికీ, ఇంకా అధికాస్థాయుల్లోనే ఉన్నాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2024లో 2.7 శాతం, 2025లో 2.8శాతం వృద్ధిరేటును నమోదు చేస్తుందని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. 2024 అంచనాలను 0.3శాతం పెంచడం విశేషం. అమెరికా సహా బ్రెజిల్, భారత్, రష్యా వంటి వర్ధమాన దేశాల్లో బలమైన వృద్ధే అంచనాలను పెంచడానికి దోహదం చేసిందని తెలిపింది. అధిక ద్రవ్యోల్బణంతో ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు తక్కువ వృద్ధిరేటుకు పరిమితం కానున్నాయని వెల్లడించింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలతో శుక్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మద్దతు ఇవ్వడంతో కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 253 పాయింట్లు పెరిగి 73,917 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు పెరిగి 22,466 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఐటిసి, టాటా స్టీల్, టైటాన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్ గ్రిడన్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్ బజాజ్ ఫిన్ సర్వ్, విప్రో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ నష్టాల్లో ముగిసాయి. బ్యాంకు నిఫ్టీ 138.60 పాయింట్లు పెరిగి 48,115.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్ క్యాప్ 100 0.88శాతం పెరిగి 51,604.90 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ ధర శుక్రవారం ప్రారంభంలో 7శాతానికిపైగా పెరిగింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.